# ఆమెకు తోడుగా...

## న్యాయ దేవత!



- జయశ్రీ రెడ్డి

ఎంఏ, ఎల్ఎల్‌బి

# అన్నకు అంకితం



జన్మను ఇచ్చినది అమ్మానాన్నలు అయితే...
పునర్జన్మ ఇచ్చిన దైవసమానులు జగనన్నకు కృతజ్ఞతలతో
ఈ పుస్తకాన్ని అంకితం చేస్తున్నాను.

# *Good Morning AP Women*

**Jaya Sri**

Member, AP Women's Commission

jayasri_apwc  Jayasri APWC  @Jayasri_APWC

AP LAW POINT  aplawpoint.com

◆ ఈ పుస్తకం విలువను నిర్ణయించలేదు.

◆ ఇది గ్రామాల్లో, పేదల్లో, మధ్యతరగతిలో ఉన్న ఆడపిల్లలు, వారి తల్లుల కోసం చేసిన ప్రయత్నం.

◆ ఈ పుస్తకాన్ని తరువాతి ఎడిషన్‌లో మరింత వివరంగా, సమగ్రంగా తీర్చిదిద్దడానికి మీ విలువైన సలహాలు, సూచనలు ఈమెయిల్‌కు పంపగలరు.

jayasrireddy.apwc@gmail.com



*2021* మార్చి *8*న, అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించిన నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి గారితో...

దైవస్వరూపులు
శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి వారి
దివ్య ఆశీస్సులతో...



# ఏ పేజీలో ఏముంది?


| | | | |
|---|---|---|---|
| 1) | నా మాట | ... | 10 |
| 2) | మహిళలు–చట్టాలు | ... | 16 |
| 3) | భారత రాజ్యాంగం– మహిళల హక్కులు | ... | 22 |
| 4) | పుట్టిన తరువాత అడుగడుగునా వివక్ష... పుట్టకముందు కూడా | ... | 28 |
| 5) | బాలికలు... తెలుసుకోవలసిన అంశాలు | ... | 36 |
| 6) | నిర్భయ చట్టం | ... | 44 |
| 7) | స్త్రీల మీద నేరాలు.. ఐపీసీ ప్రకారం శిక్షలు | ... | 48 |
| 8) | లైంగిక నేరాల నుంచి పిల్లల్ని రక్షించే పోక్సో చట్టం | ... | 70 |
| 9) | మహిళల వేధింపుల్ని నిరోధించేందుకు పోష్ చట్టం | ... | 90 |
| 10) | సైబర్ క్రైమ్ నేరాలు – నిరోధానికి చట్టబద్ధ ఏర్పాట్లు | ... | 106 |
| 11) | వివాహం... హక్కులు, వరకట్నం, సంబంధిత నేరాలు | ... | 112 |
| 12) | సొంతింట్లో వేధింపులు | ... | 118 |
| 13) | ఏపీలో సరైన 'దిశ'గా అడుగులు | ... | 124 |
| 14) | నేరం వేగం కంటే శిక్షల వేగం పెరగాలి | ... | 130 |
| 15) | మహిళా కమిషన్ | ... | 132 |
| 16) | మహిళల నేతృత్వంలో.. మరో ప్రపంచం | ... | 134 |
| 17) | మహిళా సాధికారతలో మహోన్నత ఘట్టం! ఏపీలో విద్యా–సామాజిక ఆర్థిక–రాజకీయ విప్లవం | ... | 140 |
| 18) | హెల్ప్ లైన్ నంబర్లు, ఉపయోగపడే వెబ్ లింక్‌లు | ... | 148 |



# 1

# నా మాట

ఇది ఆడపిల్లలకు, మహిళలకు న్యాయం – చట్టం పరంగా ఉపయోగపడే విషయాలు చెప్పటానికి నేను చేస్తున్న చిన్న ప్రయత్నం.

**నా పేరు జయలక్ష్మి...**

**నన్ను జయశ్రీ అంటారు.**

అందరి మాదిరిగానే నేను ఒక సామాన్య మహిళని...

ప్రస్తుతం, జగనన్నగారి ప్రభుత్వంలో,

అన్న ఇచ్చిన గుర్తింపు వల్ల ఈ రోజున రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్‌ని.

నేను చదువుకున్నది... ఎంఏ ఎల్ఎల్‌బీ.

నేను చదువుతున్నది... సమాజాన్ని.

ఈ పుస్తకం ఆలోచన నాకు ఎందుకు వచ్చిందో చెపుతాను. మీలాంటి నేను... నాలాంటి మీరు... మొత్తంగా మన ఆడపిల్లలు, అక్కచెల్లెమ్మలు, అమ్మలు, పసి పిల్లలు... వీరిలో ఎవరైనా ఎదుర్కొంటున్న సమస్యలను చూసిన తరవాత... నా వంతుగా కొన్ని విషయాలు మీతో పంచుకోవాలని ఒక పోర్టల్, ఒక పుస్తకం తీసుకువస్తున్నాను.

ఒక పేద ఇంట్లో, ఒక మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన ఆడపిల్ల జీవన యానం ఎలా ఉంటుందో ఆ ప్రయాణం చేసినవారికే తెలుస్తుంది. సినిమాలకు, రచనలకు, చివరికి ఊహలకు కూడా అందని అనేక సవాళ్ళు మన ఆడపిల్లలు వారి నిజ జీవితాల్లో ఎదుర్కొంటారు.

ఇలా సవాళ్ళు ఎదుర్కొనే విషయంలో వయసుతో సంబంధం లేదు... కులంతో సంబంధం లేదు... పేదింటి ఆడ పిల్లలు, ఏ అండా లేని ఆడపిల్లలు, మధ్య తరగతి ఆడ పిల్లలు – మహిళలు వీరంతా ఎప్పుడూ జెండర్ పరంగా టార్గెట్లే.

మహిళలు వారిని వారు రక్షించుకోవటం ఎలా



అన్నది కేవలం థియారిటికల్ సబ్జెక్ట్ కాదు.

సమాజంలో ప్రమాదం ఎక్కడినుంచి ఎదురవుతుంది అని ఆలోచించటం కంటే... రక్షణ ఎక్కడ ఉంది? ఎలా ఉందని ఆలోచించాల్సినంతగా దేశమంతటా, ప్రపంచంలోని అనేక దేశాల్లోనూ పరిస్థితుల్లో దుర్మార్గమైన మార్పులు వస్తున్నాయి.

అన్న-చెల్లి...
అక్క-తమ్ముడు...
తల్లి- తండ్రి...
అందరూ సమానమే!
ఏ ఇంటిలో అయినా
ఒకరు తక్కువ ఒకరు ఎక్కువ
అన్న భావం వద్దు!

■ మానవ హక్కుల ఉద్యమాలు, స్త్రీవాద ఉద్యమాలు, ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ రక్షణలు... వాటి వల్ల వచ్చిన మంచి మార్పులు ఒక వంక కనిపిస్తున్నా, పాత-కొత్త సవాళ్లు విడివిడిగా, ఉమ్మడిగా దుర్మార్గంగా కబళించటం కూడా కనిపిస్తోంది.

మహిళల మీద నేరాలు చేస్తున్న నేరగాళ్ళకు కూడా కులాలూ మతాలూ ఏవీ లేవు. పలుకుబడి, నేరం నుంచి తప్పించుకోగలమన్న నమ్మకం... ఇవే మహిళల మీద నేరాలు చేయిస్తున్నాయి.

■ మహిళను చులకనగా, ఆటబొమ్మగా, బానిసగా చూసే అవకాశం ఉన్నంతకాలం మహిళలమీద నేరాలు జరుగుతూనే ఉంటాయి.

■ సంప్రదాయ నేరాలతోపాటు, టెక్నాలజీ విసిరే నేరాలూ రోజు రోజుకూ పెరిగాయి.

రాజ్యాంగం ఏం చెప్పిందన్నది పుస్తకాల్లో చదువుకుంటున్నా... వాస్తవంగా ఏం జరుగుతోందన్నది దశాబ్దాలుగా మనమంతా చూస్తున్నాం.

రాజ్యాంగంలో ఆర్టికల్ 12 నుంచి 35 వరకు, పార్ట్ 3లో ఇచ్చిన ప్రాథమిక హక్కులన్నీ ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్క ఆడపిల్లకూ ఉన్నాయి.

– అలాగే,

1956లో వచ్చిన వ్యభిచార, బానితస్వ నిరోధక చట్టం...

1956లోనే భరణానికి సంబంధి చేసిన చట్టం...

1961లో వచ్చిన వరకట్న నిరోధక చట్టం...

1971లో గర్భవిచ్ఛిన్నాన్ని నిరోధిస్తూ చేసిన చట్టం

1986లో మహిళల్ని అసభ్యంగా చూపించే ప్రయత్నాలను

శిక్షించే చట్టం

1987లో సతీసహగమనాన్ని శిక్షించేందుకు మరోసారి చేసిన చట్టం

2005లో ఇంట్లో మహిళ మీద జరిగే హింసను కూడా నేరంగా పరిగణించిన చట్టం...

ఇలా అనేక చట్టాలు పార్లమెంటు ద్వారా ఆమోదం పొందాయి.

ఇవన్నీ చదివే అవసరంగానీ, అవకాశంగానీ సామాన్య స్త్రీకి ఉండదు.

వీటిలో కనీసంగా తెలుసుకోవాల్సినవి తెలుసుకునే అవకాశం, ఒక్క లా చదువుకున్న ఆడపిల్లలకు తప్ప, మిగిలిన వారికి ఉండదు.

కానీ చట్టం గురించి కనీస అవగాహన ఉండాలి.

మన హక్కులు ఏమిటో మనకు తెలియాలి.

ఇవన్నీ తెలియకపోవటం వల్ల ఏం జరుగుతోందో చూస్తున్నాం...

**మహిళల మీద నేరాలనే తీసుకుంటే...**

రికార్డులకు ఎక్కుతున్న నేరాలు పదిలో ఒకటి కంటే తక్కువగా ఉంటాయని అందరూ అంగీకరిస్తున్నారు.

అయినా అలాంటి నేరాలను ఎన్ సీ ఆర్ బీ (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) ప్రకారంగా చూస్తే... కేవలం ఐపీసీ, రాష్ట్రాల్లో ఉండే స్థానిక చట్టాల ప్రకారం నమోదయిన నేరాలు ఏటికేడాది పెరిగి...

2017లో 3 లక్షల 60 వేలు...

2018లో 3 లక్షల 78 వేలు...

2019లో 4 లక్షల 6 వేలకు చేరాయి..

దేశంలో మొత్తం జరుగుతున్న నేరాల్లో దాదాపు 62 శాతానికి పైగా నేరాలు, మహిళల మీదే జరుగుతున్నాయి.

అంటే, సమాజం మారిందని, చదువుకునేవారి సంఖ్య పెరిగిందని, ఉద్యోగాలు చేస్తున్న మహిళలు కూడా పెరుగుతున్నారని కనిపిస్తూనే ఉన్నా  మహిళల మీద నేరాలు



**21వ శతాబ్దపు భారతీయ మహిళ ఆంధ్రప్రదేశ్‌లోనే అవతరిస్తోంది!**

**- వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి**

కూడా ప్రతి ఏడాదీ పెరుగుతున్నాయి.

పసిపాప... ఆడపిల్ల... కాలేజీగాళ్... వివాహిత... మధ్య వయస్కురాలు... వృద్ధురాలు... వీరందరి మీదా నేరాలు జరుగుతూనే ఉన్నాయి. చివరికి అమ్మ కడుపులో ఉన్న బిడ్డ ఆడపిల్ల అనుకుంటే, ఆమె మీద కూడా నేరాలు జరుగుతున్నాయి. దురదృష్టం ఏమిటంటే... మౌనంగా భరించాలని చెప్పే సమాజం పెద్దది... నోరు తెరిచి ఎదిరించేవారి సంఖ్య, వారికి మద్దతు ఇచ్చేవారి సంఖ్య చిన్నది.

**ఈ నేరాలకు వేయాల్సిన శిక్షలేమిటి?**

ప్రతి ఇంట్లో ఆలోచన విధానంలో రావాల్సిన మార్పులేమిటి?

బడిలో, చదువుల్లో... రాబోయే తరం పిల్లలకు మనం నేర్పగలిగినది ఏమిటి?

**ఎంపవర్‌మెంట్ అనే పదానికి అర్థం ఏమిటి?**

గర్వంగా చెపుతున్నాను.

విద్యాపరంగా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మనందరి ఏపీ ప్రభుత్వం... మన జగనన్న ప్రభుత్వం మన రాష్ట్రంలో, దేశ మహిళా సాధికారిత చరిత్రలోనే ఒక మహా విప్లవాన్ని తీసుకువస్తోంది.

21వ శతాబ్దపు ఆధునిక భారత మహిళ ఆంధ్రప్రదేశ్‌లోనే అవతరిస్తుంది.

సమాజంలో ఒక నిశ్శబ్ద మహిళా విప్లవం జగనన్న ప్రభుత్వం తీసుకువస్తోంది.

అయితే ఇదే సమయంలో మనం మరి కొన్ని అంశాలనూ ఆలోచించాలి.

మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులేమిటి?

మహిళల గురించి, సమానత్వం గురించి మన రాజ్యాంగం ఏం చెపుతోంది?

మహిళలకు రక్షణ ఇస్తున్న చట్టాలేమిటి? వాటి వివరాలేమిటి?

> **“వరల్డ్ ఎకనామిక్ ఫోరం సంస్థ 2021 మార్చిలో విడుదల చేసిన ఒక నివేదిక ప్రకారం మగవారికి- మహిళలకు మధ్య సమానత్వం విషయంలో ఇండియాకు 156 దేశాల జాబితాలో 140వ స్థానం దక్కింది. 2020లో ఇండియాకు 112వ స్థానం దక్కితే, ఏడాదిలో 28 స్థానాల కిందకు వెళ్ళిపోయింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం విడుదల చేసే ఈ జాబితాను గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్‌గా పిలుస్తున్నారు.”**

ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ఏమిటి?

చదువుకున్నా మన చట్టాల గురించి మన హక్కుల గురించి మనకు తెలియకపోవటం వల్ల జరుగుతున్న నష్టాలేమిటి?

వీటన్నింటి గురించి... నాకు తెలిసిన విషయాలను ఏపీ లా పాయింట్ వెబ్‌సైట్ ద్వారా, **'ఆమెకు తోడుగా – న్యాయదేవత'** అనే ఈ పుస్తకం ద్వారా మీ ముందు ఉంచుతున్నాను. ఈ పుస్తకం చదివిన తరవాత,

**నేను మాట్లాడతాను... మీరూ మాట్లాడండి!**

మహిళలకు ఇంటినుంచి సమాజం వరకు ఎక్కడ చూసినా అన్యాయం జరుగుతోందని బాధపడకండి.

పరిస్థితులెలా ఉంటాయో అవగాహన పెంచుకోవాలి.

ఎలా ఎదగాలో ఆలోచించాలి.

ఎలా మన రెక్కలు మనం బలపరుచుకోవాలో నిర్ణయించుకుని అడుగులు ముందుకు వేయాలి.

సమాజంలో వస్తున్న మార్పులను ఎదుర్కొని నిలబడటం ఎలా అన్న ఆలోచన ప్రతి ఒక్కరూ చేయాలి.

మనకు మనం బలపడాలి.

ఒక్కటి గుర్తుంచుకోండి...

**న్యాయ దేవత కూడా ఒక స్త్రీయే!**

స్త్రీకి న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో...

న్యాయం కోసం పోరాడాలన్న తపనతో...

అలా పోరాడేవారికి నాకు తెలిసిన విషయాల్ని షేర్ చేయాలన్న మంచి ఆలోచనతో...

ఈ పుస్తకాన్ని రాశాను.

**నేను మాట్లాడతాను... మీరూ మాట్లాడండి!**

**"మన దేశ జనాభాలో సగటున ప్రతి 1000 మంది మగవాళ్ళతో పోల్చి చూస్తే, 2011లో ఆడవారి సంఖ్య 943 ఉందని, 2021లో అది 948కి చేరుతుందని అంచనా. 2001లో ఈ నిష్పత్తి 933 మాత్రమే ఉండేది. 1950 నాటికి 946 ఉన్న ఈ నిష్పత్తి, 1961 నాటికి 941కి, 1971లో 930కి తగ్గింది. తిరిగి 1981లో 934కు పెరిగి1991లో మళ్ళీ 927కు తగ్గింది."**

# 2

# మహిళలు చట్టాలు

పాపా బాబూ ఒక్కటే...అమ్మా నాన్నా ఒక్కటే అన్నా చెల్లీ ఒక్కటే... ఆడ–మగ అన్నింటా సమానమే

ఈ ప్రాథమిక సూత్రాన్ని మన కులాలు, మన మతాలు నమ్మి, ప్రతి కుటుంబంలో అనాదిగా అదే ఆచరించి ఉంటే...

మహిళల కోసం ప్రత్యేకంగా ఇన్ని చట్టాలు చేయాల్సిన అవసరం ఉండేది కాదు. సమాజం ఇలా ఉండేదీ కాదు.

ఇంట్లో, చదువుల్లో, పనిలో, హోదాలో, అవకాశాల్లో, ఆస్తిలో స్త్రీ పురుష సమానత్వం, సమ స్వతంత్రం ఒక సహజ సూత్రంగా కుటుంబం నుంచి సమాజం వరకు అంతటా వర్ధిల్లి ఉంటే... వివక్ష ఇలా, నేడింతగా పడగలు విప్పేది కాదు.

ఫలానా దేశానికి స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందంటే చెప్పటానికి డేట్లూ, సంవత్సరాలూ ఉన్నాయిగానీ... ఈ భూమ్మీద ఏ దేశంలో అయినా స్త్రీలకు, అక్కడి పురుషులతో సమానంగా స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పటానికి కావాల్సిన హిస్టరీ మాత్రం ఇంతవరకు ఎక్కడా లభించటం లేదు.

195 దేశాలకు స్వాతంత్ర్యం వచ్చింది కానీ, 775 కోట్ల మానవాళిలో దాదాపు సగంగా ఉన్న మహిళలకు మాత్రం సమాన స్వాతంత్ర్యం, సమాన హక్కులు లభించటం లేదు.

అత్యాచారాలకు అంతే లేదు. అమ్మ గర్భంలో ఉన్న ఆడపిల్ల మొదలు... నెలల పసి కందులమీద, చిన్నారులమీద, బడికి వెళ్ళే బాలికల మీద, టీనేజి – కాలేజీ పిల్లల మీద, పిల్లలకు జన్మ ఇచ్చిన తల్లులమీద, చివరికి పండుటాకుల్లా ఉన్న స్త్రీలమీద కూడా జెండర్ పరమైన నేరాలు, ఘోరాలు జరగటాన్ని చూస్తున్నాం.

- దాదాపు 20 లక్షల సంవత్సరాల మానవ చరిత్ర తరవాత...
- 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తరవాత...


EQUAL ?

■ రాజ్యాంగం అమలులోకి వచ్చిన 72 సంవత్సరాల తరవాత...

■ యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ డిక్లరేషన్ జరిగిన 74 సంవత్సరాల తరవాత...

ఈ రోజు మన దేశంలో మహిళలుగానీ, ప్రపంచంలో ఏ దేశంలో ఉన్న మహిళలైనా ఏం అడుగుతున్నారంటే... ''మమ్మల్ని హింసించకండి... మా మీద దాడులు చేయకండి... మమ్మల్ని మనుషులుగా చూడండి... మమ్మల్ని చదువుకోనివ్వండి... మమ్మల్ని ఉద్యోగాలు చేయనివ్వండి... స్వేచ్ఛగా మేం ఎదిగే అవకాశాలు కల్పించండి... రాజ్యాంగం పరంగా మాకు కల్పించిన రక్షణల్ని, సమాన హక్కుల్ని అమలు చేయండి'' అని అడుగుతున్నారు.

ఆడవారిని అయినా, మగవారిని అయినా... అందరినీ ఈ ప్రపంచంలోకి తీసుకువచ్చేది, అందరికీ జన్మ ఇచ్చేది మహిళే. కాబట్టి మహిళల్ని అవమానించే హక్కు, చులకనగా చూసే హక్కు, వారి అభివృద్ధిని, వారి స్వాతంత్ర్యాన్ని అడ్డుకునే హక్కు ఎవరికీ లేదు. రాజ్యాంగం, చట్టాలు ఇదే చెపుతున్నాయి. అయినా అవమానాలు, ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి.

దశాబ్దాలుగా మహిళల గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని, మానాభిమానాల్ని పెంపొందించే, రక్షించే వ్యవస్థల కంటే, వారిని దోపిడీ చేసే వ్యవస్థలు ఎక్కువగా బలపడ్డాయి. ఇలా దోపిడీ వ్యవస్థలు బలపడటంలో, వ్యక్తులు, కుటుంబాలు, సమాజాలు, దేశాలు... అన్నింటి పాత్రా ఉంది. అందరి పాత్రా ఉంది. స్త్రీ స్వాతంత్ర్యాన్ని నినాదంగా మాత్రమే భావించి విధానాల్లో వేరుగా ప్రవర్తించే స్త్రీల పాత్ర కూడా ఇందులో ఎంతైనా ఉంది.

**మన సమాజంలో మహిళలు ఎదగలేదని చెప్పటం లేదు.**

ఒక సరోజిని నాయుడు, ఒక ఇందిరా గాంధీ (మాజీ ప్రధాని), ఒక ప్రతిభాపాటిల్ (మాజీ రాష్ట్రపతి), ఒక మీరా కుమార్ (మాజీ లోక్‌సభ స్పీకర్)... ఇలా ఎందరో దేశంలోని అత్యున్నత పీఠాలకు చేరుకుని వన్నె

“ **మహిళలు ఏ వయసులో వివాహం చేసుకుంటున్నారనేది కూడా ఒక ముఖ్య సూచిక. ప్రబలంగా బాల్య వివాహాలు జరిగే దశ నుంచి, అవి తగ్గుతూ యుక్త వయసు, మానసికంగా పరిపక్వతతో ఆలోచించగలిగిన వయసులో వివాహాలకు సమాజం ప్రయాణిస్తోంది. అందుబాటులో ఉన్న డేటా ప్రకారం 2018లో మహిళల సగటు వివాహ వయసు 22.3 సంవత్సరాలు. ఇది అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 0.2 సంవత్సరాలు పెరిగింది.** ”



తెచ్చారు.

పెద్ద పెద్ద సంస్థలకు సీఈవోలుగా ఎదిగిన ఇంద్రా నూయీ (పెప్సీ), చందా కొచ్చర్ (ఐసీఐసీఐ బ్యాంక్), మల్లికా శ్రీనివాసన్ (ట్రాక్టర్స్ అండ్ ఫాం ఎక్విప్‌మెంట్ లిమిటెడ్), శిఖా శర్మ (యాక్సిస్ బ్యాంక్), రోష్నీ నాడార్ (హెచ్‌సీఎల్ టెక్నాలజీస్)... ఇలా ఎందరో మహిళలు అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు.

ఒకనాటి సిరిమావో బండారు నాయకే (శ్రీలంక), గోల్డా మెయిర్ (ఇజ్రాయెల్), మార్గరెట్ థేచర్ (యూకే) మొదలు; నేటి ప్రపంచంలో దేశాధినేతలుగా ఉన్న డేమ్ పేట్రీసియా లీ రెడ్డీ, హెలెన్ వింకెల్మన్ (న్యూజీలాండ్), జూలీ పేయటీ, మేరీ సైమన్ (కెనడా) వరకు ఎందరెందరో ప్రజల్లో గెలిచారు. ఈ వివక్షా ప్రపంచంలో

**మహిళ సాధించిన ప్రతి విజయం వెనక... తన శ్రమ, తన పట్టుదల, తన దీక్ష ఉంటాయి!**

దేశాధినేతలుగా, మార్పులకు ప్రతీకలుగా నిలిచారు.

రాష్ట్ర స్థాయి పరీక్షల నుంచి, జాతీయ స్థాయి పరీక్షల వరకు ఎక్కడ చూసినా బాలికల హవా అంటూ అనేక సందర్భాల్లో టాప్ ర్యాంకుల పంట పండించుకుంటున్న చెల్లెమ్మల్ని కూడా చూస్తున్నాం.

పోటీపడుతున్న వారిని, జెండర్ అన్యాయాల మీద తిరగబడుతున్న వారిని గతంలో కంటే ఎక్కువగా చూస్తున్నాం. ఈ తిరుగుబాటు అవసరం. ఈ మార్పు తప్పనిసరి. మార్పు వస్తోందన్నది ఎంత నిజమో... రావాల్సినంత మార్పు ఇంకా రాలేదన్నది కూడా అంతే నిజం.

**దేశంలో సగటున, ప్రతి వేయి కాన్పుల్లో మరణించే పిల్లల రేటు 2009లో 50, 2014లో 39 ఉంటే, 2018లో అది 32కు తగ్గింది. కాన్పు సమయంలో మరణించే తల్లుల రేటు కూడా 2007-09 మధ్య 212 ఉంటే, 2016-18 మధ్య అది 113కు తగ్గింది. ఇప్పుడు అనేక రాష్ట్రాల్లో 100కు 100 శాతం కాన్పులు సురక్షిత పద్ధతిలో, అంటే ఆరోగ్య కేంద్రాల్లో లేదా క్వాలిఫైడ్ వైద్య సిబ్బంది పర్యవేక్షణలో జరుగుతున్నాయి.**

■ మహిళలకు బాసటగా నిలబడుతున్న గొప్పదైన రాజ్యాంగంతోపాటు అనేక చట్టాలున్నాయన్నది ఎంత నిజమో... చట్టాలు, రాజ్యాంగం ఇచ్చిన రక్షణలకు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానాన్ని దశాబ్దాలుగా అమలు అవుతున్న మన విద్యా వ్యవస్థ ప్రాథమిక స్థాయినుంచి కాలేజి స్థాయి వరకు ఏ దశలోనూ అందించటం లేదన్నది కూడా అంతే నిజం.

కడుపులో బిడ్డ ఆడోమగో నిర్ధారణ చేసి చెపితే శిక్షించే చట్టాలు, ఈవ్ టీజింగ్‌కు శిక్షలు, డొమెస్టిక్ వయొలెన్స్-వర్క్‌ప్లేస్ హెరాస్‌మెంట్‌లకు శిక్షలు విధించే చట్టాలున్నాయి. అలాగే, వరకట్నం అడగటం - ఇవ్వటం నేరం. నవ వధువుల్ని, కుటుంబంలో స్త్రీని మానసికంగా హింసించినా నేరం. అత్యాచారానికి యావజ్జీవ కారాగార శిక్ష, మరణ శిక్ష కూడా విధించేలా చట్టాలున్నాయి. ఈ చట్టాలకు సంబంధించిన ప్రాథమిక అవగాహన కల్పించేందుకు... నా చదువు మేరకు, నాకు అర్థమైనంత మేరకు... నేను చూసిన, తెలుసుకున్న విషయాల మేరకు కొన్నింటిని నా తోటి పిల్లలు, పెద్దలతో పంచుకునేందుకు ఈ పుస్తకాన్ని మీ ముందుంచుతున్నాను.

■ నిజానికి మగవారి చట్టాలు, మహిళల చట్టాలు... మగవారికి శిక్షాస్మృతి, మహిళల శిక్షా స్మృతి అంటూ వేర్వేరుగా ఉండవు. ఏ చట్టం చేసినా అందరికీ వర్తించేదే

ఉంటుంది. అయితే, మహిళల గౌరవ ప్రతిష్ఠలకు, వారి అభివృద్ధికి భంగం కలుగుతున్న పరిస్థితులు సమాజంలో ఉన్నాయి కాబట్టి ఈ అసమానతల నుంచి రక్షణ ఇవ్వటానికి ప్రత్యేకంగా చట్టాలు చేసుకోవాల్సి వస్తోంది. ఇలా ఆడపిల్లలు, యువతులు, మహిళల కోసం ప్రత్యేకించి మన దేశంలో చేసిన చట్టాలు కానివ్వండి, చట్టంలో ఉన్న ప్రత్యేక ఏర్పాట్లు కానివ్వండి... దాదాపు 50 వరకు ఉంటాయి. వీటిలో ప్రధానమైనవి ఈ పుస్తకంలో క్లుప్తంగా ఇస్తున్నాం.

**మహిళా సాధికారితలో దేశంలోనే సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్న; 21వ శతాబ్దపు ఆధునిక భారతీయ మహిళ ఆంధ్రప్రదేశ్‌లోనే పుట్టేందుకు కావాల్సిన విద్యా సామాజిక ఆర్థిక రాజకీయ విప్లవాలకు నాందిపలికి నడిపిస్తున్న నా అన్న, దైవసమానులు, నాకు మరో జన్మ ఇచ్చిన... శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గారికి; శ్రీమతి విజయమ్మ గారికి, శ్రీమతి భారతి గారికి నిండు మనసుతో పాదాభివందనాలు.**

జగనన్నగారికి ఈ పుస్తకాన్ని చిరుకానుకగా అంకితం ఇస్తున్నాను.

2020లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మహిళా కమిషన్ సభ్యురాలిగా నన్ను నియమిస్తూ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం, నన్ను ఈ పుస్తకం రాసేలా నడిపించింది.

ఈ పుస్తకాన్ని తీసుకురావటంలో సహకరించిన సోదరులు వేణుగారికి, ఆర్టిస్ట్ బాబుగారికి, అప్సర ప్రింటర్స్ వారికి ధన్యవాదాలు.

**– జయశ్రీ**


**Jaya Sri**

Member, AP Women's Commission

jayasri_apwc Jayasri APWC @Jayasri_APWC
AP LAW POINT aplawpoint.com

jayasrireddy.apwc@gmail.com


**మన దేశంలో సగటు జీవనకాలాన్ని గమనిస్తే మహిళల సగటు ఆయుర్దాయం 2014-18 మధ్య 70.7 సంవత్సరాలు. పురుషుల సగటు ఆయుర్దాయం 68.2 సంవత్సరాలు. ఇది 2021-25 మధ్య మహిళలకు 72.66 సంవత్సరాలకు; పురుషులకు 69.37 సంవత్సరాలకు చేరుతుందని అంచనా.**

# 3

# భారత రాజ్యాంగం మహిళల హక్కులు

1) చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే ఆర్టికల్ 14.

**Article 14.**

Equality before law.

The State shall not deny to any person equality before the law or the equalpro-tection of the laws within the territory of India.

2) మతం, కులం, జాతి, ఆడ/మగ, పుట్టిన ప్రదేశం... కేవలం ఈ ప్రాతిపదికల మీద ఏ వ్యక్తిమీదా ప్రభుత్వం వివక్ష చూపించటానికి వీల్లేదని ఆర్టికల్ 15(1) చెపుతోంది.

**Article 15.**

Prohibition of discrimination on grounds of religion, race, caste, sex or place of birth.

(1) The State shall not discriminate against any citizen on grounds only of religion, race, caste, sex, place of birth or any of them.

3) మహిళలకు ప్రత్యేక రక్షణలు, ఏర్పాట్లు చేయటానికి ఆర్టికల్ 14 నిర్దేశించిన సమానత్వ సూత్రం ఏమాత్రం అడ్డంకి కాదని ఆర్టికల్ 15(3) చెపుతోంది.

**Article 15(3)**

- Nothing in this article shall prevent the State from making any special provision for women and children.

4) మన దేశ పౌరులందరికీ ఉద్యోగాలు, నియామకాలు– ఈ రెండింటిలో సమాన అవకాశాలు కల్పించాలని ఆర్టికల్ 16 చెపుతోంది.

**Article 16.**

Equality of opportunity in matters of public employment.

(1) There shall be equality of opportunity for all citizens in matters relating to employ-




“

**ఒక సమాజం**
**ఎంతగా అభివృద్ధి చెందిందో**
**నిర్ణయించటానికి,**
**ఆ సమాజంలో**
**మహిళా అక్షరాస్యతే**
**కొలబద్ద.**

***- బాబా సాహెబ్ అంబేద్కర్***



”

దేశంలో పూర్తిగా ఇంటింటికీ వెళ్ళి జరిపిన జనాభా లెక్కలు 2011లో ముగిశాయి. ఆ లెక్కల ప్రకారం దేశంలో అక్షరాస్యత రేటు స్త్రీపురుషుల ఉమ్మడి రేటు 73 శాతం. 2011 లెక్కల ప్రకారం బాలికలూ మహిళల్లో 64.6 శాతం మాత్రమే అక్షరాస్యులు. మగవారిలో అక్షరాస్యత 80.9 శాతం. 7 సంవత్సరాలకు పైన జనాభాను తీసుకుంటే మాత్రమే పైన చెప్పిన అక్షరాస్యత రేట్లు కనిపిస్తాయి. అదే 15 సంవత్సరాల పైబడిన జనాభాను తీసుకుంటే మగవారిలో అక్షరాస్యత 78.8 శాతం, మహిళల్లో కేవలం 59.3 శాతం. మొత్తంమీద, 15 ఏళ్ల పైబడిన జనాభా అక్షరాస్యత 69.3 శాతం. ఈ తరం పిల్లలు, ఆడపిల్లలు చదువుకోవటం పెరిగిందన్నది; అలాగే, 50 ఏళ్ళు పైబడిన తరంలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉందన్నది ఈ గణాంకాల ద్వారా అర్థమవుతుంది. కేవలం 15-24 మధ్య వయసున్నవారినే తీసుకుంటే దేశంలో 90 శాతం పురుషులు, 81.9 శాతం మహిళలు అక్షరాస్యులు.

ment or appointment to any office under the State.

(2) No citizen shall, on grounds only of religion, race, caste, sex, descent, place of birth, residence or any of them, be ineligible for, or discriminated against in respect of, any employment or office under the State.

5) మన దేశ పౌరుల ప్రాణాలకు, వారి వ్యక్తిగత స్వేచ్ఛల పరిరక్షణకు విఘాతం కలగటానికి వీల్లేదని ఆర్టికల్ 21 చెపుతోంది. చట్టబద్ధమైన పద్ధతుల్లో తప్ప అన్నది మినహాయింపు.

**Article 21.**

Protection of life and personal liberty.

No person shall be deprived of his life or personal liberty except according to procedure established by law.

6) మనుషుల్ని సంతలో పశువుల్లా, లేదా వస్తువుల మాదిరిగా అమ్మేసే ట్రాఫికింగ్‌ను, వెట్టి చాకిరీని ఆర్టికల్ 23 నేరంగా పరిగణిస్తోంది.

**Article 23.**

Prohibition of traffic in human beings and forced labour.

(1) Traffic in human beings and begar and other similar forms of forced labour are prohibited and any contravention of this provision shall be an offence punishable in accordance with law.

(2) Nothing in this article shall prevent the State from imposing compulsory service for public purposes, and in imposing such service the State shall not make any discrimination on grounds only of religion, race, caste or class or any of them.

7) ఆడ–మగ... ఇద్దరినీ సమదృష్టితో చూసేలా, జీవించేందుకు అవసరమైన వాతావరణం ఇరువురికీ

కల్పించేలా ప్రభుత్వ విధానం ఉండాలని ఆర్టికల్ 39 చెపుతోంది.

- ఆడ అయినా మగ అయినా వారు చేసే పని ఒకటే అయినప్పుడు వేతనం కూడా ఒకటే ఉండాలని ఆర్టికల్ 39(డి) చెపుతోంది.
- అంతే కాకుండా, ఉచిత న్యాయ సహాయం కూడా అందించాలని ఈ ఆర్టికల్ చెపుతోంది.

**Article 39.**

Certain principles of policy to be followed by the State.The State shall, in particular, direct its policy towards securing -

(a) that the citizens, men and women equally, have the right to an adequate means of livelihood;

(d) that there is equal pay for equal work for both men and women;

4[39A. Equal justice and free legal aid. - The State shall secure that the operation of the legal system promotes justice, on a basis of equal opportunity, and shall, in particular, provide free legal aid, by suitable legislation or schemes or in any other way, to ensure that opportunities for securing justice are not denied to any citizen by reason of economic or other disabilities.]

8) పని చేసే ప్రదేశాల్లో న్యాయబద్ధమైన, మానవీయమైన పరిస్థితులు ఉండేలా చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని; మెటర్నిటీ సమయంలో... అంటే గర్భం ధరించి బిడ్డలకు జన్మనిచ్చి సాధారణ జీవనం గడిపే సమయం వరకు స్త్రీకి ప్రత్యేక రక్షణలు కల్పించాలని ఆర్టికల్ 42 చెపుతోంది.

**Article 42.**

Provision for just and humane conditions of work and maternity relief.

The State shall make provision for securing

**7 ఏళ్ళు దాటిన జనాభాను పరిగణనలోకి తీసుకుని నేషనల్ శాంపుల్ సర్వే 2017-18లో వేసిన అంచనాల ప్రకారం దేశ గ్రామీణ జనాభాలో మగవారి అక్షరాస్యత 81.5 శాతం ఉంటే, మహిళల అక్షరాస్యత 65 శాతం ఉంది. నగర ప్రాంతాల్లో మగవారి అక్షరాస్యత 92.2 శాతం ఉంటే, మహిళల అక్షరాస్యత 82.8 ఉంది. గ్రామప్రాంతాలు, నగరాలు కలిపి మొత్తం అక్షరాస్యతను లెక్కవేస్తే మగవారి అక్షరాస్యత 84.7 శాతం; మహిళల అక్షరాస్యత 70.3 శాతంగా ఉన్నాయి. అంటే, ఇన్నేళ్ళ స్వాతంత్ర్యం తరవాత కూడా ప్రతి 10 మంది మహిళల్లో ముగ్గురు చదువుకోలేకపోయినవారే ఉన్నారు.**

చదువుకు బాలికలు ఇస్తున్న ప్రాధాన్యం పెరుగుతోంది. విశ్వ విద్యాలయ విద్య చదువుకునే ప్రతి 100 మంది మగపిల్లలతో పోల్చి చూస్తే ఎంతమంది ఆడపిల్లలు యూనివర్శిటీ విద్యలో ఉన్నారన్నది భారత ప్రభుత్వ ఉన్నత విద్యా మంత్రిత్వ శాఖ డేటా ద్వారా వెల్లడవుతోంది. 2010-11లో హ్యుమానిటీస్‌లో 98.6 శాతం ఉన్న ఆడపిల్లలు 2018-19 నాటికి 112.5 శాతానికి చేరారు. కామర్స్ చదివే ఆడపిల్లలు 71.4 నుంచి 95.3 శాతానికి; సైన్సెస్ చదివే ఆడపిల్లలు 86.9 శాతం నుంచి 104.1 శాతానికి; ఐటీ, కంప్యూటర్స్ విద్యలో ఆడపిల్లలు 57.8 నుంచి 69.4 శాతానికి; మెడిసిన్ చదివే ఆడపిల్లలు 11 నుంచి 154 శాతానికి, మేనేజ్‌మెంట్ విద్య చదివే ఆడపిల్లలు 48.1 నుంచి 60.4 శాతానికి పెరిగారు. న్యాయ విద్య చదివే ఆడపిల్లలు 46.2 నుంచి 50.6 శాతానికి పెరిగారు. పెద్ద చదువులమీద ఆడపిల్లల దృక్పథం, వారి తల్లిదండ్రుల దృక్పథంలో వచ్చిన మార్పులకు ఈ గణాంకాలు సాక్ష్యంగా నిలుస్తాయి. అయితే, ఇంకా రావాల్సిన మార్పు ఎంతో ఉంది.

just and humane conditions of work and for maternity relief.

9) మహిళల గౌరవ మర్యాదలకు భంగం కలిగించే చర్యల్ని అరికట్టి, వారి గౌరవ మర్యాదల్ని పెంపొందించే చర్యల్ని ప్రభుత్వాలు తీసుకోవాలని ఆర్టికల్ 51(ఏ)(ఈ) చెపుతోంది.

**Article 51 (A)(e)** to promote harmony and the spirit of common brotherhood amongst all the people of India transcending religious, linguistic and regional or sectional diversities; to renounce practices derogatory to the dignity of women;

10) స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ, మున్సిపల్, మండల, జిల్లా స్థాయిల్లో వార్డు స్థాయి పదవులు, సర్పంచ్ స్థాయి పదవులు, నగర పంచాయతీలు– మున్సిపాలిటీలు– మున్సిపల్ కార్పొరేషన్లలోని ఛైర్మన్ పదవులు... ఇలా అన్నింటిలో మూడింట ఒక వంతు స్థానాలను ఆర్టికల్ 243లోని అనేక అనుబంధ ఆర్టికల్స్ ద్వారా మహిళలకు రిజర్వ్ చేసింది.

- అంతే కాకుండా, ఈ పదవుల్లో ప్రత్యేకించి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతుల మహిళలకు పైన చెప్పిన స్థానిక సంస్థలన్నింటిలో రిజర్వేషన్ వర్తింపజేసింది.

11) ప్రజా ప్రయోజన వ్యాజ్యం అనేది మహిళల హక్కుల పరిరక్షణకు కూడా ఉపయోగపడే రాజ్యాంగ బద్ధ ఆయుధం. ప్రాథమిక హక్కులకు భంగం కలిగిన సందర్భంలో, నేరుగా సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చునని ఆర్టికల్ 32, హై కోర్టును ఆశ్రయించవచ్చునని ఆర్టికల్ 226 చెపుతున్నాయి.

**Article 32.**

Remedies for enforcement of rights conferred by this Part.

(1) The right to move the Supreme Court by appropriate proceedings for the enforcement of the rights conferred by this Part is guaranteed.

(2) The Supreme Court shall have power to issue directions or orders or writs, including writs in the nature of habeas corpus, mandamus, prohibition, quo warranto and certiorari, whichever may be appropriate, for the enforcement of any of the rights conferred by this Part.

**Article 226.**

Power of High Courts to issue certain writs. - (1) Notwithstanding anything in article 324***,

every High Court shall have power, throughout the territories in relation to which it exercises jurisdiction, to issue to any person or authority, including in appropriate cases, any Government, within those territories directions, orders or 5[writs, including writs in the nature of habeas corpus, mandamus, prohibition, quo

warranto and certiorari, or any of them, for the enforcement of any of the rights conferred by Part III and for any other purpose.]

మహిళలు తమ హక్కులు తెలుసుకుంటే, స్వాతంత్ర్యం వచ్చిన 74 ఏళ్లలో, రాజ్యాంగం అమలులోకి వచ్చిన 73 ఏళ్లలో అవి అమలు అవుతున్నాయో లేదో కూడా అర్థం అవుతుంది. సామాజిక చైతన్యాన్ని పెంచటం ద్వారా, అవి అమలు అయ్యేలా ఒత్తిడి పెంచటం సాధ్యమవుతుంది.

“

**మహిళల పరిస్థితి ఎలా ఉందో నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో లెక్కలు చూస్తే అర్థమవుతుంది. ఏ మనిషీ బలవంతంగా తన ప్రాణం పోగొట్టుకోవాలనుకోరు. 2018, 2019 సంవత్సరాల్లో ఆత్మహత్య చేసుకున్నవారి సంఖ్య వరసగా 1,34,516; 1,39,123. వీరిలో 2018లో ఆత్మహత్య చేసుకున్న మహిళలు 92,114. 2019లో వీరి సంఖ్య 97,613కు పెరిగింది. ఇది అధికారిక లెక్కల ప్రకారం.**

”

# 4

# పుట్టిన తరవాత అడుగడుగునా వివక్ష... పుట్టక ముందు కూడా!

**పిం**డ దశ నుంచి పండు ముదుసలి వరకు స్త్రీలపై వివక్షమానవ సమాజం నాగరికత నేర్చిననాటి నుంచే మహిళల పట్ల తీవ్ర వివక్ష ప్రదర్శిస్తూ వచ్చింది. కండ బలం, బుద్ధి బలంలో పురుషుడికన్నా స్త్రీ ఎన్నో మెట్లు తీసికట్టన్న అభిప్రాయమే ఈ వివక్షకు ఆధారం. అసలు స్త్రీపురుషుల మధ్యనే కాదు, యావత్ మానవ సమాజంలో అసమానతలను దేవుడే సృష్టించాడనే భావన బలంగా పాతుకుపోయింది. కుల వ్యవస్థకు, బానిస వ్యవస్థకూ, నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి అనే మను సూక్తికీ ఈ నమ్మకమే పునాది.

- దాదాపు అన్ని మతాలు ఈ మూఢ నమ్మకాన్ని పెంచిపోషించాయి. శాస్త్రసాంకేతికతలు వికసించిన ఆధునిక యుగంలో మాత్రమే అసమానతలు అన్యాయమనే భావన అత్యధికులకు ఆమోదనీయమైంది. అసమానతలు దైవదత్తం కావనీ, మానవ నిర్మితమనీ రూఢి అయింది.
- ఈ శాస్త్రీయ సత్యానికి అనుగుణంగా నడచుకున్న దేశాలన్నీ అంగలంగలుగా అభివృద్ధి పథంలో దూసుకెళ్లాయి. భారతదేశం లింగ వివక్షను పూర్తిగా వదిలించుకుందని చెప్పలేం. పుత్రుడు లేనివాడు పున్నామ నరకం పాలవుతాడనే ప్రాచీన భావనను పట్టుకునివేలాడే వారు ఇప్పటికీ ఉన్నారు.

## పిండ దశలోనే స్త్రీ సంహారం

ఇది చాలదన్నట్లు వరకట్న దురాచారం వల్ల ఆడపిల్లను కంటే ఆర్థికంగా కుంగిపోతామనే భయం మన పురుషాధిక్య సమాజాన్ని వెంటాడింది. ఈ భయమే భ్రూణ హత్యలు పెరిగిపోవడానికి కారణం.

- ఆడ శిశు హత్యలకు ఆధునిక వైద్యాన్ని దుర్వినియోగం చేయడం పరిపాటి అయింది. ఆడ పిల్లను పిండ దశలోనే హతమార్చడానికి తోడ్పడే అమ్నియోసెంటెసిస్ (లింగ నిర్ధారణ) పరీక్షలను నిషేధిస్తూ 1994లో ఒక చట్టం తేవటం వల్ల చాలా వరకు ఉపయోగం ఉన్నా, ఇప్పటికీ ఈ



పరీక్షలద్వారా ఆడ శిశువుల్ని గర్భంలోనే విచ్ఛిన్నం చేయాలనుకునే మనస్తత్వాలు మాత్రం కొంత మేరకు మిగిలే ఉన్నాయి.

- 2019–20లో ప్రతి 1000మంది పురుషులకు 934 మంది స్త్రీలు మాత్రమే ఉన్నారని సాక్షాత్తూ కేంద్ర ఆరోగ్య శాఖ ఈ ఏడాది ఆడశిశు రక్షణ దినోత్సవంనాడు తెలిపింది. 1961లో ఈ నిష్పత్తి 1000:976. గర్భస్థ శిశు లింగ నిర్ధారణకు తోడ్పడే ఆమ్నియోసెంటెసిస్, అల్ట్రాసౌండ్ పరీక్షలు, పరికరాలు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో పిండ దశలోనే ఆడపిల్లను హతమార్చే ధోరణి చాలా ఎక్కువగా కనిపిస్తోంది.
- పేదల్లో కన్నా ఉన్నత విద్యార్హతలు, ఆర్థిక స్థోమత, సామాజికంగా పై అంచెలలో ఉన్నవారిలో ఈ దురాచారం ప్రబలడం పెద్ద వైపరీత్యం.
- మహిళా సంస్థలు, పౌర హక్కుల ఉద్యమకారుల కృషి వల్ల కేంద్ర ప్రభుత్వం 1994లో ప్రసవపూర్వ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని తీసుకొచ్చింది. అయినా, పాత కాలపు నమ్మకాలు, ఆధునిక కాలపు ఆర్థిక అగత్యాలు, శాస్త్రవిజ్ఞానాలు ఆడ శిశువుల ప్రాణాలు తీస్తూనే ఉన్నాయి.
- 2003లో కొన్ని సవరణలు చేసి ఈ చట్టాన్ని మరింత పరిపుష్టం చేశారు. సమాజంలో, తల్లిదండ్రుల్లో పూర్తిగా మార్పు రానంతవరకు చట్టం పూర్తి ప్రయోజనాలను అందించలేదు.
- పురుషాధిక్య సమాజం భ్రూణ హత్యలను సమర్థించుకోవడానికి మతవిశ్వాసాలను, సామాజిక సంప్రదాయాలను వత్తాసుగా తీసుకొంటోంది.
- అంధ విశ్వాసాలను వదిలించుకుని ఆడ శిశు హత్యలు అనైతికమని ఒప్పుకుంటే తప్ప పరిస్థితిలో గుణాత్మక మార్పు రాదు.
- ప్రపంచమంతటా ఆడశిశువులకన్నా మగ శిశువుల్లోనే ప్రసవ సమయ మరణాలు ఎక్కువ. మగ బిడ్డలకన్నా

“

**గొప్పవాళ్ళ**
**జీవిత చరిత్రలు మాత్రమే**
**గొప్పవి కావు!**
**నిజానికి**
**ప్రతి ఒక్క మహిళ**
**జీవిత చరిత్రా**
**గొప్పదే!**
**- శ్రీ వైయస్ జగన్**

”

ఆడ పిల్లలు ఎక్కువగా మరణించే పెద్ద దేశం మనదేనని డేటా చెపుతోంది.

## జగనన్న ఏపీ వేరు!

- రాజ్యాంగం స్త్రీపురుషులకు సమాన హక్కులు, సౌకర్యాలు కల్పిస్తున్నా, భారత్ లోని వివక్షపూరిత వాతావరణంలో అత్యధిక స్త్రీలకు ఆ హక్కులు దక్కడం లేదు.
- సామాజిక వెనుకబాటు ఆర్థిక వెనుకబాటుకూ కారణమవుతోంది. అందుకే మన ఆర్థిక వ్యవస్థ పేదరికాన్ని సమూలంగా నిర్మూలించే స్థాయికి ఇంకా ఎదగలేదు. ప్రస్తుత భారత జనాభాలో 30 శాతంమంది పేదలుకాగా, ఆ పేదల్లో 70 శాతంమంది మహిళలే. – చదువుసంధ్యల్లోనూ వివక్షే భారత్‌లో విద్యను తీసుకున్నా స్త్రీపురుషుల మధ్య విపరీతమైన వ్యత్యాసం కనిపిస్తుంది. 2011 జనగణన ప్రకారం ఏడేళ్లకు మించిన పురుషుల్లో అక్షరాస్యత రేటు 82.14 శాతమైతే స్త్రీలలో అది 65.46 శాతమే. విద్యాపరమైన వివక్షకు మూలం మన పితృస్వామిక సమాజంలోనే ఉంది.
- కుటుంబ పోషణకు పురుషుడి సంపాదనే ఆధారం కావడం లింగ వివక్షకు బీజం వేస్తోంది. ఆడ పిల్లకు చదువు దండగ అనీ, ఇంటి పనులు చూసుకుంటే చాలనే మనస్తత్వం వల్ల మన దేశంలో పాఠశాల స్థాయిలో చదువు చాలించే పిల్లల్లో ఆడ పిల్లలే ఎక్కువ.
- బాలికలు ఎంత చదివినా రేపు మెట్టినింటికి వెళ్లాల్సిందే కాబట్టి ఇప్పుడు వారి చదువు మీద ఖర్చు పెట్టడం వృథా అని భావించే కుటుంబాలు పేదల్లోనే కాదు, మధ్యతరగతిలోనూ ఉన్నాయి.
- అదీకాకుండా విద్య ప్రైవేటీకరణ వల్ల భారీగా పెరిగిపోయిన ఫీజులు కట్టలేక అల్పాదాయ కుటుంబాలు ఆడపిల్లల చదువుకు అర్ధంతరంగా ఫుల్ స్టాప్ పెడుతున్నాయి. జగనన్నగారి పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఈ పరిస్థితులు గత రెండున్నరేళ్లకు పైగా మారుతున్నాయి. మహిళా సాధికారతకు అర్థంగా, గర్భస్థ శిశువునుంచి పండు

> **మన దేశంలో మహిళల మీద జరుగుతున్న నేరాలకు సంబంధించి కొన్ని వివరాలు....**
> **- రేప్(ఐపీసీ 376 ప్రకారం)**
> **- ఎత్తుకుపోవటం, బంధించటం (ఐపీసీ 363 నుంచి 373 సెక్షన్ల ప్రకారం)**
> **- భర్త లేదా అతడి కుటుంబ సభ్యుల క్రూరత్వం (ఐపీసీ 498 ఏ)**
> **- మహిళ మర్యాదకు భంగం కలిగిస్తూ దాడి చేసిన సంఘటనలు (ఐపీసీ 354)**
> **- మహిళను కించపరిచి ఆమె మర్యాదకు భంగం కలిగించటం (ఐపీసీ సెక్షన్ 509)**
> **- వరకట్న నిషేధ చట్టం ప్రకారం నేరాలు...**
> **- మొత్తంగా మహిళల మీద నమోదయిన నేరాలు...**

> మహిళలు
> వారికి నచ్చిన విధంగా వారు
> జీవించాలి...
> లేదంటే,
> నచ్చని జీవితాన్ని భరిస్తూ
> రాజీతో జీవించాలి!

ముసలితనంలో ఉన్న పేద స్త్రీల వరకు అందరికీ మన అన్న ప్రభుత్వం అండగా నిలబడింది. కాబట్టే దేశంలో ఎక్కడా కనీవినీ ఎరుగని సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా విప్లవాలు మహిళా లోకానికి అందుతున్న నంబర్ వన్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తుండటమే కాకుండా, 21వ శతాబ్దపు ఆధునిక భారతీయ మహిళ ఆంధ్రప్రదేశ్ నుంచే ఆవిర్భవిస్తుందన్న జగనన్న మాటలు అక్షర సత్యాలు కాబోతున్నాయి.

- ఇక మళ్ళీ మొత్తంగా దేశ పరిస్థితుల్ని చూసుకుంటే... 15–18 ఏళ్ల ప్రాయంలోని ఆడ పిల్లల్లో 40 శాతంమంది పాఠశాల విద్యకు దూరంగా ఉన్నారని జాతీయ బాలల హక్కుల రక్షణ సంఘం వెల్లడించింది. పాఠశాలలు దూరంగా ఉండటం, చదువుకొనే స్తోమత లేకపోవడం, పితృస్వామ్య ఆధిపత్యం ఆడ పిల్లల చదువుకు ప్రతిబంధకాలు అవుతున్నాయి. ఈ పెడ ధోరణులను సరిదిద్దడానికి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం నడుంకట్టింది.
- చదువు కోసం ప్రైవేటు కళాశాలలను ఆశ్రయించాల్సిన అగత్యాన్ని అల్పాదాయ వర్గాలకు తప్పించాలని ప్రభుత్వ పాఠశాలలను పునఃపటిష్టం చేస్తోంది. అమ్మ ఒడి పథకం కింద 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఆడ, మగపిల్లలందరూ చదువుకోవడానికి ఏటా రూ. 15,000 చొప్పున ఆర్థిక సహకారం అందిస్తోంది. పెద్ద చదువులు చదువుతున్న పిల్లలకు జగనన్న విద్యా దీవెన పథకంలో పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్‌తో పాటు వసతి దీవెనలో, భోజన ఖర్చుల కోసం ప్రతి విద్యార్థికీ ఏటా రూ. 20,000 అందిస్తూ పేద కుటుంబాల ఆడపిల్లలు నిరాటంకంగా చదువుకోవడానికి తోడ్పడుతోంది. ఇవి కాక, వైయస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, గవర్నమెంటు బడుల్లో నాడు–నేడు వంటి పథకాలన్నింటినీ పేద ప్రజానీకం సంతోషంగా స్వాగతిస్తోంది.
- అంతేకాక, ఆ పిల్లల తల్లులకు 31 లక్షల ఇళ్ళ

పట్టాలను మహిళల పేరుమీద ఇవ్వటం, అందులో గృహ నిర్మాణాన్ని ప్రభుత్వమే బాధ్యత తీసుకుని ప్రారంభించటం, వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరా పథకాల ద్వారా దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగనంత భారీ సహాయాన్ని మహిళా లోకానికి అందిస్తుండటం... ఇవన్నీ ఒక మహా మహిళా విప్లవానికి అంటుకడుతున్నాయి. అయితే, దేశమంతటా ఇదే పరిస్థితి లేకపోవడం విచారకరం.

## పెరుగుతున్న బాల్య వివాహాలు

కోవిడ్ వల్ల కానివ్వండి, సామాజిక వాతావరణ వల్ల కానివ్వండి... ఆడపిల్లలకు బాల్యంలోనే వివాహాలు జరిపించే ధోరణి పేద కుటుంబాల్లో ప్రబలింది. భారత్ లో ఏటా 15 లక్షల మంది బాలికలకు యుక్తవయసు రాకముందే పెళ్లిళ్లు చేస్తున్నారని ఐక్యరాజ్య సమితి లెక్కించింది.

- 10–19 ఏళ్ల వయోవర్గంలోని బాలికలకు పెళ్లి చేసే ధోరణి గ్రామాల్లో ఎక్కువ. భారత్ లోని బాలికా వధువుల సంఖ్య 2.3 కోట్లని 2019లో యూనిసెఫ్ తెలిపింది. భారత్ లో 27 శాతంమంది బాలికలకు 18 ఏళ్లు రాకముందే పెళ్ళిళ్లవుతున్నాయి. 7 శాతం బాలికలకు 15 ఏళ్ల లోపే పెళ్లవుతోంది. ఏటా 15 లక్షలమంది భారతీయ బాలికలకు 18 ఏళ్ళు నిండకముందే పెళ్లవుతోంది. కొవిడ్ వల్ల బాల్య వివాహాలు పెచ్చుపెరుగుతున్నాయి. మహమ్మారి తెచ్చిపెట్టిన ఆర్థిక సంక్షోభం, మూతబడిన పాఠశాలలు ఈ తరహా వివాహాలకు దారితీస్తున్నాయి. 15–19 ఏళ్ల బాలికలకు పెళ్లయ్యి గర్భం ధరించడం వారి ఆయుష్షుకు, ఆరోగ్యానికీ ఏమాత్రం మంచిది కాదు. ప్రసూతి మరణాలు ఈ వయోవర్గంలో చాలా ఎక్కువ.
- బాల్య వివాహాల నిరోధానికి భారత ప్రభుత్వం 2006లో ఒక చట్టం తెచ్చింది. యుక్తవయసు రాకముందే బాలికలకు పెళ్లిచేసే తల్లిదండ్రులకు భారీ జరిమానా, రెండేళ్లవరకు జైలు శిక్ష విధించడానికి ఆ చట్టం వీలుకల్పిస్తోంది. దాన్ని పూర్తిస్థాయిలో



**స్త్రీలను బలహీనులుగా చిత్రీకరించటం అపరాధం. ఇది మగవారు చేస్తున్న అన్యాయం. నైతికత శక్తిమంతమైనది అని మనం అంగీకరిస్తే... మహిళలు మగవారికంటే అంచనా వేయలేనంత అధికులు.**

**- మహాత్మా గాంధీ**

అమలుచేయడానికి మత సూత్రాలు అడ్డువస్తున్నాయి. సమాజ దృక్పథంలో మార్పు రానంతవరకు బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించలేం.

## పని చేసేచోటా వివక్షే!

టీనేజీ దశలో ఆడ పిల్లలపై అనేక ఆంక్షలు విధించి, వారు స్వేచ్ఛగా తిరగడానికి వీల్లేకుండా చేయడం పేద, మధ్యతరగతి వర్గాలలో సర్వసాధారణం. ఈ సంప్రదాయం బాలికలు పెరిగి పెద్దయ్యాక చదువు, పని, పెళ్లి, సామాజిక సంబంధాల్లో వారి పురోగతిని దెబ్బతీస్తోంది.

- చదువు ఎలాగోలా పూర్తిచేసుకుని ఉద్యోగాల్లో ప్రవేశించినా, అక్కడా యువతులకు వివక్షే ఎదురవుతోంది. సంఘటిత రంగ ఉద్యోగాల్లో భారతీయ వనితలకు దక్కుతున్నవి నాలుగోవంతు మాత్రమే కావడం ఇక్కడ గమనార్హం. ఒకే స్థాయి విద్యార్హతలు, ఒకే వృత్తిలో ఉన్న స్త్రీలు సాటి పురుష ఉద్యోగులకన్నా సగటున 64 శాతం తక్కువ జీతానికి పనిచేయాల్సి వస్తోంది.
- అంతేకాదు, లింగ వివక్ష వల్లనే తాము పదోన్నతులను, జీతభత్యాల పెంపును కోల్పోవలసి వస్తోందని పనిచేసే మహిళల్లో 85 శాతంమంది భావిస్తున్నట్టు ఒక సర్వేలో వెల్లడయింది. కుటుంబ ఆలనాపాలన, ముఖ్యంగా పిల్లల బాగోగులు చూసుకోవలసి రావడం వృత్తి-ఉద్యోగాల్లో ఎదగాల్సినంతగా ఎదగలేకపోవడానికి కారణమవుతున్నాయని ఉద్యోగినులు చెప్పారు.
- ఇది చాలదన్నట్లు పని స్థానాల్లో మహిళలు లైంగిక వేధింపులకు గురికావడం చూస్తూనే ఉన్నాం. కొద్దిమంది భారతీయ మహిళలు దేశవిదేశీ కంపెనీలను సమర్థంగా నిర్వహిస్తున్నా, అత్యధిక మహిళలు పితృస్వామ్య ప్రతిబంధకాల వల్ల జీవితంలో పైకి ఎదగలేకపోతున్నారు.

## వృద్ధ మహిళపై అనాదరణ

పిండ దశ నుంచి బాల్యం, కౌమారం, యవ్వనం, నడివయసు వరకు స్త్రీలను వెంటాడే వివక్ష,

"
**బాలికను చదవనివ్వండి**
**బాగా చదవనివ్వండి**
**ఇంకా బాగా చదవనివ్వండి**
**ఇంకా ఎత్తుకు ఎదగనివ్వండి**
**ఇంకా స్వేచ్ఛగా ఎగరనివ్వండి!**
"

వృద్ధాప్యంలో తీవ్ర నిరాదరణగా మారి మరింత పీడిస్తోంది. ఆధునిక సమాజంలో కుటుంబ విలువలు మారిపోవడం. మన పల్లెలు, పట్టణాల్లో వృద్ధాప్యం పెను శాపంగా మారుతోంది. వారు మానసిక వేధింపులను, శారీరక హింసను కూడా ఎదుర్కోవలసి వస్తోంది. అధికార, అనధికార సంస్థల సహాయం పొందాలంటే కుటుంబానికి దూరమవుతామనీ, సామాజిక వెలికి గురవుతామనే భయం అడ్డువస్తోంది.

- వృద్ధాప్యంలో వచ్చే వ్యాధులకు చికిత్స చేయించే సత్తా మామూలు రోజుల్లోనే కుటుంబాలకు తక్కువ. కొవిడ్ తెచ్చిపెట్టిన ఆర్థిక సంక్షోభంలో వృద్ధ తల్లిదండ్రులకు చికిత్స చేయించడం అసాధ్యమవుతోంది. వితంతువులైన వృద్ధ మహిళలైతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. పేద కుటుంబాలకు సరైన నివాసం కూడా ఉండదు కాబట్టి వృద్ధులు ఆ పంచన ఈ పంచన పడిఉండాల్సి వస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో రూ.2500కు పెంచిన వృద్ధాప్య పింఛన్లను ఇంటి వద్దకే తెచ్చి ఇవ్వడం, ఆరోగ్యశ్రీ, 108 వంటి వాటితోపాటు ప్రతి 2000 ఇళ్లకు ఒక హెల్త్ క్లినిక్ ఏర్పాటు కావటం వంటివి దేశంలో అన్ని రాష్ట్రాలకంటే మన రాష్ట్రంలోని మహిళలకు మెరుగైన ఆరోగ్య, వైద్య సేవలకు కారణమవుతున్నాయి. సంక్షేమ రాజ్యం సాకారం దిశగా ఇవన్నీ సరైన అడుగులు.



**"స్వేచ్ఛగా జీవించాలని అనుకునే మహిళలు మగవారితో సంఘర్షించనక్కరలేదు. వారు చేయాల్సిన పని వారి వ్యక్తిత్వాన్ని, వారి శక్తిసామర్థ్యాలను పెంపొందించుకోవటం."**

*- ఇందిరా గాంధీ*

# 5

# బాలికలు... తెలుసుకోవలసిన అంశాలు

ఈ భూమి మీదకు వచ్చిన ప్రతి బాలికా మగవారి టార్గెట్టే. అలా ఎవరు టార్గెట్ చేస్తారు? ఎంతమంది టార్గెట్ చేస్తారన్నది మనిషి మనిషికీ మారవచ్చు. స్త్రీ నిరంతరం పురుషుడి టార్గెట్‌గానే ఉంటుంది. బాలికలు కచ్చితంగా గుర్తుంచుకోవాల్సిన అంశం ఇది!

పసితనంలో ఉన్న పిల్లలు, టీనేజి కూడా రాని పిల్లలు, ప్రత్యేకంగా టీనేజి గాళ్స్, కాలేజీకి వెళ్ళే బాలికలు, పెద్ద చదువులు చదువుతున్న అమ్మాయిలు... అందరూ టార్గెట్లే. పిల్లల్ని కన్న అమ్మలు, చివరికి జీవన సంధ్యలో ఉన్న వృద్ధుల వరకు... ఆడది కనిపిస్తే చాలు... జెండర్ పరమైన నేరాలు చేయటానికి ఏమాత్రం వెనకాడనివారు, వెంబడించేవారు ప్రతి సమాజంలోనూ ఉన్నారు. కారణం ఒక్కటే. శిక్షల వేగం తక్కువగా ఉండటం. శిక్షల వేగం తక్కువగా ఉన్నంత కాలం నేరం వేగం పెరుగుతూనే ఉంటుంది. ఇందుకు ఎవరు బాధ్యులంటే... బాధ్యులు ఎవరో నిర్ధారిస్తున్న జాతీయ మహిళా కమిషన్ రిపోర్టులు అనేకంగా ఉన్నాయి.

- ఈ పరిస్థితుల్లో ఆడపిల్ల తనను తాను కాపాడుకోవాలి. అమాయకత్వం పనికిరాదు. తెలుసుకోవాలి. తల్లులనుంచి, మహిళా టీచర్ల నుంచి, తన నేస్తాలనుంచి కొన్ని విషయాలు తెలుసుకోవాలి. మనుషుల ప్రవర్తనను గురించి ఆమెకు తెలియజేయాలి. ఇంట్లో అమ్మ, బడిలో టీచర్ ఈ విషయాలను వివరించాలి. పిల్లలు కూడా ఉన్నది ఉన్నట్టు తల్లిదండ్రులకు చెప్పుకునే స్వేచ్ఛను, ఆత్మీయతను ఇవ్వాలి.
- తనను ఎవరైనా తాకుతున్నారా? ఎవరైనా గమనిస్తున్నారా? ఎవరైనా వెంటాడుతున్నారా? ఎవరైనా మంచితనం నటిస్తూ తనను ఇబ్బందిపెట్టే పనులు చేస్తున్నారా? ఇంట్లో కుటుంబ సభ్యుల ప్రవర్తన ఎలా ఉంటోంది? పొరుగువారి ప్రవర్తన ఎలా ఉంటోంది?



బంధువులు, స్నేహితుల్లో ఎవరైనా మంచి నటిస్తూ తనకు హాని చేస్తున్నారా? ఇవన్నీ తల్లిదండ్రులతో పిల్లలు పంచుకోగలగాలి.

- ఇవన్నీ ముఖ్యమైన పాఠాలే. నేర్పాల్సింది ఎవరు? ఇంట్లో తల్లిదండ్రులు, బడిలో టీచర్లు. మరి పసిపిల్లలమీద, తెలిసిన వారు, అది కూడా చివరికి ఇంట్లో వ్యక్తులే అత్యాచారాలు చేసిన సంఘటనలు, ముక్కుపచ్చలారని బాలికలమీద, ప్రపంచం తెలియని పిల్లలమీద అత్యాచారాలు చేస్తున్న సంఘటనలు వింటూనే ఉన్నాం. మనిషి ప్రవర్తనకు, ఆలోచనలకు సంబంధించిన ఈ అంశాలను నియంత్రించటం ఎలా? సమాధానం ఇవ్వటం అంత తేలిక కాకపోయినా... ఒక్కటి మాత్రం నిజం. నేరానికి గట్టి శిక్షలు విధించే చట్టాలున్నాయి. కానీ ఆ చట్టం అమలు అయ్యి నేరగాడికి శిక్ష పడేందుకు పట్టే సమయం సంవత్సరాల్లో ఉండటం వల్లే నేరం విజృంభిస్తోంది.

**ఎవరో ప్రోత్సహిస్తే మాత్రమే ఎదగగలం అన్న భావం వద్దు... ఎవరూ మన అభివృద్ధిని ఆపలేరన్న ఆత్మవిశ్వాసం, పట్టుదల ముఖ్యం!**

## మహిళల పట్ల వివక్ష (డిస్క్రిమినేషన్) అంటే ఏమిటి?

- మహిళ అన్న కారణంగా మగవారినుంచి ఎదుర్కొనే సమస్యలన్నీ వివక్షలోకే వస్తాయి.
- అది చులకన భావం కావచ్చు, తక్కువ అన్న భావన కావచ్చు, డూస్ అండ్ డోంట్స్... అంటే ఆడపిల్లలు, మహిళలు ఇది చేయాలి, ఇది చేయకూడదు అన్న ఆంక్షలు కావచ్చు, ఆడపిల్ల లేదా మహిళలు అనర్హులని నిర్ణయించటం కావచ్చు, వారిని సరిసమానులుగా గుర్తించం అన్న వైఖరి కావచ్చు, అవకాశాల ద్వారాలను మూసివేయటం కావచ్చు, జెండర్ పరంగా లెక్కలేనితనంతో ఎడ్వాంటేజి తీసుకునే ధోరణులు కావచ్చు... ఇవన్నీ వివక్షలో భాగమే.

- మానవ హక్కులుగా, రాజ్యాంగం ఇచ్చిన హక్కులుగా పేర్కొంటున్నవి కూడా మహిళలకు వర్తించేయకపోవటం వివక్ష.
- ఇలాంటి వివక్ష సామాజిక జీవనంలో, కుటుంబ జీవనంలో, విద్యాపరమైన హక్కులు-అవకాశాల్లో, ఆర్థిక హక్కులు-అవకాశాల్లో, రాజకీయ హక్కులు-అవకాశాల్లో, సాంస్కృతిక హక్కులు-అవకాశాల్లో... ఇలా ఏ రంగంలో అయినా, ఏ అంశంలో అయినా, ఎక్కడైనా కనిపించవచ్చు.
- పాతకాలపు వివక్షలతోపాటు, ఆధునిక యుగంలో వచ్చిన సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వివక్ష కొత్త రూపాలను సంతరించుకుంటోంది.
- కాబట్టి వివక్ష ఫలానా డెఫినిషన్ పరిధిలోనే ఉండకపోవచ్చు. అది మారుతున్న సమాజంతోపాటు రూపం మార్చుకుంటోంది. ఈ విషయాలన్నీ తమ పిల్లలతో తల్లిదండ్రులు పంచుకోవాలి.

## తల్లిదండ్రులు, టీచర్లు చొరవ చూపాలి...

1) టీనేజిలో ఉన్న బాలికలకు సామాజికంగా ఎదురయ్యే జెండర్ పరమైన సమస్యలు, వాటిని ఎదుర్కోవటం ఎలా అన్న అంశాలమీద అవగాహన కల్పించాలి.

2) ఇంటిలో, పరిసరాల్లో, పబ్లిక్ ప్లేసెస్‌లో, ప్రయాణంలో, బడిలో, కాలేజీలో... ఇలా నిత్య జీవితంలో సమస్యలు ఎటునుంచి వచ్చే అవకాశం ఉంటుంది? వాటి నివారణ చర్యలు ఎలా అన్నది వివరించాలి.

3) ఆకతాయిలనుంచి, వెంటపడి వేధించేవారినుంచి, చివరికి బాగా తెలిసిన వారినుంచి కూడా ఎలాంటి సమస్యలు రావచ్చునన్నది అవగాహన కల్పించాలి.



**మహిళల్లో శక్తిమంతులంటే ఎవరన్న ప్రశ్నకు సమాధానం... గొంతెత్తి ఉన్నది ఉన్నట్టు మాట్లాడగలిగిన మహిళలంతా శక్తిమంతులే!**

***- మిలిండా గేట్స్***

4) మొబైల్స్–గేడ్జెట్స్ ద్వారా వచ్చే కొత్తరకం దాడులనుంచి ఎదుర్కోవటం ఎలా అన్నది వివరించాలి.

5) వేధింపులను ప్రారంభంలోనే నిర్భయంగా వెల్లడించేలా ప్రోత్సహించాలి.

6) అన్ని సమయాల్లో అండగా ఉండే దిశ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రోత్సహించాలి.

7) తల్లిదండ్రులకుగానీ, టీచర్లకు చెప్పటంతోపాటు, నేరుగా మహిళా పోలీసులకు(దిశ స్టేషన్లకు) ఎలా ఫిర్యాదు చేయవచ్చో వారికి నేర్పించాలి.

8) కలసికట్టుగా ఆడపిల్లలు ఉండాల్సిన అవసరాన్ని వివరించాలి, అదే సమయంలో స్నేహాలను ఎంతవరకు ఆమోదించాలో, ఎక్కడ జాగ్రత్తపడాలో కూడా తెలియజేయాలి.

9) మన సమాజంలో మహిళల్లో, బాలికల్లో పెద్ద సమస్యగా లేకపోయినా, తాగుడు, మాదక ద్రవ్యాలు, బానిసలుగా మార్చే ఇతర దురలవాట్లనుంచి దూరంగా ఉండటం ఎలా అన్నది వివరించాలి.

10) బాలికలకు చట్టపరంగా ఉన్న రక్షణలు, హక్కుల గురించి చట్టాల గురించిన అవగాహన కల్పించాలి.

11) చదువే వారి ఎంపవర్‌మెంట్‌కు అన్నింటికంటే ముఖ్యం అన్న విషయాన్ని తెలియజెప్పాలి.

12) ఆడపిల్లల రక్షణ, భద్రతకు సంబంధించి కీలకం అనిపించిన ఇతర అంశాలను కూడా ఈ సదస్సులో వివరించాలి.

ఆడపిల్లలమీద దాడులు, బెదిరింపులు, నేరాలను జరగక ముందు దశలోనే అడ్డుకునేందుకు ఈ సదస్సులు వారికి కనీస అవగాహనను కల్పించాలి.

## ఈవ్ టీజింగ్...
## వెంటబడి వేధించటం

ఆడపిల్లలు, మహిళల్ని వేధించటం నేరం.

ఇది నేరం అని మగవారికి తెలిసినా ఆగని నేరం.

- ఈవ్ టీజింగ్ అనే పేరు బైబిల్ కథలోని ఈవ్ నుంచి వచ్చింది. ఈవ్ అంటే స్త్రీ అనే అర్థంలో ఈ పేరు వచ్చింది.
- తెలుగు సినిమాలు, ఇండియన్ సినిమాలు ఆడపిల్లల్ని మహిళల్ని వేధించటాన్ని నేరంగా కాకుండా అదేదో మన సంస్కృతి, సంప్రదాయంలో భాగం అన్నట్టు; లైట్‌గా తీసుకోవాలని చెపుతుంటాయి.
- కొన్ని సినిమాల్లో హీరోయే వేధిస్తాడు... మరి కొన్నింటిలో విలన్‌కు బుద్ధి చెపుతుంటాడు. ఇదో దుర్మార్గమైన వ్యవహారం.
- స్కూళ్ళు, కాలేజీలు, పొరుగింటి వాళ్ళు, అపరిచితులు... ఎవరైనా ఆడపిల్ల లేదా మహిళ కనిపిస్తే చాలు చులకనగా మాట్లాడటం, లేదా వంకర మాటలు, చేష్టల ద్వారా ఆమెను టార్గెట్ చేయటం... ఇదంతా ఈవ్ టీజింగ్‌లోకే వస్తుంది.
- ఈవ్ టీజింగ్ అనే పదం ఐపీసీలో నేరుగా లేకపోయినా ఇలా ఆడపిల్లల్ని స్త్రీలను వేధించటం పలు సెక్షన్ల ప్రకారం నేరం.
- ఇందుకు సంబంధించిన సెక్షన్లు...

**1) ఐపీసీ 294...** అసభ్యంగా ప్రవర్తించటాన్ని ఈ సెక్షన్ నేరంగా పరిగణిస్తోంది.

- బహిరంగ ప్రదేశాల్లో... అంటే గుడులు, చర్చీలు, బడులు, బస్సులో, ప్రయాణసాధనాల్లో, థియేటర్లలో, పార్కుల్లో, బస్టాండ్లలో, ఇలా పబ్లిక్ ప్రదేశాల్లో ఎక్కడైనా... లేదా పబ్లిక్ ప్రదేశాల సమీపంలో అయినా... అసభ్య ప్రవర్తన; వెకిలి

మాటలు, పాటలు, పద్యాలు ద్వంద్వార్థ మాటలు, పాటలు పాడటం వంటివన్నీ ఈ సెక్షన్ ప్రకారం నేరాలు.

- ఈ నేరాలకు శిక్ష... మూడు నెలల వరకు జైలు లేదా జరిమానా లేదా రెండూ కలిపి విధించవచ్చు.

1[294. Obscene acts and songs.Whoever, to the annoyance of others,

(a) does any obscene act in any public place, or

(b) sings, recites or utters any obscene song, ballad or words, in or near any public place,

shall be punished with imprisonment of either description for a term which may extend to three months, or with fine, or with both.]

**509 సి సెక్షన్ ప్రకారం...** మాటల్లోగానీ, హావభావాల్లోగానీ, చేష్టల ద్వారాగానీ, సంజ్ఞల ద్వారాగానీ, మహిళను లేదా బాలికను జెండర్‌పరంగా కించపరచటానికి, అవమానించటానికి మహిళల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే ఇలాంటి పనిని ఏ మగవాడు చేసినా... అటువంటి నేరానికి గరిష్ఠంగా మూడేళ్ళ జైలు, జరిమానా కూడా విధించవచ్చు.

509. Word, gesture or act intended to insult the modesty of a woman.Whoever, intending to insult the modesty of any woman, utters any words, makes any sound or gesture, or exhibits any object, intending that such word or sound shall be heard, or that such gesture or object shall be seen, by

such woman, or intrudes upon the privacy of such woman, shall be punished with simple imprisonment for a term which may extend to three years, and also with fine.

**ఇందుకు సంబంధించిన ప్రముఖ కేసులు:**

1) డెప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అండ్ అదర్స్ వర్సెస్ ఎస్. సముధీరామ్.

2) విశాఖ వర్సెస్ స్టేట్ ఆఫ్ రాజస్థాన్.

ఏడేళ్లలోపు జైలు శిక్ష విధించే అవకాశం ఉన్న నేరాలకు స్టేషన్ బెయిల్ ఇచ్చేయవచ్చు అన్న అవకాశం వల్ల వేధింపులకు గురి చేస్తున్న దుర్మార్గులకు, దుర్మార్గాలకు అడ్డుకట్ట పడటం లేదన్నది... వేధింపులకు గురి అయిన బాలికలకు, మహిళలకు న్యాయం జరగటం లేదన్నది కూడా కఠినమైన వాస్తవం.

6

# నిర్భయ చట్టం

దేశ రాజధానిలో పట్టపగలు, ఒక అమ్మాయిని నడుస్తున్న బస్సులో కొందరు క్రిమినల్స్ చెరబట్టి... సామూహికంగా అత్యాచారం చేసిన సంఘటనను నిర్భయ అంటున్నారు. ఈ సంఘటన తరవాత వచ్చిన చట్టం, చట్టపరమైన మార్పులు నిర్భయ చట్టంగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. జస్టిస్ జె ఎస్ వర్మ కమిటీ నివేదిక ఆధారంగా ఈ చట్టం రూపొందింది. కేంద్ర ప్రభుత్వం నిర్భయ ఫండ్‌ను కూడా తీసుకురావటం ద్వారా ఆడపిల్లలు, మహిళల రక్షణ కార్యక్రమాలకు సహాయం అందిస్తోంది.

క్రిమినల్ లా (సవరణ) చట్టం 2013ను నిర్భయ చట్టం అని కూడా పిలుస్తున్నారు. నిర్భయ చట్టం 2013 ఫిబ్రవరి 3న అమల్లోకి వచ్చింది.

ఈ చట్టం రావటానికి ప్రధాన కారణం 2012 డిసెంబర్ 16న న్యూఢిల్లీలో జరిగిన ఘోరమైన అత్యాచార సంఘటన. ఈ సంఘటనతో దేశం మొత్తం నిర్ఘాంతపోయింది. దేశంలో అత్యాచార నేరానికి సంబంధించిన విస్తృత చర్చకు నిర్భయ కారణమయింది. అత్యాచార చట్టాలలో తక్షణ సంస్కరణల అవసరాన్ని కూడా ఈ సంఘటన తెలియజేసింది.

ఇండియన్ పీనల్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని లైంగిక నేరాలకు సంబంధించిన చట్టాలమీద సవరణలు తీసుకువస్తూ ఈ చట్టం చేశారు. యాసిడ్ దాడులు, లైంగిక వేధింపులు, వోయూరిజం, వెంబడించడం వంటి చర్యలను ఈ చట్టం నేరాలుగా పరిగణిస్తోంది.

క్రిమినల్ చట్ట సవరణ చట్టం– 2013 ప్రధాన లక్ష్యం అత్యాచారాలను నిరోధించటం కాబట్టి దీన్ని అత్యాచార నిరోధక బిల్లు అని కూడా అంటున్నారు.

2013 సవరణ చట్టం ఐపీసీలో కొత్త సెక్షన్లను చేర్చటంతోపాటు, పాత వాటిని సవరించింది. లైంగిక నేరాలంటే ఏమిటన్నది స్పష్టం చేస్తూ... 'అంగీకారంతో' అనే దానికి అర్థం చెప్పింది.


CONSTITUTION

ప్రతిఘటన లేకపోవటం అంటే సమ్మతి ఇవ్వటం కానే కాదని నిర్భయ చట్టం స్పష్టం చేసింది.

## నిర్భయ చట్టంలోని కీలక అంశాలు

- ఈ చట్టం, అత్యాచారానికి పాల్పడిన వారికి గరిష్ట శిక్షగా యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తుంది. అంతే కాకుండా, ఒక వ్యక్తి అదే నేరాన్ని మళ్ళీ చేస్తే, అలాంటి నేరగాళ్ళకు, బాధితులు జీవచ్ఛవంగా మారిపోయిన కేసుల్లో మరణశిక్షను విధిస్తుంది.
- అలాగే, అత్యాచారం అనే పదానికి నిర్వచనాన్ని విస్తృతం చేసింది.
- ఇది ఏడేళ్ల వరకు శిక్షతో కూడిన నేరాలుగా స్టాకింగ్ మరియు వోయూరిజం వంటి కొత్త నిబంధనలను కూడా నిర్వచించింది.
- అంతేకాకుండా, సామూహిక అత్యాచారాన్ని, లైంగిక వేధింపులను ఈ చట్టం పునర్ నిర్వచించింది.
- ఇలాంటి తీవ్రమైన కేసులలో ఫిర్యాదులను నమోదు చేయడంలో అలసత్వం చూపితే... అందుకు బాధ్యులైన పోలీసులకు, ఆసుపత్రి అధికారులకు రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించేలా ఈ చట్టం రూపొందింది.

క్రిమినల్ లా (సవరణ) చట్టం–2013, (నిర్భయ) ప్రకారం మరిన్ని నేరాలు ఇండియన్ పీనల్ కోడ్‌లోకి చేర్చటం జరిగింది.

2[326A. Voluntarily causing grievous hurt by use of acid, etc.Whoever causes permanent or partial damage or deformity to, or burns or maims or disfigures or disables, any part or parts of the body of a person or causes grievous hurt by throwing acid on or by administering acid to that person, or by using any other means with the intention of causing or with the knowledge that he is likely to cause such injury

“

**ఆమెను కాస్తంత**
**నిద్రపోనివ్వండి..**
**ఆమె నిద్ర లేచిన**
**తరవాత...**
**పర్వతాలనే**
**కదిలించగలుగుతుంది.**

***- నెపోలియన్***

”

or hurt, shall be punished with imprisonment of either description for a term which shall not be less than ten years but which may extend to imprisonment for life, and with fine:

Provided that such fine shall be just and reasonable to meet the medical expenses of the treatment of the victim:

Provided further that any fine imposed under this section shall be paid to the victim.

సెక్షన్ 326–ఎ: ఇది యాసిడ్ దాడిని నేరంగా గుర్తించి దానికి శిక్షను విధిస్తోంది. యాసిడ్ దాడికి పదేళ్లకు తక్కువ కాకుండా జైలు, నేర తీవ్రతను బట్టి జీవిత ఖైదు కూడా విధించవచ్చు. జరిమానా కూడా విధించవచ్చు. అంతే కాకుండా, బాధితురాలి వైద్య ఖర్చులను భరించాలని తీర్పు ఇచ్చే అవకాశం ఉంది.

326B. Voluntarily throwing or attempting to throw acid.Whoever throws or attempts to throw acid on any person or attempts to administer acid to any person, or attempts to use any other means, with the intention of causing permanent or partial damage or deformity or burns or maiming or disfigurement or disability or grievous hurt to that person, shall be punished with imprisonment of either description

సెక్షన్ 326–బి: ఈ సెక్షన్ యాసిడ్ దాడి ప్రయత్నాన్ని కూడా నేరంగా పరిగణిస్తుంది. ఈ నేరానికి ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాకుండా, గరిష్టంగా ఏడేళ్ల జైలు శిక్ష విధించవచ్చు. జరిమానా కూడా విధించవచ్చు. వీటితోపాటుగా, సెక్షన్ 354కు అదనంగా ఏ నుంచి డి వరకు పలు రకాల లైంగిక నేరాలను వివరించటం జరిగింది.



**ఎవరో ఏదో అన్నారని,**
**అనుకుంటున్నారని...**
**నీలో ఉన్న వెలుగును,**
**కాంతిని తగ్గించుకోకు.**
***- టైరా బాంక్స్***

# 7

# స్త్రీల మీద నేరాలు... ఐపీసీ ప్రకారం శిక్షలు

(f) whoever being on the management or staff of an educational institution or religious institution, commits sexual assault on a child in that institution; or

(g) whoever commits gang sexual assault on a child.

Explanation.—when a child is subjected to sexual assault by one or more persons of a group in furtherance of their common intention, each of such persons shall be deemed to have committed gang sexual assault within the meaning of this clause and each of such person shall be liable for that act in the same manner as if it were done by him alone; or

(h) whoever commits sexual assault on a child using deadly weapons, fire, heated substance or corrosive substance; or

7

(i) whoever commits sexual assault causing grievous hurt or causing bodily harm and injury or injury to the sexual organs of the child; or

(j) whoever commits sexual assault on a child, which—

(i) physically incapacitates the child or causes the child to become mentally ill as defined under clause (l) of section 2of the Mental Health Act, 1987 (14 of 1987) or causes impairment of any kind so as to render the child unable to perform regular tasks, temporarily or permanently; or

(ii) inflicts the child with Human Immunodeficiency Virus or any other life threatening disease or infection which may either temporarily or permanently impair the child by rendering him physically inca-pacitated, or mentally ill to perform regular tasks; or

(k) whoever, taking advantage of a child's mental or physical disability, com-mits sexual assault on the child; or

(l) whoever commits sexual assault on the child more than once or repeatedly; or

(m) whoever commits sexual assault on a child below twelve years; or

(n) whoever, being a relative of the child through blood or adoption or mar-



చిరునవ్వే
ఆడపిల్లలకు
బెస్ట్ మేకప్
- మారలిన్ మన్రో

riage or guardianship or in foster care, or having domestic relationship with a parent of the child, or who is living in the same or shared household with the child, commits sexual assault on such child; or

(o) whoever, being in the ownership or management or staff, of any institution providing services to the child, commits sexual assault on the child in such institution; or

(p) whoever, being in a position of trust or authority of a child, commits sexual assault on the child in an institution or home of the child or anywhere else; or

(q) whoever commits sexual assault on a child knowing the child is pregnant; or

(r) whoever commits sexual assault on a child and attempts to murder the child; or

(s) whoever commits sexual assault on a child in the course of communal or sectarian violence; or

(t) whoever commits sexual assault on a child and who has been previously convicted of having committed any offence under this Act or any sexual offence punishable under any other law for the time being in force; or

(u) whoever commits sexual assault on a child and makes the child to strip or parade naked in public, is said to commit aggravated sexual assault.

10. Punishment for aggravated sexual

assault.—Whoever, commits aggravated sexual assault shall be punished with imprisonment of either description for a term which shall not be less than five years but which may extend to seven years, and shall also be liable to fine.

## 5) సెక్సువల్ హెరాస్‌మెంట్ ఆఫ్ ద చైల్డ్ (సెక్షన్ 11)

E.—SEXUAL HARASSMENT AND PUNISHMENT THEREFOR

11. Sexual harassment.—A person is said to commit sexual harassment upon a child when such person with sexual intent,—

(i) utters any word or makes any sound, or makes any gesture or exhibits any object or part of body with the intention that such word or sound shall be heard, or such gesture or object or part of body shall be seen by the child; or

(ii) makes a child exhibit his body or any part of his body so as it is seen by such person or any other person; or

(iii) shows any object to a child in any form or media for pornographic purposes; or

(iv) repeatedly or constantly follows or watches or contacts a child either directly or through electronic, digital or any other means; or

(v) threatens to use, in any form of



**చిరునవ్వుల ప్రతి చిన్నారి మోములోనూ దైవం చేసిన సంతోషాల సంతకం ఉంటుంది.**

***- అమిత్ రే.***

media, a real or fabricated depiction through electronic, film or digital or any other mode, of any part of the body of the child or the involvement of the child in a sexual act; or

(vi) entices a child for pornographic purposes or gives gratification therefor.

8

Explanation.—Any question which involves "sexual intent" shall be a question of fact.

- పిల్లలకు వినిపించేలా బూతుమాటలు, తప్పుడు అర్థాలు, అశ్లీల భాష పిల్లలతో మాట్లాడటం; వారికి శరీరాంగాలను చూపించటం, జననాంగాలను, ఇతర ప్రైవేట్ పార్ట్‌లను తాకటం వంటివి సెక్సువల్ హెరాస్‌మెంట్ పరిధిలోకి వస్తాయి. ఆన్‌లైన్‌లో బూతు బొమ్మలు, గ్యాడ్జెట్లలో నీలి చిత్రాలు వంటివి పిల్లలకు చూపించటం కూడా సెక్సువల్ హెరాస్‌మెంట్ పరిధిలోకి వస్తుంది.

12. Punishment for sexual harassment.—Whoever, commits sexual harassment upon a child shall be punished with imprisonment of either description for a term which may extend to three years and shall also be liable to fine.

ఇటువంటి నేరాలకు మూడేళ్ళ వరకు జైలు, జరిమానాతో కూడిన శిక్ష విధించే అవకాశం పోక్సో చట్టం ద్వారా ఏర్పడింది.

## 6) యూజ్ ఆఫ్ ఛైల్డ్ ఫర్ పోర్నోగ్రఫిక్ పర్పసెస్ (సెక్షన్ 13)

పిల్లల్ని అశ్లీల చిత్రాల చిత్రీకరణలో... అది వ్యాపార ప్రకటనల్లో కానివ్వండి లేదా టీవీ ప్రోగ్రాముల్లో

కానివ్వండి, ఇంటర్‌నెట్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలలో ప్రసారమయ్యేలా కానివ్వండి... వారిని సెక్స్ పరమైన దృశ్యాల్లో నటింపజేయటం కానివ్వండి, వారి శరీరంలో ప్రైవేట్ పార్ట్‌లు చూపించటం కానివ్వండి... వీటన్నింటినీ ఈ సెక్షన్ తీవ్ర నేరంగా పరిగణిస్తోంది. ఇందుకు శిక్షలను కూడా 14,15 సెక్షన్లలో వివరించటం జరిగింది.

USING CHILD FOR PORNOGRAPHIC PURPOSES AND PUNISHMENT THEREFOR

13. Use of child for pornographic purposes.—Whoever, uses a child in any form of media (including programme or advertisement telecast by television channels or internet or any other electronic form or printed form, whether or not such programme or advertisement is intended for personal use or for distribution), for the purposes of sexual gratification, which includes—

(a) representation of the sexual organs of a child;

(b) usage of a child engaged in real or simulated sexual acts (with or without penetration);

(c) the indecent or obscene representation of a child, shall be guilty of the offence of using a child for pornographic purposes.

Explanation: For the purposes of this section, the expression "use a child" shall include involving a child through any medium like print, electronic, computer or any other technology for preparation, production, offering, transmitting, publishing, facil-



**నువ్వు ఎలా ఉన్నా...
నువ్వు ఎలా ఉన్నానని
నీకు నువ్వు
అనుకుంటున్నా...
నీ వ్యక్తిత్వాన్ని బట్టే నీకు
ప్రాధాన్యం దక్కుతుంది.**

***- ఎరియల్ వింటర్***

itation and distribution of the pornographic material.

14. Punishment for using child for pornographic purposes: (1) Whoever, uses a child or children for pornographic purposes shall be punished with imprisonment of either description which may extend to five years and shall also be liable to fine and in the event of second or subsequent conviction with imprisonment of either description for a term which may extend to seven years and also be liable to fine.

(2) If the person using the child for pornographic purposes commits an offence referred to in section 3, by directly participating in pornographic acts, he shall be punished with imprisonment of either description for a term which shall not be less than ten years but which may extend to imprisonment for life, and shall also be liable to fine.

(3) If the person using the child for pornographic purposes commits an offence referred to in section 5, by directly participating in pornographic acts, he shall be punished with rigorous imprisonment for life and shall also be liable to fine.

(4) If the person using the child for pornographic purposes commits an offence referred to in section 7, by directly participating in pornographic acts, he shall be punished with imprisonment of either description for a term which shall not be less than six years but which may extend

to eight years, and shall also be liable to fine.

(5) If the person using the child for pornographic purposes commits an offence referred to in section 9, by directly participating in pornographic acts, he shall be punished with imprisonment of either description for a term which shall not be less than eight years but which may extend to ten years, and shall also be liable to fine.

15. Punishment for storage of pornographic material involving child.—Any person, who stores, for commercial purposes any pornographic material in any form involving a child shall be punished with imprisonment of either description which may extend to three years or with fine or with both.



నాకూ ఒక స్వప్నం ఉంది...
ఈ ప్రపంచంలో ఏ పాపా,
ఏ బాబూ తమ నాన్న తమ
అమ్మను కొట్టడాన్ని
చూడడానికి వీల్లేదని...
ఆమె రోదనను వింటూ
భయంగా తన చెవులు
మూసుకోవడానికి వీల్లేని
ప్రపంచం ప్రతి ఇంటా
ఉండాలనేది నా స్వప్నం.

- మైనోనా వార్డ్

**ఉపాధి లేదా ఉద్యోగం చేస్తున్నవారికి వేధింపులు**

# 9

# మహిళల వేధింపుల్ని నిరోధించేందుకు పోష్ చట్టం

## లైంగిక వేధింపుల నిరోధక(పోష్) చట్టం 2013

- చట్టపరమైన సమానత్వం రాజ్యాంగం మనందరికీ ఇచ్చింది. రైట్ టూ ఈక్వాలిటీ– ఆర్టికల్ 14, 15 ప్రకారం, రైట్ టూ లైఫ్ అండ్ లివ్ విత్ హ్యూమన్ డిగ్నిటీ... ఆర్టికల్ 21 ప్రకారం దేశంలోని ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం ప్రకారం లభించాయి. ఈ హక్కులను అమలు చేయటంలో ఈ ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్‌మెంట్(పోష్) చట్టం కూడా మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. 2013లో వచ్చిన ఈ చట్టం గురించి ప్రతి ఒక్క మహిళకూ తెలియాలి.
- వర్క్ ప్లేసెస్‌లో హెరాస్‌మెంట్ ఎంత ఘోరంగా ఉందో గతంలో ''మీ–టూ'' ఉద్యమం ద్వారా బయటకు వచ్చింది. ఈ ఉద్యమం 2018లో ప్రారంభమయింది. ''నేను కూడా బాధితురాలినే'' అని ఇలా ప్రకటించినవారిలో సివిల్ సర్వెంట్లు కూడా ఉన్నారంటే... ఇక కిందిస్థాయిలో, ప్రైవేట్ రంగంలో, అనార్గనైజ్డ్ సెక్టర్‌లో వాతావరణం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

## లైంగిక వేధింపులంటే ఏమిటి?

- బాలికకు లేదా స్త్రీకి భౌతికంగా తాకటం, కౌగలించుకునేందుకు లేదా పట్టుకునేందుకు ప్రయత్నించటం, గిల్లటం వంటి చేష్టలు... మాటలతో సైగలతో ఈవ్ టీజింగ్ చేయటం లైంగిక వేధింపుల నిర్వచనంలోకి వస్తాయి.
- అలాగే, స్త్రీని లైంగికంగా తాకాలని, అనుభవించాలని ఉందని చెప్పటం, శృంగారపరమైన కోరికను నేరుగా లేదా పరోక్షంగా వ్యక్తం చేయటం కూడా లైంగిక వేధింపుల నిర్వచనంలోకే వస్తాయి.
- శృంగారపరమైన, అశ్లీల దృశ్యాలను చిత్రాలు, కార్టూన్లు, ఫార్వర్డులు, క్యాలెండర్లు, స్క్రీన్ సేవర్లు...



ఇలా ఏ రూపంలో అయినా... పుస్తకం, పేపర్, డిజిటల్, మొబైల్ ఫోన్, కంప్యూటర్... ఇలా ఏ డిస్ప్లే ద్వారా అయినా చూపటం వంటివన్నీ లైంగిక వేధింపుల పరిధిలోకి వస్తాయి.

- ఈవ్ టీజింగ్, అశ్లీల వ్యాఖ్యలు, పెడార్థాలూ ద్వంద్వార్థాల జోకులు ఇవన్నీ లైంగిక వేధింపుల పరిధిలోకే వస్తాయి.

## 2013 చట్టం ఎలా సహకరిస్తుంది?

ప్రతి ఒక్క కార్యాలయంలో మహిళలకు దన్నుగా నిలబడేందుకు వీలుగా ఐసీసీలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత, వాటిని సక్రమంగా నడిపించాల్సిన బాధ్యత వంటి అంశాలమీద ఈ చాప్టర్ ప్రాథమిక అవగాహన ఇస్తుంది.

- చేసే పనికి వేతనం లేదా జీతం ఉంటుంది. అది ప్రభుత్వ రంగమైనా, ప్రైవేటు రంగమైనా, ఆర్గనైజ్డ్ సెక్టర్ అని మనం పిలిచే సంఘటిత కార్మికులు పని చేసే ప్రదేశమైనా, ఎక్కువమంది సంఘటితం కావటానికి వీల్లేని వ్యవసాయం వంటి రంగాలైనా... ఎక్కడైనా, ఏ స్థాయిలో అయినా... మహిళలకు వేధింపులు ఉంటున్నాయి. ఇది వాస్తవం.

- అంటే ఒక పని చేస్తున్న, ఒక ఉద్యోగం చేస్తున్న మహిళ తన పని తాను చేసుకోవాలంటే తనను అనుక్షణం భౌతికంగా కాపాడుకోవటం మరో పనిగా మారింది. పని చేయనివ్వటానికి 'ఫేవర్లు' కావాలని; ఉద్యోగంలో తేలిక పని కావాలంటే 'ఫేవర్లు' కావాలని, ప్రమోషన్ల కోసం 'ఫేవర్లు' కావాలని; కొలీగ్స్‌తో 'సరదాగా' ఉండాలని... ఇలా రకరకాలుగా కార్యాలయాల్లో వేధింపులు పడగలు విప్పి ఉన్నాయి. లొంగినవారికి ఒక జీతం, లొంగనివారికి ఒక జీతం... అని ప్రైవేటు సంస్థల్లో జరుగుతున్న అరాచకాలు, అఘాయిత్యాలు కూడా అక్కడక్కడా బయటకు వస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఇదే పరిస్థితులు ఉన్నాయి. కొన్ని దేశాల్లో జెండర్ సమానత్వం బాగా తక్కువ. మరి కొన్ని దేశాల్లో తారతమ్యాలు తక్కువ. అసలు తారతమ్యమే లేని

> “ ఏదో కోల్పోయాం
> అన్న భావనతో కాదు...
> ఏదో సాధించాలన్న
> తపనతో బతకాలి! ”

సమాజాలు, దేశాలు అంటూ ఏవీ లేవు. మరి ఈ పరిస్థితుల్లో, దాదాపు 30 శాతం నిరక్షరాస్యత ఉన్న దేశంలో, భారత దేశంలో మహిళలకు... వారు ఆర్థికంగా బలపడేందుకు, సామాజికంగా ఎదగటానికి అనుకూల వాతావరణం కల్పించటం ఎంతైనా అవసరం.

- ఉద్యోగం లేదా ఉపాధికి వెళుతున్న మహిళ ఆమె ప్రయాణంలోగానీ, ఆమె పని ప్రదేశంలోగానీ ఎలాంటి దోపిడికి గురవుతోందన్న అంశంమీద మన దేశంలోని అత్యున్నత న్యాయస్థానాలు, అత్యున్నత చట్ట సభ దృష్టి సారించినమీదట ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్‌మెంట్ యాక్ట్(పోష్ యాక్ట్ 2013) అమలులోకి వచ్చింది.

## ఈ చట్టానికి ముందు ఏం జరిగింది? విశాఖ కేసు...

లైంగిక వేధింపుల్ని భారత అత్యున్నత న్యాయస్థానం 1997లో విస్తృత నిర్వచనం ఇచ్చింది. విశాఖ వర్సెస్ ద స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసులో ఈ తీర్పు ఇచ్చింది. మహిళలు ఎదుర్కొనే వేధింపులు ఎలా ఉంటాయో, నిత్యం వారి పరిస్థితుల ఎలా ఉన్నాయో న్యాయస్థానం నిర్మొహమాటంగా అందులో పొందుపరిచింది.

- రాజస్థాన్‌లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ, తన ఉద్యోగ ధర్మంగా బాల్య వివాహాలను ఆపే ప్రయత్నం చేసిన భన్వరీ దేవి అనే దళిత మహిళమీద స్థానికంగా ఉన్న అగ్రకులాలవారు సామూహిక లైంగిక దాడికి చేశారు. ఈ కేసులో పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకపోవటం ఒక ఘోరమైతే, ఆ తరవాత రాజస్థాన్ హైకోర్టు ఈ దుర్మార్గం మీద ఇచ్చిన తీర్పు మరింత ఘోరంగా ఉంది. అగ్రవర్ణాల పురుషులు దళిత మహిళల్ని ముట్టరు అంటూ భన్వరీదేవి మీద అత్యాచారానికి పాల్పడినవారికి కోర్టు విముక్తి కల్పించే ప్రయత్నం చేసింది.



**ఆడపిల్లలు, మహిళలు బాగా చదువుకునే దేశాలు బలంగా, సంపన్నంగా ఎదుగుతాయి.**

**- మిషెల్ ఒబామా**

- ఈ నేపథ్యంలో జైపూర్‌లో స్త్రీలతో పనిచేసే 'విశాఖ' అనే సంస్థ ఈ తీర్పుపై సుప్రీం కోర్టుకు వెళ్ళింది. విచారణ తరవాత, 1997లో సుప్రీం కోర్టు చారిత్రకమైన తీర్పు ఇచ్చింది. అందులో భాగంగానే ''విశాఖ గైడ్‌లైన్స్'' పేరుతో పనిచేసే చోట మహిళలెదుర్కొనే హింసను చాలా విపులంగా, వివరంగా నిర్వచించింది. భారత ప్రభుత్వం ఒక చట్టం చేసేవరకు అవే గైడ్‌లైన్స్ చట్టంగా చలామణి అవుతాయని స్పష్టం చేసింది. ఎట్టకేలకు, 2013 ఫిబ్రవరిలో పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులను నిరోధించే చట్టం అమలులోకి వచ్చింది.
- సంఘటిత, అసంఘటిత రంగాల్లో; ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో... ఎక్కడైనా, ఏ పని ప్రదేశంలో అయినా మహిళకు జెండర్ పరంగా వేధింపులు ఎదురైతే... వాటిని ఎదుర్కొనేందుకు వేధించిన వారిని శిక్షించేందుకు ఈ చట్టం వచ్చింది.

(n) "sexual harassment" includes

any one or more of the following unwelcome acts or behavior (whether directly or by implication) namely:

(i) physical contact and advances; or

(ii) a demand or request for sexual favours; or

(iii) making sexually coloured remarks; or

(iv) showing pornography; or

(v) any other unwelcome physical, verbal or non-verbal conduct of sexual nature;

(o) "workplace" includes

(i) any department, organisation, undertaking, establishment, enterprise, institution, office, branch or unit which is established, owned, controlled or wholly or substantially financed by funds provided directly or indirectly by the appropriate Government or the local authority or a Government company or

**"ప్రయాణానికి ఏ దారీ లేదని బాధపడవద్దు... ఒక్కోసారి మనకు మనంగా మన బాటను నిర్మించుకోక తప్పదు!"**

a corporation or a co-operative society;

(ii) any private sector organisation or a private venture, undertaking, enterprise, institution, establishment, society, trust, non-governmental organisation, unit or service provider carrying on commercial, professional, vocational, educational, entertainmental, industrial, health services or financial activities including production, supply, sale, distribution or service;

(iii) hospitals or nursing homes;

(iv) any sports institute, stadium, sports complex or competition or games venue, whether residential or not used for training, sports or other activities relating thereto;

(v) any place visited by the employee arising out of or during the course of employment including transportation by the employer for undertaking such journey;

(vi) a dwelling place or a house;

(p) "unorganised sector" in relation to a workplace means an enterprise owned by individuals or self-employed workers and engaged in the production or sale of goods or providing service of any kind whatsoever, and where the enterprise employs workers, the number of such workers is less than ten.

## లైంగిక వేధింపులను ఎలా ఎదుర్కోవాలి?

- వేధించినవారి చర్యలకు వారిని జవాబుదారీ చేయాలి. అతడు ఏం చేశాడన్నది అందరికీ తెలిసేలా చేయాలి. లైంగిక వేధింపులకు గురయినవారు దాచిపెట్టుకుంటే, దానివల్ల అలాంటి నేరాలకు పాల్పడే వ్యక్తికి మరింత ప్రోత్సాహం లభిస్తుంది. కాబట్టి అతడి స్వభావాన్ని,



**మిగతా విషయాలన్నీ
పక్కనపెట్టి...
మీ జీవితంలో మీరు
ఒక హీరోయిన్‌లా బతకండి,
ఒక బాధితురాలి
మాదిరిగా కాదు!**

**- నోరా ఎఫ్రాన్**

చేష్టల్ని బట్టబయలు చేయటం ద్వారానే అందరికీ మంచి జరుగుతుంది.

- వేధిస్తుంటే అభ్యంతరపెట్టటం ప్రతి ఒక్క స్త్రీ హక్కు. అది చట్టబద్ధమైన హక్కు కూడా.
- వేధింపులకు గురి చేసిన వ్యక్తి ఆ వెంటనే క్షమించమనో, తన ఉద్దేశం అది కాదనో చెప్పినంత మాత్రాన అతడి మాటలకు విలువ ఇవ్వకండి. బహిరంగంగా జరిగినది చెప్పటం వల్లే ఇలాంటి నేరాలను అడ్డుకోగలుగుతాం అని నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ స్పష్టంగా విజ్ఞప్తి చేస్తోంది.
- పని చేస్తున్న ప్రదేశాల్లో లైంగిక వేధింపులు ఉన్నట్టయితే... వెంటనే ఆ విషయాన్ని మీ కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లెయింట్స్ కమిటీ ఉంటే దానికి, లేదా పై అధికారుల దృష్టికి, లేదా ఫిర్యాదు రూపంలో పోలీసుల దృష్టికి, లేదా లైంగిక వేధింపుల నిరోధానికి పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల దృష్టికి తీసుకువెళ్ళండి. రాష్ట్ర మహిళా కమిషన్, ప్రత్యేకంగా మన రాష్ట్రంలో ఏర్పాటు చేసిన దిశ పోలీస్ స్టేషన్లు, వన్‌స్టాప్ సెంటర్లు... అన్నింటికీ మించి దిశ యాప్ ద్వారా కూడా ఇటువంటి నేరాలమీద ఫిర్యాదు చేయవచ్చు.

**“ఆడపిల్లంటే టెన్షన్స్ కాదు... ఆడపిల్లంటే టెన్ సన్స్‌తో సమానం.”**

## ఫిర్యాదులకు కమిటీలు

- పని చేసే చోట మహిళా ఉద్యోగికి, లేదా ఉపాధి పొందుతున్నవారికి జెండర్ పరంగా ఎలాంటి వేధింపులూ లేకుండా చూడాలన్నది ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. అటువంటి వాతావరణానికి భంగం కలిగినట్టయితే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది కూడా ఈ చట్టం స్పష్టంగా చెపుతోంది.
- ఈ చట్టం ప్రకారం ప్రతి పని ప్రదేశంలోను, ప్రతి సంస్థలోను కంప్లెయింట్ కమిటీలను ఏర్పాటు చేయాలి. కనీసం 10 మంది ఉద్యోగులు ఉన్న ప్రతి సంస్థలోనూ ఇంటర్నల్ కంప్లెయింట్స్ కమిటీ(ఐసీసీ) ఏర్పాటు చేయాలి. ఈ కమిటీకి ఒక సీనియర్ మహిళా ఉద్యోగి నేతృత్వం వహించాలి. ఆమెతోపాటు ఇద్దరు అక్కడే పని

చేసే ఉద్యోగులు ఉండాలి. వారిలో ఒకరు చట్టం, న్యాయం మీద అవగాహన కలిగిన సభ్యులు ఉండాలి. ఈ కమిటీకి వారి పరిధిలో పోష్ చట్టం ప్రకారం విచారించేందుకు, ఆధారాలను సేకరించే హక్కుంటుంది. ఒక సంస్థకు ఒకటి కంటే ఎక్కువ కార్యాలయాలు, లేదా బ్రాంచిలు ఉంటే ఆయా కార్యాలయాలు, బ్రాంచిల్లో కూడా ఐసీసీలు వేరుగా ఏర్పాటు కావాలి.

- 10 మందికి తక్కువగా పని చేసే సంస్థలకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లోకల్ కంప్లెయింట్ కమిటీల ఏర్పాటు జరగాలి. ఈ లోకల్ కంప్లెయింట్స్ కమిటీల్లో మహిళల సమస్యలమీద అవగాహన కలిగి, సేవా దృక్పథం ఉన్నవారిని ఛైర్మన్‌గా నియమిస్తారు. ఒక సభ్యురాలిగా మండలం లేదా జిల్లా స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగినిని సభ్యురాలిగా వేస్తారు. మరో సభ్యురాలిగా ఒక ఎన్జీవోకు చెందినవారికి నియమిస్తారు.

4. Constitution of Internal Complaints Committee. (1) Every employer of a workplace shall, by an order in writing, constitute a Committee to be known as the "Internal Complaints Committee": Provided that where the offices or administrative units of the workplace are located at different places or divisional or sub-divisional level, the Internal Committee shall be constituted at all administrative units or offices.

(2) The Internal Committees shall consist of the following members to be nominated by the employer, namely:

(a) a Presiding Officer who shall be a woman employed at a senior level at workplace from amongst the employees:

Provided that in case a senior level woman employee is not available, the Presiding Officer shall be nominated from



**నిజమైన అభివృద్ధిని మనమంతా ఈ ప్రపంచంలో చూడాలని భావిస్తుంటే... అందుకు సరైన మార్గం మహిళా సాధికారతే!**

*- డెస్మండ్ టుటూ*

other offices or administrative units of the workplace referred to in sub-section(1):

Provided further that in case the other offices or administrative units of the workplace do not have a senior level woman employee, the Presiding Officer shall be nominated from any other workplace of the same employer or other department or organisation;

(b) not less than two Members from amongst employees preferably committed to the cause of women or who have had experience in social work or have legal knowledge;

(c) one member from amongst non-governmental organisations or associations committed to the cause of women or a person familiar with the issues relating to sexual harassment:

Provided that at least one-half of the total Members so nominated shall be women.

(3) The Presiding Officer and every Member of the Internal Committee shall hold office for such period, not exceeding three years, from the date of their nomination as may be specified by the employer.

(4) The Member appointed from amongst the non-governmental organisations or associations shall be paid such fees or allowances for holding the proceedings of the Internal Committee, by the employer, as may be prescribed.

(5) Where the Presiding Officer or any Member of the Internal Committee,

(a) contravenes the provisions of section 16; or

(b) has been convicted for an offence or an inquiry into an offence under any law for the time being in force is pending against him; or

> “
>
> ఈ పుడమి మీద ఉన్న
> ప్రతి దేశంలోనూ
> విజయం సాధించటానికి
> కావాల్సిన విత్తనాలన్నీ
> అక్కడి మహిళలు,
> పిల్లల రూపంలోనే
> నిక్షిప్తమై ఉన్నాయి.
>
> *- జాయ్స్ బాండ్*
>
> ”

(c) he has been found quilty in any disciplinary proceedings or a disciplinary proceeding is pending against him; or

(d) has so abused his position as to render his continuance in office prejudicial to the public interest,

such Presiding Officer or Member, as the case may be, shall be removed from the Committee and the vacancy so created or any casual vacancy shall be filled by fresh nomination in accordance with the provisions of this section.

CONSTITUTION OF LOCAL COMPLAINTS COMMITTEE

5. Notification of District Officer.The appropriate Government may notify a District Magistrate or Additional District Magistrate or the Collector or Deputy Collector as a District Officer for every District to exercise powers or discharge functions under this Act.

6. Constitution and jurisdiction of 1[Local Committee].(1) Every District Officer shall constitute in the district concerned, a committee to be known as the "1[Local Committee]" to receive complaints of

1. Subs. by Act 23 of 2016, s. 3 and the Second Schedule, for "Local Complaints Committee" (w.e.f. 6-5-2016). 7

sexual harassment from establishments where the 1[Internal Committee] has not been constituted due to having less than ten workers or if the complaint is against the employer himself.

(2) The District Officer shall designate one nodal officer in every block, taluka and tehsil in rural or tribal area and ward or municipality in the urban area, to receive complaints and forward the same to the



ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఇచ్చే
చదువుల వల్ల,
మన ఆడపిల్లలకు,
మన మహిళలకు
మరింత సాధికారిత
లభిస్తుంది.

- సుధా మూర్తి

సమాజంలో
సగం ఉన్న మహిళలు...
మిగతా సగం
సమాజానికి కూడా
జన్మనిస్తారు.

*- ఇబన్ కయీం అల్ జాజియా*

concerned 2[Local Committee] within a period of seven days.

(3) The jurisdiction of the 2[Local Committee] shall extend to the areas of the district where it is constituted.

7. Composition, tenure and other terms and conditions of 2[Local Committee].(1) The 2[Local Committee] shall consist of the following members to be nominated by the District Officer, namely:

(a) a Chairperson to be nominated from amongst the eminent women in the field of social work and committed to the cause of women;

(b) one Member to be nominated from amongst the women working in block, taluka or tehsil or ward or municipality in the district;

(c) two Members, of whom at least one shall be a woman, to be nominated from amongst such non-governmental organisations or associations committed to the cause of women or a person familiar with the issues relating to sexual harassment, which may be prescribed:

Provided that at least one of the nominees should, preferably, have a background in law or legal knowledge:

Provided further that at least one of the nominees shall be a woman belonging to the Scheduled Castes or the Scheduled Tribes or the Other Backward Classes or minority community notified by the Central Government, from time to time;

(d) the concerned officer dealing with the social welfare or women and child development in the district, shall be a member ex officio.

(2) The Chairperson and every Member of the Local Committee shall hold office for such period, not exceeding three years, form the date of their appointment as may

be specified by the District Officer.

(3) Where the Chairperson or any Member of the 2[Local Committee]

(a) contravenes the provisions of section 16; or

(b) has been convicted for an offence or an inquiry into an offence under any law for the time being in force is pending against him; or

(c) has been found guilty in any disciplinary proceedings or a disciplinary proceeding is pending against him; or

(d) has so abused his position as to render his continuance in office prejudicial to the public interest,

such Chairperson or Member, as the case may be, shall be removed from the Committee and the vacancy so created or any casual vacancy shall be filled by fresh nomination in accordance with the provisions of this section.

(4) The Chairperson or Members of the Local Committee other than the Members nominated under clauses (b) and (d) of sub-section (1) shall be entitled to such fees or allowances for holding the proceedings of the Local Committee as may be prescribed.



**ఆడవారు తమను చూసి నవ్వుతారేమోనని మగవారు భయపడుతుంటారు... కానీ, ఆడవారు మాత్రం మగవారిని చూసి తమను బతకనిస్తారా? లేదా? అని భయపడుతుంటారు.**

**- మార్గరెట్ ఎట్ఉడ్**

- ఇంటర్నల్ కంప్లెయింట్ కమిటీలకుగానీ, లోకల్ కంప్లెయింట్ కమిటీలకుగానీ సంఘటన జరిగిన మూడు నెలల్లోగా రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలి.
- కమిటీ విచారణ జరిపిన తరవాత, సంఘటన తీవ్రతను బట్టి ఆ ఉద్యోగినికి పరిహారం ఇప్పించటమా? లేక పాల్పడిన వ్యక్తిని బదిలీ చేయటమా? ఉద్యోగం నుంచి తొలగించటమా? లేక మరింత తీవ్ర నేరం అనుకుంటే చట్టపరంగా ముందుకు వెళ్ళటమా అన్నది నిర్ణయిస్తుంది.
- ఈ కమిటీ ఏర్పాటులో ఉద్దేశమే బాధిత మహిళకు

సంపూర్ణమైన భద్రత, రక్షణ, భరోసా కల్పించటం. అటువంటి బలమైన సంకేతాన్ని మిగతా ఉద్యోగులందరికీ పంపించటం. వేధింపులకు తీవ్ర మూల్యం ఉంటుందని మగవారికి సంకేతాలు పంపటం. పని చేసే చోట ఎలాంటి వేధింపులూ ఉండవన్న భరోసా మహిళా ఉద్యోగులకు ఇవ్వటం.

- ఒకవేళ ఇంటర్నల్ కంప్లెయింట్ కమిటీలు వేయకుండా ఏ సంస్థ లేదా ఏ కార్యాలయం అయినా ఈ చట్టాన్ని అమలు చేయనట్టయితే, అటువంటి పరిస్థితుల్లో లోకల్ కంప్లెయింట్ కమిటీలకు ఫిర్యాదు చేయవచ్చు. ఇంటర్నల్ కంప్లెయింట్స్ కమిటీ ఉన్నా ఆ కమిటీ తమకు న్యాయం చేయటంలేదని ఉద్యోగిని భావించిన పక్షంలో కూడా లోకల్ కంప్లెయింట్ కమిటీలకు ఫిర్యాదు చేయవచ్చు. ఈ విషయంలో మహిళా కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేయవచ్చు.
- యాజమాన్యాలు ఈ చట్టం గురించి అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలి. విధి నిర్వహణలో స్త్రీలను వేధించటం, వారిపట్ల వివక్షతో ప్రవర్తించటం వంటివి జరిగితే శాఖాపరమైన తీవ్ర క్రమశిక్షణా చర్యలుంటాయన్న సంకేతం గట్టిగా పంపాలి.

## కమిటీల వల్ల ప్రయోజనాలు

1) ఇవి ఇంటర్నల్ కంప్లెయింట్ కమిటీలు మాత్రమే కాదు... ఇవి మహిళా ఉద్యోగినులకు ఇంటర్నల్ కాన్ఫిడెన్స్ ఇచ్చే కమిటీలుగా మారాలి.

2) ఐసీసీల గురించి ప్రతి ఒక్క ఉద్యోగినికీ తెలియాలి. ఎందుకంటే మహిళలను వారు పనిచేసే ప్రదేశాల్లో, సంస్థల్లో వేధించటం అన్నది ఎక్కడైనా జరగవచ్చు. కాబట్టి, నగరం– పట్టణం– గ్రామం పెద్ద ఆఫీస్ చిన్న ఆఫీస్ అనే తేడా లేకుండా హెరాస్‌మెంట్‌ను అడ్డుకునేలా ఐసీసీలు ఉండాలి.

3) ఈ కమిటీలు పూర్తి స్థాయిలో పని చేయటం ప్రారంభిస్తే, ప్రైవేటు, ప్రభుత్వ రంగాల్లో సురక్షితంగా

పని చేయవచ్చన్న అభిప్రాయం బలపడి, మరింతగా మహిళలు ఉద్యోగ, ఉపాధి రంగాల్లోకి రావటానికి సానుకూల వాతావరణం ఏర్పడుతుంది.

4) వర్క్ ప్లేస్... అంటే తాను పని చేస్తున్న ప్రదేశంలో స్త్రీ కాబట్టి, తనను సెక్సువల్‌గా టార్గెట్ చేస్తున్నారన్న అభిప్రాయం లేనట్టయితే వర్క్ ఎఫీషియన్సీ పెరుగుతుంది. ''వేర్ ద మైండ్ ఈజ్ వితౌట్ ఫియర్''... ఎలాంటి భయాలూ లేకుండా తమ పనిమీద మహిళలు శ్రద్ధ పెట్టే వాతావరణం, అవకాశం ప్రతి ఒక్క ఆఫీసులోనూ ఉండాలి.

5) వర్క్ ప్లేస్ హెరాస్‌మెంట్‌ను నిరోధించే చట్టం గురించి తెలియకపోతే, హక్కులూ తెలియవు. రక్షణ పొందే అవకాశం కూడా ఉండదు.

6) ఒక విక్టిమ్ గనక తన సమస్యను దాస్తే.... సమస్య ఎదుర్కొనే బాధితురాలు మౌనంగా భరిస్తే... నేరం చేసేవాడికి ధైర్యం వస్తుంది. మరిన్ని నేరాలు చేయటానికి రెడీ అవుతాడు. ఇలాంటి పరిస్థితి వల్లే, చట్టం ఉన్నా ప్రయోజనం లేదనే అభిప్రాయాలు వినిపిస్తుంటాయి.

7) ఇక్కడే మరో విషయాన్ని చెప్పాలి... సమస్య ఎదుర్కొన్న లేదా ఎదుర్కొంటున్న మహిళ ఒక విక్టిమ్. అయితే, ఆమె ఆ సమస్యకు సంబంధించి మాత్రమే విక్టిమ్ తప్ప, సమస్యను చెప్పుకోవటం వల్ల మరింత విక్టిమ్‌గా మారిందనే పరిస్థితి రాకూడదు. ఐసీసీలు ఈ విషయంలో ప్రత్యేకంగా దృష్టిపెట్టాలి.

**కూలీలకు, ఫ్యాక్టరీల్లో పనిచేసే మహిళలకు కూడా ఈ చట్టం వర్తిస్తుంది. వాకు కూడా లోకల్ కంప్లెయింట్ కమిటీలకు ఫిర్యాదు చేయవచ్చు.**

- చదువుకోని ఆడపిల్లలు, కొద్ది చదువుతో మానేసి దుకాణాల్లో, ఫ్యాక్టరీల్లో పని చేస్తున్నవారు, మహిళా కూలీలుగా పని చేస్తున్న మహిళలకు వారి పని ప్రదేశాల్లో ఎదురయ్యే వేధింపులు నుంచి రక్షణ



**ప్రపంచంలో ప్రతిఒక్కరూ అంగీకరించాల్సిన వాస్తవం ఒకటుంది... దేశాలు కానివ్వండి... సంస్కృతులు కానివ్వండి, భిన్న బృందాలు కానివ్వండి... అందరం అంగీకరించాల్సిన సత్యం, తీసుకోవాల్సిన నిర్ణయం ఒక్కటే - మహిళల మీద ఎలాంటి హింసనైనా ఉపేక్షించం, క్షమించం అన్నదే మనమంతా తీసుకోవాల్సిన నిర్ణయం.**

**- బాన్‌కీ మూన్**

పొందేందుకు ఉన్న చట్టపరమైన ఏర్పాట్లు....

- భారతదేశంలో నిరక్షరాస్య, పేద బాలికలు, మహిళలు కుటుంబ పోషణ నిమిత్తం కూలీ పనులు చేసుకోవడం సర్వసాధారణం. వీరు ప్రధానంగా అసంఘటిత రంగంలో ఉపాధి పొందుతున్నారు.
- ఇలాంటి బాలికలు, మహిళలు పని ప్రదేశాల్లో లైంగికపరంగా వేధింపులు, ఆర్థిక దోపిడీ ఎదుర్కోవడం రివాజైపోయింది. ప్రపంచమంతటా సంఘటిత రంగంలోకన్నా అసంఘటిత రంగంలో పనిచేసే వారే ఎక్కువ.
- మొత్తం ప్రపంచ కార్మిక బలగంలో 61 శాతం, అంటే దాదాపు 200 కోట్లమంది అసంఘటిత రంగంలోనే పనిచేస్తున్నారని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) తెలిపింది.
- 2020లో భారతదేశంలో మొత్తం పనిచేసే మహిళల్లో 95 శాతంమంది అసంఘటిత రంగంలోనే ఉన్నారని ప్రపంచ బ్యాంకు గణాంకాలు తెలుపుతున్నాయి.
- దీన్ని బట్టి మొత్తం ఆర్థిక వ్యవస్థలో అసంఘటిత రంగ వాటాయే ఎక్కువని తేలుతోంది. వ్యవసాయ కూలీలు, ఇంటిలో పని మనుషులు, భవన నిర్మాణ కార్మికులు, వీధి వర్తకులు, చెత్తలో ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను ఏరుకునేవారు... ఇలా అనేక పనుల్ని ఒక సంస్థలో ఉద్యోగం అన్నది లేకుండా పని చేసేవారంతా అసంఘటిత రంగం కిందకు వస్తారు. పట్టణాల్లో కన్నా గ్రామాల్లోనే అసంఘటిత మహిళా కూలీలు ఎక్కువ. తమకు జరుగుతున్న అన్యాయాలపై ఈ నిరక్షరాస్య మహిళలు, బాలికలు నోరు మెదిపే సందర్భాలు చాలా తక్కువ.
- పని చేస్తున్నచోట మహిళలకు ఎదురవుతున్న వేధింపులపై జాతీయ బార్ అసోసియేషన్ 2017లో సర్వే జరిపింది. ఈ సర్వే కోసం మొత్తం 6,000 మంది మహిళలను ఇంటర్వ్యూ చేశారు. పనిచేసే చోట మహిళా కూలీలు నిత్యం అసభ్య వ్యాఖ్యలను ఎదుర్కోవలసి వస్తున్నా తల వంచుకుపోవలసి

వస్తోందని సర్వే నిర్ధారించింది.

- పొలాల్లో కూలీలు, ఇళ్లలో పనిమనుషులు లైంగిక వేధింపులను, దౌర్జన్యాన్నీ భరించాల్సి వస్తోంది.
- వ్యవసాయం తరవాత మహిళలను అత్యధికంగా నియోగించే రంగం జౌళి పరిశ్రమ. అక్కడ కూడా అసభ్య వ్యాఖ్యలను, అసభ్యంగా తాకడం వంటి చేష్టలను, కోరిక తీర్చాలంటూ ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నామని మహిళా సిబ్బంది చెప్పారు. పురుష మేనేజర్లు తమను వెంటబడి వేధించడం, లైంగిక జీవితంపై గుచ్చిగుచ్చి ప్రశ్నించడం పరిపాటి అయిందని తెలిపారు. వారికి లొంగకపోతే జీతం పెంచకుండా పని భారం పెంచేయడం, సెలవులు ఇవ్వకుండా ఇబ్బందిపెట్టడం ఆనవాయితీ అయింది.
- ఇదంతా మానవ హక్కులకు, రాజ్యాంగానికి, చట్టానికి మాయని మచ్చ. ఈ దుర్మార్గం వల్ల భౌతికంగా, మానసికంగా మహిళలు హింసను భరించాల్సి వస్తోంది. ఇది వారి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.

## పేదరికం సృష్టిస్తున్న సమస్యలు...

పేద కుటుంబాలు పనుల కోసం పల్లెల నుంచి పట్నాలకు వలసవెళ్లడం భారతదేశంలో ఏటా జరిగే వ్యవహారమే. ఈ కుటుంబాలకు చెందిన నిరక్షరాస్య బాలికలు, మహిళలు ఇంటి పని మనుషులుగా, నిర్మాణ రంగ కూలీలుగా పనుల్లో కుదురుకొంటారు. పేదరికం వల్ల వీరు బాల్యంలో పాఠశాలకు వెళ్లి చదువుకోలేరు. కుటుంబానికి ఆర్థికంగా చేయూత ఇవ్వడానికి చిన్న వయసు నుంచే పని చేయవలసి వస్తోంది. వారంలో ఆరు రోజులు, రోజుకు కనీసం 12 గంటలు బండ చాకిరీ చేసినా ఈ నిరక్షరాస్య మహిళా కూలీలకు చెల్లిస్తున్న వేతనాలు పురుషుల కన్నా కనీసం 30 శాతం తక్కువ ఉంటాయని జాతీయ స్థాయి అంచనాలు తెలుపుతున్నాయి.

# 10

# సైబర్ క్రైమ్ నేరాలు - నిరోధానికి చట్టబద్ధ ఏర్పాట్లు

- ఈ తరం పిల్లలుగా, రాబోయే తరం మహిళలుగా ఎదగటానికి మహిళల్లో ప్రతి ఒక్కరికీ లిటరసీతోపాటు... సైబర్ లిటరసీ కూడా కావాలి. అక్షరాలు, చదువు ఎంత ముఖ్యమో... సైబర్ లిటరసీ కూడా అంతే ముఖ్యం.
- ఇంటర్‌నెట్, స్మార్ట్ ఫోన్, అందులో రకరకాల యాప్స్, డెబిట్-క్రెడిట్ కార్డులు, ఆన్‌లైన్ బ్యాంకింగ్... ఇవన్నీ మనకు ఎన్ని సదుపాయాలు తీసుకువచ్చాయో, అంతకు మించి ప్రమాదాలను కూడా మోసుకువస్తున్నాయి. ఇలాంటి ప్రమాదాలనే సైబర్ క్రైమ్ అంటున్నాం.
- ఈ సైబర్ క్రైంలో నేరగాడు ఎవరో తెలియదు. ఏ ప్రాంతంలో ఉన్నాడో, ఏ దేశంలో ఉన్నాడో తెలియదు. తెలిసినవాడు కూడా సైబర్ నేరానికి పాల్పడే అవకాశాలుంటాయి. నేరుగా కనిపించకుండా, ఇంటర్‌నెట్ ద్వారా కనిపించేదే సైబర్ ప్రపంచం. అక్కడ జరిగే నేరమే సైబర్ నేరం.
- ఇలాంటి సైబర్ క్రైమ్‌లో ప్రధానంగా రెండు రకాల నేరాలు సవాళ్ళు విసురుతున్నాయి. 1) ఆర్థిక నేరాలు 2) బాలికలు-మహిళలమీద జెండర్‌పరంగా జరుగుతున్న నేరాలు, వేధింపులు, బెదిరింపులు.
- టెక్నాలజీలో వచ్చిన మార్పులకు దూరంగా, ఎలాంటి ఫోన్, క్రెడిట్-డెబిట్ కార్డులు లేకుండా, ఇంటర్‌నెట్ లేకుండా, సోషల్ మీడియాకు దూరంగా, ఆన్‌లైన్ గేమ్స్ ఆడకుండా... బతకటం; ఈ తరానికి, వచ్చే తరానికి దాదాపు అసాధ్యం.
- మరి ఇంటర్‌నెట్‌తో, కొత్త టెక్నాలజీతో వచ్చే సమస్యల్ని, సవాళ్ళని, మోసాల్ని ఎలా అధిగమించాలి? వాటిని ఎలా ఎదుర్కోవాలి? సైబర్ దాడులనుంచి, సైబర్ నేరగాళ్ళనుంచి రక్షణ పొందటం ఎలా? మీ కంప్యూటర్లను, మీ మొబైల్స్‌ను, తద్వారా మిమ్మల్ని మీరు సురక్షితంగా ఉంచుకోవటం ఎలా? ఆన్‌లైన్ బిహేవియర్ ఎలా ఉండాలి? సైబర్ ప్రపంచంలో లేనిపోని తలనొప్పులు రాకుండా

చూసుకోవటం ఎలా... వస్తే ఎదుర్కోవటం ఎలా అన్నది ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

- ఇవి ఈ తరం పిల్లలు, పిల్లలతోపాటు వారి తల్లిదండ్రులు కూడా... ప్రతి ఇంటా, ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అంశాలు.

## అవగాహన అందరి బాధ్యత...

'కంప్యూటర్ లేదా కమ్యూనికేషన్ పరికరం లేదా కంప్యూటర్ నెట్‌వర్క్ ఉపయోగించి నేరం చేయడాన్ని సైబర్ క్రైమ్‌గా పేర్కొంటున్నారు. సైబర్ స్టాకింగ్, సెక్స్‌టార్షన్, సైబర్ హ్యాకింగ్, సైబర్ బెదిరింపులు, అసభ్యకరమైన, అశ్లీల కంటెంట్‌తో మెసేజిలు... బ్లాక్‌మెయిల్ ద్వారా బ్యాంక్ అకౌంట్లు, పేమెంట్ యాప్‌ల ద్వారా డబ్బు కాజేసే వ్యవహారాలు, నేరుగా ఫోన్లను హ్యాక్ చేసి వ్యక్తిగత డేటాను దొంగిలించటం, ఇవన్నీ ఆడపిల్లలు, మహిళలమీద సైబర్ నేరాల్లో భాగమే.

ఐటీ చట్టంలో సెక్షన్ 65 కంప్యూటర్ సంబంధిత నేరాలను వివరిస్తుంది. ఇందులో సెక్షన్ ఏ నుంచి ఎఫ్ వరకు వివిధ సైబర్ నేరాలను వివరించాయి.

ఐటీ చట్టంలోని సెక్షన్ 67, 67-ఎ, 67-బి ఏం

చెపుతున్నాయో చూద్దాం...

చట్టంలోని 67-ఎ. అశ్లీలతను ఎలక్ట్రానిక్ రూపంలో ప్రచురించినా లేదా ప్రసారం చేసినా ఈ సెక్షన్ దాన్ని నేరంగా పేర్కొంటుంది. అశ్లీలత లేదా అసభ్యకరమైన చర్య లేదా ప్రవర్తనను కలిగి ఉన్న ఏదైనా మెటీరియల్‌ను ఎలక్ట్రానిక్ రూపంలో ప్రచురించినా... లేదా ప్రసారం చేసినా... లేదా ప్రచురించడానికి లేదా ప్రసారం చేయడానికి కారణమైన ఎవరైనా ఈ సెక్షన్ ప్రకారం శిక్షార్హులు. మొదటి నేరానికి మూడేళ్ళు, అదే వ్యక్తి మరోసారి ఇలాంటి నేరం చేస్తే అయిదేళ్ళు జైలు శిక్ష విధించటానికి ఈ చట్టం వీలు కల్పిస్తోంది. మొదటి నేరంలో జరిమానా రూ.5 లక్షల వరకు విధించే అవకాశం ఉంటే, అదే నేరం మరోసారి చేస్తే పది లక్షల రూపాయల వరకు జరిమానా ఉంటుంది.

67. Punishment for publishing or transmitting obscene material in electronic form.Whoever publishes or transmits or causes to be published or transmitted in the electronic form, any material which is lascivious or appeals to the prurient interest or if its effect is such as to tend to deprave and corrupt persons who are likely, having regard to all relevant circumstances, to read, see or hear the matter contained or embodied in it, shall be punished on first conviction with imprisonment of either description for a term which may extend to three years and with fine which may extend to five lakh rupees and in the event of second or subsequent conviction with imprisonment of either description for a term which may extend to five years and also with fine which may extend to ten lakh rupees.

67ఏ– అశ్లీలాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో మొబైల్స్ కానివ్వండి... కంప్యూటర్, ల్యాప్‌టాప్, ట్యాబ్ తదితర గ్యాడ్జెట్స్ ద్వారా ప్రచురించడం లేదా ప్రసారం చేయడం లేదా అందుకు కారణం కావటం జరిగితే అది నేరం అని ఈ సెక్షన్ చెపుతోంది. మొదటి సారి చేసే ఈ నేరానికి మూడేళ్ల జైలు, అయిదు లక్షలు జరిమానా; రెండోసారి ఈ నేరం చేస్తే అయిదేళ్లు జైలు, రూ.10 లక్షల జరిమానా విధిస్తారు.

67A. Punishment for publishing or transmitting of material containing sexually explicit act, etc., in electronic form.Whoever publishes or transmits or causes to be published or transmitted in the electronic form any material which contains sexually explicit act or conduct shall be punished on first conviction with imprisonment of either description for a term which may extend to five years and with fine which may extend to ten lakh rupees and in the event of second or subsequent conviction with imprisonment of either description for a term which may extend to seven years and also with fine which may extend to ten lakh rupees.

67బి–చిన్న పిల్లలు, మైనర్లను అశ్లీలంగా చిత్రీకరించి ఆ చిత్రాల్ని, దృశ్యాల్ని ప్రసారం చేయటాన్ని, షేర్ చేయటాన్ని ఈ సెక్షన్ తీవ్ర నేరంగా పరిగణిస్తోంది. ఇందుకు సంబంధించి 67–బి వివరణ ఇచ్చింది.

67B. Punishment for publishing or transmitting of material depicting children in sexually explicit act, etc., in electronic

form.Whoever,

(a) publishes or transmits or causes to be published or transmitted material in any electronic form which depicts children engaged in sexually explicit act or conduct; or

(b) creates text or digital images, collects, seeks, browses, downloads, advertises, promotes, exchanges or distributes material in any electronic form depicting children in obscene or indecent or sexually explicit manner; or

(c) cultivates, entices or induces children to online relationship with one or more children for and on sexually explicit act or in a manner that may offend a reasonable adult on the computer resource; or

(d) facilitates abusing children online, or

(e) records in any electronic form own abuse or that of others pertaining to sexually explicit act with children,

shall be punished on first conviction with imprisonment of either description for a term which may extend to five years and with fine which may extend to ten lakh rupees and in the event of second or subsequent conviction with imprisonment of either description for a term which may extend to seven years and also with fine which may extend to ten lakh rupees:

Provided that provisions of section 67, section 67A and this section does not

extend to any book, pamphlet, paper, writing, drawing, painting representation or figure in electronic form

(i) the publication of which is proved to be justified as being for the public good on the ground that such book, pamphlet, paper, writing, drawing, painting representation or figure is the interest of science, literature, art or learning or other objects of general concern; or

(ii) which is kept or used for bona fide heritage or religious purposes.

ExplanationFor the purposes of this section,

# 11

# వివాహం... హక్కులు, వరకట్నం, సంబంధిత నేరాలు

## వరకట్న నిరోధక చట్టం 1961

ఈ చట్టం ప్రకారం వరకట్నం ఇవ్వటం, తీసుకోవటం కూడా నేరాలే. ఇందుకు కనీసం అయిదేళ్ళ జైలు, దీనితోపాటు జరిమానా కూడా విధించవచ్చు. వరకట్నం ఇంత ఇస్తాం అని చేసుకున్న ఏ ఎగ్రిమెంటూ చెల్లుబాటు కాదు. ఇందుకు సంబంధించి వరకట్న నిషేధ చట్టం సెక్షన్ 3 ఏం చెపుతోందో చూద్దాం...

**3. Penalty for giving or taking dowry.**

5[(1)] If any person, after the commencement of this Act, gives or takes or abets the giving or taking of dowry, he shall be punishable 6[with imprisonment for a term which shall not be less than 7[five years, and with fine which shall not be less than fifteen thousand rupees or the amount of the value of such dowry, whichever is more]:

Provided that the Court may, for adequate and special reasons to be recorded in the judgment, impose a sentence of imprisonment for a term of less than 8[five years].]

9[(2) Nothing in sub-section (1) shall apply to, or in relation to,

(a) presents which are given at the time of a marriage to the bride (without any demand having been made in that behalf):

Provided that such presents are entered in a list maintained in accordance with the rules made under this Act;

(b) presents which are given at the time of a marriage to the bridegroom (without any demand having been made in that behalf):

Provided that such presents are entered in a list maintained in accordance with the rules made under this Act: Provided further that where such presents are made by or on



“

ఒక మహిళ ఎలాంటి దుస్తులు ధరించాలన్న పాఠాలు చెప్పే మగవాళ్లు నేర్చుకోవలసింది... ఒక మహిళను గౌరవంగా ఎలా చూడాలన్నది.

”

behalf of the bride or any person related to the bride, such presents are of a customary nature and the value thereof is not excessive having regard to the financial status of the person by whom, or on whose behalf, such presents are given.]

1[4. Penalty for demanding dowry.If any person demands, directly or indirectly, from the parents or other relatives or guardian of a bride or bridegroom, as the case may be, any dowry, he shall be punishable with imprisonment for a term which shall not be less than six months, but which may extend to two years and with fine which may extend to ten thousand rupees:

Provided that the Court may, for adequate and special reasons to be mentioned in the judgment, impose a sentence of imprisonment for a term of less than six months.]

## వరకట్న మరణం–

పెళ్ళి అయిన ఏడు సంవత్సరాల్లో స్త్రీ కాలిన గాయాల వల్లగానీ, ఇతరత్రా శరీరానికి అయిన గాయాల వల్ల కానీ అనుమానాస్పద స్థితిలో మరణించి, ఆమె మరణానికి ముందు ఆమె భర్త లేదా ఆమె తల్లిదండ్రులు, లేక ఆమె బంధువులు కట్నం గురించి ఆమెను తీవ్ర క్షోభకు గురిచేసినట్టయితే... అటువంటి నేపథ్యంలో మరణాన్ని వరకట్న మరణంగా పోలీసులు నమోదు చేస్తారు.

ఇటువంటి పరిస్థితులు ఉంటే దీన్ని ఐపీసీ 304–బి ప్రకారం నమోదు చేస్తారు. ఈ నేరం రుజువైతే దోషులకు ఏడు సంవత్సరాలకు తక్కువ కాకుండా... గరిష్టంగా యావజ్జీవ కారాగార శిక్షను కోర్టులు విధించవచ్చు.

304B. Dowry death.(1) Where the death of a woman is caused by any burns or bodily injury or occurs otherwise than under normal

circumstances within seven years of her marriage and it is shown that soon before her death she was subjected to cruelty or harassment by her husband or any relative of her husband for, or in connection with, any demand for dowry, such death shall be called "dowry death", and such husband or relative shall be deemed to have caused her death.

Explanation.For the purposes of this sub-section, "dowry" shall have the same meaning as in section 2 of the Dowry Prohibition Act, 1961 (28 of 1961).

(2) Whoever commits dowry death shall be punished with imprisonment for a term which shall not be less than seven years but which may extend to imprisonment for life.]

భర్త లేదా ఆమె బంధువుల వేధింపులను, హింసను నిరోధించేందుకు ఉద్దేశించిన ఐపీసీ సెక్షన్ 498-ఏ

ఐపీసీ సెక్షన్ 498-ఎ అన్నది ఇండియన్ పీనల్ కోడ్‌లో అతి ఎక్కువమందికి తెలిసిన, అత్యంత ఎక్కువగా చర్చకు వచ్చిన చట్టం. ఈ చట్టం ప్రధాన లక్ష్యం తన భర్త లేదా భర్త కుంబ సభ్యులు, బంధువుల వేధింపులకు, వారి క్రూరత్వానికి గురి కాకుండా, రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన చట్టం. ఈ చట్టం దుర్వినియోగం అవుతోందన్న అభిప్రాయం కూడా గట్టిగా ఉంది. దుర్వినియోగాన్ని నిరోధించే మార్గాలు అన్వేషించాలే తప్ప, ఈ సెక్షన్ ఎత్తివేయాలన్న వాదన సరికాదనే అభిప్రాయం కూడా గట్టిగానే మహిళా సంఘాల నుంచి వినిపిస్తోంది.

ఈ చట్టం ప్రకారం భర్త లేదా భర్త కుటుంబ సభ్యులు, బంధువులు... వీరిలో ఎవరైనా వివాహిత స్త్రీని క్రూరత్వానికి గురి చేసినట్లయితే, అది నేరం. ఈ నేరానికి మూడు సంవత్సరాల వరకు జైలు, ఈ శిక్షతోపాటు జరిమానా విధించే వీలుంది.

CRUELTY BY HUSBANDOR RELATIVESOF HUSBAND

“



**ఆడపిల్లల్ని చదివిస్తున్నాం అంటే దాని అర్థం... పేదరికాన్ని తగ్గిస్తున్నాం అని!**

***- కోఫీ అన్నన్***

”

“

**వేధింపులకు మహిళల ప్రవర్తనే కారణం అన్న భావనే దుర్మార్గం. ఈ వాదన చేసేవారు ఆలోచించాలి... తాను వేధింపులకు గురి కావాలని ఎవరైనా అనుకుంటారా? వాటిని ఆహ్వానిస్తూ ప్రవర్తిస్తారా? వేధింపుల్ని వెల్కం చెపుతూ ఏ మహిళ అయినా మాట్లాడతారా?**

”

498A. Husband or relative of husband of a woman subjecting her to cruelty.Whoever, being the husband or the relative of the husband of a woman, subjects such woman to cruelty shall be punished with imprisonment for a term which may extend to three years and shall also be liable to fine.

Explanation.For the purposes of this section, "cruelty" means

(a) anywilful conduct which is of such a nature as is likely to drive the woman to commit suicide or to cause grave injury or danger to life, limb or health (whether mental or physical) of the woman; or

(b) harassment of the woman where such harassment is with a view to coercing her or any person related to her to meet any unlawful demand for any property or valuable security or is on account of failure by her or any person related to her to meet such demand.]

## చట్టబద్ధ వివాహంగా నమ్మించటం:

వివాహానికి సంబంధించిన మరి కొన్ని అంశాలను కూడా చూద్దాం....

చట్టబద్ధంగా వివాహం చేసుకున్నానని నమ్మించి మోసపూరితంగా కాపురం చేయటాన్ని ఐపీసీ సెక్షన్ 493 నేరంగా పరిగణిస్తోంది. ఇందుకు పదేళ్ళ జైలుతోపాటు, జరిమానా కూడా విధించవచ్చు.

OFFENCES RELATINGTO MARRIAGE

493. Cohabitation caused by a man deceitfully inducing a belief of lawful marriage.Every man who by deceit causes any woman who is not lawfully married to him to believe that she is lawfully married to him and to cohabit or have sexual intercourse with

him in that belief, shall be punished with imprisonment of either description for a term which may extend to ten years, and shall also be liable to fine.

సెక్షన్ 494: భార్యగానీ, భర్తగానీ వివాహ బంధం ఉండగా, మరొకరిని వివాహం చేసుకోవటం నేరం అని ఈ సెక్షన్ చెపుతోంది. అయితే. చట్టబద్ధంగా చెల్లుబాటు కాని వివాహం చేసుకున్నవారికి, దంపతుల్లో ఒకరు ఏడేళ్ళుగా కనిపించకుండా పోయినట్టయితే అటువంటి వారికి ఈ నిబంధన వర్తించదు.

494. Marrying again during lifetime of husband or wife.Whoever, having a husband or wife living, marries in any case in which such marriage is void by reason of its taking place during the life of such husband or wife, shall be punished with imprisonment of either description for a term which may extend to seven years, and shall also be liable to fine.

Exception.This section does not extend to any person whose marriage with such husband or wife has been declared void by a Court of competent jurisdiction,

nor to any person who contracts a marriage during the life of a former husband or wife, if such husband or wife, at the time of the subsequent marriage, shall have been continually absent from such person for the space of seven years, and shall not have been heard of by such person as being alive within that time provided the person contracting such subsequent marriage shall, before such marriage takes place, inform the person with whom such marriage is contracted of the real state of facts so far as the same are within his or her knowledge.



**ఈ ప్రపంచంలో అతిపెద్ద అత్యంత ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘన ఏదంటే... మహిళలను హింసించడమే.**

**- ప్యాట్రిక్ స్టివార్ట్**

# 12

# సొంతింట్లో వేధింపులు

## సొంతింట నరకం చూస్తుంటే....

## డొమెస్టిక్ వయొలెన్స్ యాక్ట్- 2005

పుట్టిన ప్రతి జీవికీ బతకు పోరాటమే.

కానీ స్త్రీ తన జీవితంలో రెండు పోరాటాలు చేస్తుంది.

ఒక్కోసారి, ఒకటి రెండు కాదు... అనేక పోరాటాలు కూడా స్త్రీ జీవితంలో ఉంటాయి.

చదువు, సంపాదనతోపాటు నిరంతరం తనను తాను భౌతిక, శారీరక, మానసిక దాడుల నుంచి కాపాడుకునేందుకు పోరాడుతుంది. అనేక సందర్భాల్లో మౌనంగా భరిస్తుంది. ఇలా భరించాలని, సహించాలని ఏ చట్టంలో లేకపోయినా... ఇంటి కట్టుబాట్లు, సామాజిక వాతావరణం దృష్ట్యా పసి గుడ్డునుంచి ఊహ తెలుసుకుంటున్నది మొదలు, పసిపిల్లగా, బాలికగా, యుక్త వయస్కురాలిగా, వివాహమైన మహిళగా, కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో, చివరికి వృద్ధాప్యంలో కూడా నిరంతరం వివక్షకు గురవుతూ జీవితం సాగించాల్సిన పరిస్థితులు ఎక్కువ శాతం మహిళలకు ఉంటాయి. చదువుకున్నవారు, చదువుకోనివారు... డబ్బున్నవారు, డబ్బు లేనివారు కూడా ఈ వివక్షకు గురవుతూనే ఉన్నారు. చివరికి సీనియర్ ఐయేఎస్, ఐపీఎస్ అధికారులుగా ఉన్న మహిళలు కూడా. ఈ వివక్షకు కారణం కేవలం మగవారే అని చెప్పటం లేదు, ప్రధానంగా మగవారే అన్నది ఎంత నిజమో, చదువూ సంస్కారం ఉన్న మహిళల్లో కొద్దిమంది కూడా సాటి మహిళలపట్ల ప్రవర్తించే తీరు అనేక సందర్భాల్లో ప్రశ్నార్థకం కావటం అంతే నిజం. ఈ అన్ని అంశాలూ పరిగణనలోకి తీసుకున్నమీదటే డొమెస్టిక్ వయొలెన్స్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ వర్క్ ప్లేస్ హెరాస్‌మెంట్ యాక్ట్ వచ్చాయి. ఇందులో



డొమెస్టిక్ వయొలెన్స్ యాక్ట్‌కు దీన్ని గృహ హింస నిరోధక చట్టం అంటున్నారు.... దీన్ని సొంతింట వేధింపులు, హింసను నిరోధించే చట్టం అనటం మరింత సబబు. ఈ చట్టానికి సంబంధించిన ప్రధానాంశాలు ఇక్కడ చర్చించటం జరిగింది...

> **ఒక మహిళ సురక్షితంగా, ప్రశాంతంగా ఉండలేని చోటును ఇల్లు అనడానికి వీల్లేదు.**
> **- లైబీరియా మహిళలు**

## ఇంట్లో హింస అంటే ఏమిటి?

వివాహ బంధంలో, లేదా సహజీవనంలో మహిళ మీద భర్త లేదా భాగస్వామి, అతడి కుటుంబ సభ్యులు చేసే హింసను సొంతింటి హింసగా చెప్పవచ్చు. ఈ హింస భౌతికం, మానసికం, భావోద్వేగాలకు సంబంధించి కూడా అయి ఉండవచ్చు. అంటే నేరుగా మాటల ద్వారా, చేతల ద్వారా, పరోక్ష మార్గాల్లో వేధించటం ద్వారా, బెదిరించటం ద్వారా, కొట్టటం ద్వారా, కించపరచటం ద్వారా ఇంట్లో చేసే హింస అంతా సొంతింటి హింసకే వస్తుంది. వరకట్న హింస చట్టం కూడా సొంతింటివారి హింసలో భాగమే. అయితే ఈ చట్టం ఐపీసీ 498 ఏ లోని అంశాలకంటే విస్తృతమయినది. సొంత ఇంటిలో మహిళ ఎదుర్కొనే హింసను నిరోధించటానికి 2005లో చేసిన ఈ చట్టం 2006 నుంచి అమలులోకి వచ్చింది.

ఈ చట్టం మహిళల ఉద్యమాల ఫలితం.

- సొంతింట హింస(దీన్నే గృహ హింస అని కూడా అంటున్నారు) అంటే ఏమిటో ఈ చట్టంలో వివరంగా చెప్పారు.
- ఒక ఇంట్లో అమ్మగా, చెల్లిగా, భార్యగా, సహధర్మచారిణిగా, భర్తను కోల్పోయి అదే ఇంట్లో ఉన్న లేదా ఉంటున్న మహిళగా ఉన్నవారంతా ఇంట్లో హింస పరిధిలోకి వస్తారని చట్టం పేర్కొంది. వివాహం ద్వారా ఇంట్లోకి వచ్చినా, దత్తత ద్వారా ఇంట్లోకి వచ్చినా, సహచరిగా ఇంట్లోకి వచ్చినా ఆమెను మానసికంగాగానీ, శారీరకంగాగానీ హింసిస్తే అది డొమెస్టిక్ వయొలెన్స్ యాక్ట్ ప్రకారం నేరం.
- అయితే, భర్త తరఫున ఆడవాళ్ళుగానీ; మగవారుగానీ ఇలా తమ కుటుంబంలోకి వచ్చిన, నివాసం

ఉంటున్న ఈ స్త్రీలమీద హింసకు సంబంధించిన కేసులు పెట్టేందుకు మాత్రం ఈ చట్టం ప్రకారం ఎలాంటి అవకాశం లేదు.

- అయితే, అత్తగారిమీద కోడలు తన భర్త ద్వారా హింసకు పాల్పడుతుంటే మాత్రం అటువంటి హింస డొమెస్టిక్ వయొలెన్స్ చట్టం పరిధిలోకి వస్తుంది.

## ఈ చట్టం ప్రకారం ఎవరు ఫిర్యాదు చేయవచ్చు?

1) పైన చెప్పిన మహిళలు తమకు తాముగా ఈ కంప్లెయింట్ స్వయంగా ఫైల్ చేయవచ్చు.

2) పిల్లలు కూడా ఈ చట్టం ప్రకారం రిలీఫ్ పొందవచ్చు. తన పాప లేదా బాబు ఇంటి వేధింపులకు గురవుతున్న విషయం వారి తల్లి ఫిర్యాదు చేయవచ్చు. పిల్లల సంతకాలు తీసుకుని, వారిని కూడా సహ ఫిర్యాదు దార్లుగా చేర్చవచ్చు.

## ఎవరిమీద ఫిర్యాదు?

1) ఇంట్లో మహిళను మానసికంగా లేదా శారీరకంగా వేధిస్తున్న ఏ కుటుంబ సభ్యునిమీద అయినా ఫిర్యాదు చేయవచ్చు.

2) భర్త లేదా మగ సహచరుడి ఇంటి హింసకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేయవచ్చు.

3) భర్త లేదా మగ సహచరుడి కుటుంబ సభ్యులు, అతడి బంధువులు... వారు ఆడ అయినా, మగ అయినా... వేధిస్తుంటే అలాంటి వేధింపులు కూడా ఈ చట్టం పరిధిలోకి వస్తాయి.

## ఎవరికి ఫిర్యాదు చేయాలి?

పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అధికారికి, మహిళా సంరక్షణ అధికారులకు, మహిళలకు రక్షణగా స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తుంటే అలాంటి సంస్థలకు లేదా నాయ మూర్తికి నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. పోలీసులు లేదా ప్రభుత్వ వ్యవస్థలు, స్వచ్ఛంద సంస్థలు కూడా



**ఆడ అయినా, మగ అయినా... అందరినీ ఈ ప్రపంచంలోకి తీసుకువచ్చేది మహిళే. కాబట్టి మహిళల్ని అవమానించే హక్కు ఎవరికీ లేదు.**

***- అమారు షకూర్***

బాధితుల తరపున కోర్టులో కేసు ఫైల్ చేయవచ్చు.

దాడికి గురైన దేశం కోలుకోవడానికి దశాబ్దాలు పట్టినట్టే... దాడికి గురైన మహిళ కోలుకోవడానికి కూడా ఒక్కోసారి సంవత్సరాలు, దశాబ్దాలు పడుతుంది.

## ఫిర్యాదు తరవాత ఇల్లు వదిలి వెళ్ళాలా?

- ఇంట్లో హింస జరుగుతుంటే బయటకు వెళ్ళిపోయి బతకటం ఒక్కటే మార్గం అవుతుందా? అలా అవసరం లేదు... అదే ఇంట్లో ఒక భాగంలో ఆమె నివాసం ఉండవచ్చు అని ఈ చట్టం చెపుతోంది. అంటే భర్త లేదా ఆమె కుటుంబం దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి కాకుండా, ఒక హక్కుగా ఆమె ఇంట్లో ఉండవచ్చునని ఈ చట్టం చెపుతోంది.
- అంతే కాకుండా... ఒక మహిళ తన ఇంట్లోనుంచి గెంటివేయబడితే... ఆ మహిళ వెంటనే తన మెయింటెనెన్స్‌కు క్లెయిమ్ చేయవచ్చు అని కూడా ఈ చట్టం చెపుతోంది.
- ఇంట జరిగే హింసలో శిక్షార్హమైనవి ఏమిటో ఈ చట్టం వివరించింది.
- కొట్టటం, గాయపరచటం, ప్రాణ హాని కలిగించటం, అవయవాలకుగానీ, ఆరోగ్యానికి గానీ హాని కలిగించటం; మానసికంగాగానీ, శారీరకంగాగానీ హింసించటం... ఇవన్నీ ఇంట్లో జరిగే హింస పరిధిలోకే వస్తాయి.

## న్యాయస్థానం ఏం చేస్తుంది?

బాధితులకు ఉపశమనం కలిగించటం ఈ చట్టం ప్రధాన లక్ష్యం. ఇది ఒక సివిల్ చట్టం. అయితే, ఈ చట్టం అమలులో భాగంగా నేర న్యాయ వ్యవస్థ ప్రకారం శిక్షించేందుకు ఇందులో అవకాశం కల్పించారు. ఈ చట్టం అమలులో పోలీసుల పాత్ర పరిమితంగా ఉంటుంది. మెజిస్ట్రేట్ పాత్ర ప్రధానమైనది. భర్త లేదా భాగస్వామికి సంబంధించి జరిగిన తప్పును ఎత్తిచూపి సరిదిద్దుకోమని సూచించి, భార్య, పిల్లలు, తల్లి... వీరిలో ఎవరు బాధితులో వారిని సరిగ్గా చూసుకోమని ఆజ్ఞాపించుందుకు ఈ చట్టం అవకాశం కల్పిస్తోంది.

1) ఇంట్లో హింస వల్ల నష్టపోతున్న వ్యక్తి... హింసిస్తున్న వ్యక్తి లేదా వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని ఆర్డర్ చేయవచ్చు.

2) ఫిర్యాదు చేసిన మహిళను ఇంటినుంచి బయటకు గెంటే ఎలాంటి చర్యలకూ పాల్పడరాదని ఆర్డర్ ఇవ్వవచ్చు.

3) విచారణను బహిరంగంగా కాకుండా జరపాలని కోర్టు ఆదేశించే అవకాశం ఉంది.

4) ఆమెకు రక్షణ కల్పిస్తూ ఆర్డర్ జారీ చేయవచ్చు.

5) ఆమెకు, ఆమె పిల్లలకు జీవించేందుకు అవసరమైన మెయింటెనెన్స్ ఖర్చులు చెల్లించాలని ఆర్డర్ చేయవచ్చు.

6) ఆమె పొందిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని పరిహారాన్ని కూడా ఆర్డర్ చేయవచ్చు.

7) ఆమె పిల్లల సంరక్షణకు సంబంధించి తక్షణం తాత్కాలిక ఆదేశాలు ఇవ్వవచ్చు.

8) ఆమె మానసికంగా, శారీరకంగా అనుభవించిన హింసకు అంటే మెంటల్ టార్చర్‌కు, ఇమోషనల్ డిస్ట్రెస్‌కు గురి అయినట్టయితే దాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని నష్ట పరిహారాన్ని నిర్ణయించవచ్చు.

ఈ ఆర్డర్‌లో దేన్ని పురుషుడి తరపువారు ఉల్లంఘించినా అది మరింత నేరం.



**బాగా చదువుకోవాల్సిందే అని ఒక ఆడపిల్ల గట్టిగా నిర్ణయించుకుంటే... ఆమె ప్రగతిని ఎవరూ ఆపలేరు.**

**- ఫ్రీడా పింటో**

# 13

# ఏపీలో సరైన 'దిశ'గా అడుగులు

- జెండర్ పరంగా జరిగే నేరాలను, అది జరుగుతోంది అని తెలియజేసిన వెంటనే, నిమిషాల్లోనే నిరోధించే మెకానిజం పేరే దిశ. ఏపీ ముఖ్యమంత్రి శ్రీ జగనన్నగారి మానస పుత్రిక దిశ. ఎస్ఓఎస్ వెళ్ళిన అయిదు నుంచి 10 నిమిషాల్లోనే పోలీసులు చేరుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన అత్యాధునిక మెకానిజం పేరే దిశ.
- దిశ యాప్, దిశ బిల్లు, దిశ పోలీస్ స్టేషన్లు, ప్రత్యేక కోర్టులు, ప్రత్యేక ప్రాసెక్యూటర్లు, దిశలో భాగంగా క్రైమ్ సీన్ మేనేజ్‌మెంట్ వాహనాలు, దిశ పెట్రోలింగ్ వాహనాలు, సైబర్ కవచ్ డెస్కులు... ఇలా అనేక రకాలుగా ఏపీలో ముందడుగులు పడ్డాయి.
- శిక్షలు పడనప్పుడు, విచారణ ప్రక్రియ నేరం చేసిన వారికి లేదా అభియోగాలు ఎదుర్కొంటున్నవారికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు... నేరం చేసినా తప్పించుకోవచ్చన్న భావం బలపడుతుంది. ఫలితంగానే నేరాలు పెరుగుతున్నాయి.
- ఈ పరిస్థితిని మార్చటానికే, 14 రోజుల్లోనే విచారణ పూర్తయి... 21 రోజుల్లోనే నేరాలకు శిక్షలు పడితే... అటువంటి నేరాలు చేయటానికి ఎవరూ సాహసించరన్న మంచి ఆలోచనతోనే జగన్‌గారి ప్రభుత్వం దిశ బిల్లును శాసన సభలో ఆమోదించటం జరిగింది. ఈ బిల్లు త్వరలోనే కేంద్రం ఆమోదం పొంది అమలులోకి వస్తుంది.
- గతంలో తెలంగాణలో 26 ఏళ్ళ మహిళా డాక్టర్‌మీద జరిగిన అఘాయిత్యం దేశం మొత్తాన్ని కదిలించింది. అందరికంటే ముందుగా జగన్‌గారి చొరవతో ఆంధ్రప్రదేశ్‌లో దిశయాప్, దిశ యాక్ట్ దిశగా అడుగులు పడ్డాయి.
- ఇప్పటివరకు దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న బాలికలు, మహిళలు...దాదాపు 1 కోటీ 20 లక్షల మంది. దిశ యాప్ అంటే అర్థం తోడుగా ఉండే



రక్షణ కవచం. ఈ యాప్ ద్వారా ఇప్పటివరకు 900 మంది ఆపదలో ఉన్న మహిళల్ని రక్షించటం జరిగింది. ఇది దేశంలోనే మహిళల రక్షణ విషయంలో ఒక విప్లవం.

> గాయమైన ప్రతి చోటా...
> గాటు పడిన ప్రతి చోటా...
> కాలిన ప్రతి శరీర కణం మీదా...
> ఒక మచ్చ మిగిలిపోతుంది!
> అలా మిగిలిపోయిన
> ప్రతి మచ్చకూ
> ఒక చరిత్ర ఉంటుంది...
> ఆ చరిత్ర ఏం చెపుతుందంటే...
> అయినా నేను బతికానని!

- ఈ యాప్ ద్వారా కానివ్వండి, డయల్ 100, 112 ద్వారా వచ్చే కాల్స్‌కు రెస్పాన్స్‌గా కానివ్వండి... రక్షించండి అన్న వెంటనే జీపీఎస్, జీఐఎస్ ట్రాకింగ్ సిస్టమ్స్ ద్వారా వెంటనే బాధితులను చేరుకోవటం జరుగుతుంది.
- కేవలం కాల్స్‌ను అటెండ్ చేయటంలో మాత్రమే కాకుండా... నేరానికి సంబంధించిన దర్యాప్తు, చార్జిషీట్ వంటి అంశాల్లో కూడా వేగం పెరిగింది. ఏపీలో ఒక కేసు దర్యాప్తునకు 2017లో సగటున 169 రోజులు సమయం పడితే... ఇప్పుడు 2021లో జగనన్న ప్రభుత్వంలో... ఒక కేసు దర్యాప్తునకు పట్టే సగటు సమయం 61 రోజులకు తగ్గింది. ఇది కచ్చితంగా చాలా పెద్ద ఎచీవ్‌మెంట్.
- కేవలం 7 రోజుల్లోనే దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేసిన కేసులు మొత్తంగా 1132. దేశంలోనే మహిళలమీద నేరాలకు సంబంధించి ఇంత వేగంగా చార్జిషీట్ దాఖలు చేయటం మరి ఏ ఇతర రాష్ట్రంలోనూ లేదు.
- మహిళలమీద నేరాలకు పాల్పడినవారిమీద, మహిళలమీద సైబర్ నేరాలకు పాల్పడిన వారిమీద హిస్టరీ షీట్లు, సైబర్ బుల్లీయింగ్ షీట్లు తెరవటం జరుగుతోంది. ఇలా ఇప్పటివరకు 2,134 హిస్టరీ షీట్లు; 1,531 సైబర్ బుల్లీయింగ్ షీట్లు ఇప్పటివరకు ఓపెన్ చేయటం జరిగింది.
- అంతే కాకుండా, సెక్సువల్ అఫెండర్స్‌కు సంబంధించిన క్రైమ్ డేటా ఆధారంగా 2 లక్షలకు పైగా అటువంటి వ్యక్తుల్ని జియోట్యాగింగ్ కూడా చేయటం జరిగింది.
- దిశ ఫోరెన్సిక్ ల్యాబ్స్ ఏర్పాటు కూడా దేశంలోనే అతి పెద్ద ముందడుగు. ఇందుకోసం ఏకంగా రూ.87 కోట్లు

కేటాయించి, అన్ని జిల్లాల్లోనూ ఏపీ ప్రభుత్వం ఈ ల్యాబ్స్ ఏర్పాటు చేయటం జరిగింది.

- వీటన్నింటితోపాటు ప్రతి గ్రామ సచివాలయంలోనూ... అంటే ప్రతి 2000 మంది జనాభాకూ ఒక మహిళా పోలీస్‌ను నియమించటం జరిగింది.
- దిశ అంటే ఒక భరోసా. ఆడపిల్లలకు భరోసా. ఇంట్లో ఉన్న స్త్రీలకు భరోసా. ప్రయాణం చేస్తున్నప్పుడు, అనుకోని సవాళ్లను ఎదుర్కొన్నప్పుడు... నేరం జరుగుతోంది అని సెకన్లలోనే పోలీసులకు తెలియజేసే వ్యవస్థే దిశ.
- దిశ ఎస్‌వోఎస్ రాగానే పోలీసులు స్పందించి నేరం జరగకుండా కాపాడిన సంఘటనలు తరచు మనం పత్రికల్లో చూస్తున్నాం.

## దిశ బిల్లు...

- కంక్లూజివ్ ఎవిడెన్స్ అంటే పక్కా సాక్ష్యాధారాలు ఉన్న కేసులలో 7 రోజుల్లో దర్యాప్తు, 14 పనిదినాల్లో విచారణ, 21 రోజుల్లో జడ్జిమెంట్ ఇచ్చేలా ఈ బిల్లు తయారు చేశారు.
- సోషల్, డిజిటల్ మాధ్యమాల్లో వేధిస్తే మొదటి తప్పుకు 2 ఏళ్ల జైలుశిక్ష, రెండో తప్పుకు 4 ఏళ్ల జైలు శిక్ష విధించేలా బిల్లులో నిబంధనలు మార్చారు.
- చిన్నారులపై దారుణాలకు తెగబడితే జీవిత ఖైదు, ఉరిశిక్ష.
- చట్టం ఆమోదం కోసం ప్రయత్నాలు చేస్తూనే... అందులో పొందుపరిచిన ఉద్దేశాల అమలు దిశగా అడుగులు.
- రాష్ట్రవ్యాప్తంగా 18 దిశ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు చేసిన జగన్‌గారి ప్రభుత్వం.
- దిశ పోలీస్ స్టేషన్లలో డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వం..., పూర్తిస్థాయిలో సిబ్బంది నియామకం.



**ఒక సమాజంలో, ఒక దేశంలో యుద్ధం వున్నా... శాంతి ఉన్నా ఆ సమాజాల్లో మహిళల మీద హింస జరుగుతూనే ఉంది. సమస్య ఏమిటంటే, దీనిని ఏదో చిన్న నేరంగా భావించి వదిలేయడం.**

**- ఏంజెలీనా జోలీ**

■ ప్రత్యేక కోర్టుల ఏర్పాటుకూ చర్యలు.

■ ఇప్పటికే స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకాలు

మహిళలు, బాలికలపై అత్యాచారాలు, అఘాయిత్యాల కేసులకు సంబంధించి ఇంత వరకు దేశంలో ఎక్కడా ఎటువంటి డెడికేటెడ్ కోర్టులు కూడా లేవు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో దిశ బిల్లు ప్రత్యేక పోలీస్ స్టేషన్లు మాత్రమే కాకుండా ఇంతకు ముందున్న 13 జిల్లాలకు సంబంధించి 13 డెడికేటెడ్ కోర్టులు పెట్టే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు.

ఈ కోర్టుల్లో కేవలం మహిళలమీద జరిగిన నేరాలను విచారిస్తారు. మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, గ్యాంగ్ రేప్ ఘటనలు, యాసిడ్ దాడులు, అమ్మాయిలను వేధించడం, సోషల్ మీడియాలో పోస్టింగ్‌లతో మహిళలపై వేధింపులు, లైంగిక వేధింపులతో పాటు, పోక్సో కింద వచ్చే అన్ని నేరాల విచారణను ఆ కోర్టులు చేపట్టేలా బిల్లు రూపొందించి ఉభయ సభలు ఆమోదించాయి. ఈ కోర్టులకు అనుసంధానంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసెక్యూటర్లను నియమించటంతోపాటు; మహిళలమీద నేరాల విచారణకు ఏర్పాటు చేసిన దిశ పోలీస్ వ్యవస్థ కేవలం ఈ నేరాలమీద మాత్రమే ఫోకస్ పెడుతుంది.

> స్త్రీ శరీరం మీద కనిపించే గాయాలు మాత్రమే కాదు... కనిపించని ఎన్నో గాయాలు... గాట్లు ఆమె గుండె మీద మనసుమీద మరెన్నో ఉంటాయి

దిశ చట్టం ద్వారా జగన్‌గారి ప్రభుత్వం శిక్షా స్మృతిలో కూడా మార్పులు తీసుకువస్తోంది. 1973 నాటి సీఆర్పీసీలో సెక్షన్–173, సెక్షన్–309లో మార్పుల్ని ప్రతిపాదించారు. చిన్న పిల్లల మీద రకరకాలుగా లైంగిక వేధింపులకు సంబంధించి 'పోక్సో' ప్రకారం కనీసం మూడేళ్లు, గరిష్టం 7 ఏళ్లు శిక్ష పడుతుంది. కానీ దిశ చట్టంతో నేరస్తులకు యావజ్జీవ కారాగార శిక్ష పడుతుంది. దీని కోసం సెక్షన్–354 ఎఫ్, సెక్షన్–354 జీలో మార్పుల్ని ప్రతిపాదించారు.

■ అంతేకాకుండా, మహిళల్ని కించపరిచేందుకు సోషల్ మీడియాను ఉపయోగించుకుని దారుణాలు చేస్తున్నారు. మార్ఫింగ్‌లు, బెదరింపులు,

బ్లాక్‌మెయిల్స్ వంటివాటికి పాల్పడుతున్నారు. ఇలాంటి నేరాల నియంత్రణ మీద దిశ బిల్లు దృష్టి పెట్టింది. సోషల్ మీడియాలో పోస్టింగ్‌లతో అలాంటి నేరాలకు పాల్పడిన వారికి మొదటిసారి అయితే 2 ఏళ్లు, ఆ తర్వాత మళ్లీ చేస్తే 4 ఏళ్లు జైలు శిక్ష పడుతుంది. ఎవరైనా ఇష్టం వచ్చినట్లు సోషల్ మీడియాను ఉపయోగించి ఆడవారిని వేధించినా, దుష్ప్రచారం చేసినా కఠిన శిక్ష విధించేలా ఐపీసీలో కొత్తగా సెక్షన్–354 (ఈ) చేర్చాలని బిల్లులో ప్రతిపాదించారు.

అంతే కాకుండా, మహిళలమీద నేరాలకు సంబంధించి డిజిటలైజేషన్ లేకపోవడం వల్ల చాలా కేసులు బయటకు తెలియడం లేదని, అందుకే అలాంటి నేరాలకు పాల్పడిన వారి వివరాలు పూర్తిగా డిజిటలైజ్ చేసి, ప్రచారం చేస్తామని ఈ బిల్లుకు సంబంధించిన చర్చ సందర్భంగా సీఎం శ్రీ వైయస్ జగన్‌గారు తెలిపారు. ఆ నేరస్తుల గురించి అందరికీ తెలిసేలా చర్యలు చేపడతామని చెప్పారు.



**మహిళలు మగవారి మీద అధికారం సాధించనక్కరలేదు... వారికివారు స్వతంత్రంగా నిలబడగలిగితే చాలు!**

**- మేరీ షెల్లీ**

# 14

# నేరం వేగం కంటే శిక్షల వేగం పెరగాలి

**ఒ**క చిన్న ఆలోచన చేయిండి... ఒక రోజున పత్రికలు, టీవీ చూసినప్పుడు మీరు మహిళలకు సంబంధించిన నేర వార్తలు ఎన్ని వింటున్నారు? ఒక వారం వ్యవధి, ఒక నెల, ఒక సంవత్సరం... ఇలా ఎంత కాలాన్ని అయినా తీసుకోండి. ఒక నేర వార్త తరవాత మరో నేర వార్త రావటం చూస్తున్నాంగానీ, ఒకటి తరవాత మరొకటిగా శిక్షలు, కఠిన శిక్షలు పడ్డాయన్న వార్తలు ఎక్కడా కనిపించటం లేదు. ఎందువల్ల? పత్రికలు, టీవీలు రిపోర్ట్ చేయకపోవటం వల్లా? పోలీసులు స్పందించకపోవటం వల్లా? ఎఫ్.ఐ.ఆర్, చార్జిషీట్ వంటివి లేట్ అవుతున్నాయా? లేక నేరాలకు శిక్షలు పడకపోవటం వల్లా? లోపం ఎక్కడుంది? ఎవరిలో ఉంది? సవరించుకోవాల్సిన అవసరం మాత్రం ఉంది.

నేరం వేగం కంటే శిక్ష వేగం ఎక్కువ ఉన్న సమాజంలో మాత్రమే నేరాలు తగ్గుతాయి. పక్కా సాక్ష్యాధారాలతో పట్టుబడిన నేరగాడిని వారం లోగా ఉరి కంబం ఎక్కించటానికి, లేదా జైలు శిక్ష విధించటానికి... వారం కాకపోతే నెల లోపు అయినా, అంటే ఆ నేరాన్ని ఆ కుటుంబం మాత్రమే జరిగిన ఘోరాన్ని గుర్తుంచుకుని సమాజం మొత్తం సంవత్సరాల వ్యవధిలో మరిచిపోయే పరిస్థితి... నేరగాడు బెయిల్ మీద విడుదలై దర్జాగా మీసాలు మెలేసుకుని, బాధిత మహిళల్ని, వారి కుటుంబ సభ్యుల్ని గేలి చేస్తూ, టార్గెట్ చేస్తూ తిరిగే పరిస్థితి... ఈ పరిస్థితి, ఈ వ్యవస్థ మారాలి. దిశ బిల్లు స్ఫూర్తితో మారాలి. జగనన్న గారి ప్రభుత్వం ఇచ్చిన స్ఫూర్తితో మొత్తంగా క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్‌కు సంబంధించిన చట్టాలన్నింటిమీదా, న్యాయ ప్రక్రియ మీద దేశ అత్యున్నత చట్ట సభల్లో కూడా చర్చ జరగాలి.

అది జరగనంతకాలం ఒక నేర వార్త తరవాత మరో నేరవార్త వస్తూనే ఉంటుంది– టీవీ సీరియల్, సినిమా సీక్వెల్ నడిచినట్టుగా! అయ్యోలతో... సానుభూతితో... ఖండనలతో... ఉద్రేక ప్రకటనలతో... విచారం వ్యక్తం చేయటాలతో... చర్యలు తీసుకుంటాంతో... టీవీ డిబేట్లతో... ఆ తరవాత మరో ఘోరమైన వార్తతో... ఈ నేర చక్రం గిర్రున తిరుగుతూనే ఉంటుంది.

అందుకే, మరోసారి చెపుతున్నాను– నేరం వేగం కంటే శిక్ష వేగం ఎక్కువ ఉన్న సమాజంలో మాత్రమే నేరాలు తగ్గుతాయి. అటువంటి వ్యవస్థను మనందరి ఉమ్మడి ఒత్తిడితో సాధించుకోవాలి.



జస్టిస్ వర్మ కమిటీ అభిప్రాయంలో దేశవ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు పెరగడానికి ప్రధాన కారణం ప్రభుత్వ పాలనా వైఫల్యం, పోలీసుల స్పందనా రాహిత్యం. లింగ వివక్షతను రూపుమాపడంతో పాటు మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు రూపొందించినా అమలు విషయంలో ప్రభుత్వ పాలనా యంత్రాంగం అవసరమైన శ్రద్ధ చూపడం లేదు. అత్యాచారాలకు గురైన మహిళలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తే పలు సందర్భాల్లో పోలీసులు కేసులను నమోదు చేసుకోవడం లేదని, అభ్యంతరకర ప్రశ్నలతో వేధిస్తున్నారన్న విమర్శను ఈ కమిటీ ప్రధానంగా పరిశీలించింది.

**అత్యాచారాలు, లైంగిక వేధింపులు– సామాజిక సమస్య:**

మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల సమస్య కేవలం పాలనాపరమైన, న్యాయపరమైన సమస్య మాత్రమే కాదు. సామాజిక సమస్య కూడా. సామాజికంగా ఎంతో పురోగతిని సాధించామని చెప్పుకొనే భారతీయ సమాజంలో నేటికీ లింగ వివక్షత కొనసాగుతూనే ఉంది.

**చట్టాలను నిజాయితీగా, సమర్థవంతంగా అమలు చేయాలి:**

మహిళల భద్రతను, గౌరవాన్ని కాపాడటానికి ప్రస్తుతం ఉన్న చట్టాలను మరింత సమర్థవంతంగా, చిత్తశుద్ధితో అమలుచేస్తే సరిపోతుందని, ప్రస్తుతం ఉన్న చట్టాలు సరిపోతాయని, ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా కొన్ని మార్పులను చేయాలని కమిటీ సూచించింది.

# 15

# మహిళా కమిషన్

- మహిళా కమిషన్ ఒక రాజ్యాంగబద్ధ సంస్థ. దేశం మొత్తానికీ సంబంధించిన మహిళా కమిషన్‌ను నేషనల్ వుమెన్స్ కమిషన్ అంటున్నాం. ఇందుకు సంబంధించిన చట్టం 1990లో ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారంగా తొలి కమిషన్ 1992లో ఏర్పడింది.
- ఈ కమిషన్‌లో ఛైర్మన్‌తోపాటు అయిదుగురు సభ్యులు ఉంటారు.
- కమిషన్ మహిళలకు సంబంధించి అంశాల మీద దృష్టి సారించేందుకు, మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలను, వారికి జరుగుతున్న అన్యాయాలను నిరోధించే విషయంలో ప్రభుత్వానికి – ప్రజలకు సహాయకారిగా ఉండేందుకు, జెండర్ సమానత్వాన్ని సాధించేందుకు, భారతదేశంలో మాట్లాడలేని మహిళల గొంతుకగా ఉపయోగపడేందుకు ఏర్పాటు చేశారు.
- రాష్ట్ర స్థాయిలో కూడా అదే తరహాలో రాష్ట్ర మహిళా కమిషన్లు దేశమంతటా ఏర్పాటు అయ్యాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన చట్ట ప్రకారం ఛైర్మన్‌తో పాటు ఆరుగురు సభ్యులుంటారు.
- మహిళా కమిషన్ అనేది ఆంధ్రప్రదేశ్‌లో యాక్ట్ 9 ఆఫ్ 1998 ప్రకారం ఏర్పడింది.
- ఏపీ మహిళా కమిషన్ బిల్లు 1997 ఏప్రిల్ 29న గవర్నర్ ఆమోదం పొందితే.. ఈ బిల్లుకు 1998 మార్చి 9న రాష్ట్రపతి ఆమోదం లభించింది,

## మహిళా కమిషన్ చట్టం ఎందుకు చేశారు?

- Act to provide for the constitution of a Women's Commission to improve the status of women (మహిళల స్థాయిని, మర్యాదని, గౌరవాన్ని పెంపొందించటానికి) in the State of Andhra Pradesh and to inquire into unfair practices affecting women (మహిళల పట్ల సమాజంలో జరుగుతున్న అన్యాయమైన వ్యవహారాలను విచారించి, ఆ సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు) and for matters connected there with or incidental there to.
- మహిళల స్థాయిని, మర్యాదని, గౌరవాన్ని కాపాడేందుకు, వాటిని పెంపొందించేందుకు,
- సమాజంలో మహిళల పట్ల చిన్న చూపును పోగొట్టటానికి, వారిమీద జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలను

నిరోధించటానికి, అలాంటివి జరిగిన పక్షంలో మహిళలకు బాసటగా ఉండేందుకు, వివక్షకు వ్యతిరేకంగా పని చేసేందుకు ఈ కమిషన్‌ను ఏర్పాటు చేయటం జరిగింది.

- మహిళల పట్ల సమాజంలో జరుగుతున్న అన్యాయమైన వ్యవహారాలను విచారించి, ఆ సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు..
- ప్రత్యేకించి ఫలానా అంశం మీద విచారణ చేయాలని నిర్ణయం తీసుకుని కమిషన్ తనకు తానుగా విచారణ కమిటీని నియమించేందుకు...
- అలాగే, మహిళలకు వ్యక్తిగతంగా జరుగుతున్న అన్యాయాలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించేందుకు, పసి పిల్లల నుంచి వృద్ధుల వరకు మహిళల్లో ఎవరికి వివక్ష పరమైన ఇబ్బందులు తలెత్తినా ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి బాధితులకు అండగా ఉంటూ, నేరం చేసిన వారికి శిక్ష పడేలా చూసేందుకు మహిళా కమిషన్‌కు అధికారాలు ఇచ్చారు.

## మహిళా కమిషన్‌లో ఎవరిని నియమిస్తారు?

- సమర్థత కలిగిన, మహిళల సమస్యల మీద చిత్తశుద్ధితో పనిచేసిన వారై ఉండాలి.
- న్యాయశాస్త్రం మీద, చట్టాలమీద అవగాహన ఉన్నవారై ఉండాలి.
- లేదా మహిళాభ్యుదయానికి సంబంధించిన, లేదా మహిళా నాయకత్వానికి సంబంధించిన ట్రేడ్ యూనియన్లవంటివాటిలో పని చేసినవారై ఉండాలి.
- లేదా మహిళలకు అండదండలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల్లో పని చేసినవారై ఉండాలి.

మహిళలకు సంబంధించి జరుగుతున్న నేరాలను, అన్యాయాలను; జెండర్ పరంగా జరుగుతున్న అన్యాయాలను, నేరాలను; బాలికలమీద, మహిళల మీద వేధింపుల్ని, కుటుంబపరంగా మహిళల మీద వేధింపుల్ని, ఆడపిల్లల మీద ఈవ్ టీజింగ్ సహా అన్ని రకాల వేధింపుల్ని, పని ప్రదేశాల్లో వేధింపుల్ని, అత్యాచారం హత్య వంటి నేరాలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చే వీలుంది. ఇటువంటి కేసులకు సంబంధించి బాధితులకు అండగా నిలబడటంతోపాటు; సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలు, ఇంటర్‌నెట్ – గేడ్జెట్ వంటి సాధనాల వల్ల వస్తున్న కొత్త నేరాలకు సంబంధించిన మూలాలను, సైబర్ నేరాలను, రూపం మార్చుకున్న నేరాలను, సంప్రదాయంగా మహిళల మీద జరుగుతున్న నేరాలను విశ్లేషించి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదించటానికి కమిషన్ కృషి చేయాలని చట్టం చెపుతోంది.



**మహిళలను హింసించడం కల్చర్‌లోనే ఉందన్నది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇది కల్చరల్ కాదు... ఇది క్రిమినల్ మెంటాలిటీ. దీన్ని నిరోధించేందుకు మనమంతా కలిసి పోరాడాలి.**

**- సమంతా పవర్**

# 16

# మహిళల నేతృత్వంలో... మరో ప్రపంచం

దేశానికి సుస్థిర పాలన అందిస్తూ, అన్యాయాన్ని రూపుమాపడంలో సత్తా చాటుకున్న మహిళా నేతలు ఎందరో ఉన్నారు.

ఉదాహరణకు మహిళా ప్రధానమంత్రుల ఏలుబడిలోని నార్డిక్ దేశాలైన ఐస్ ల్యాండ్, నార్వే, ఫిన్లాండ్, డెన్మార్క్ లు, పురుష నేతలు ఏలుతున్న బ్రిటన్, ఐర్లాండ్, స్వీడన్ వంటి పొరుగు దేశాలకన్నా కొవిడ్ ను సమర్ధంగా అదుపు చేయగలుగుతున్నాయి.

మహిళలు పాలిస్తున్న న్యూజిలాండ్, జర్మనీలు కూడా కొవిడ్ పై సమర్ధంగా పోరాడుతున్నాయి.

ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూటీఎఫ్) ఏటేటా ప్రచురించే నివేదికలు జెండర్ సమానత్వంలో ఐస్ల్యాండ్, ఫిన్లాండ్, నార్వే, న్యూజిలాండ్ లకు ఎల్లప్పుడూ అగ్రాసనం ఇస్తుంటాయి. 2021లో 156 దేశాల్లో లింగ సమానత్వంపై  డబ్ల్యూటీఎఫ్ ప్రచురించిన పట్టికలో భారత్ 140 స్థానంతో సరిపెట్టుకొందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. 2020లో 153 దేశాల పట్టికలో 112వ ర్యాంకు సాధించిన భారత్ గత ఏడాది 25 మెట్లు దిగజారి 140వ స్థానానికి చేరింది.

- గత ఏడాది ఫిబ్రవరినాటికి 193 ప్రపంచ దేశాల్లో మహిళలు ప్రధానమంత్రులుగా, అధ్యక్షులుగా ఎన్నికైన దేశాలు 21. ఇది చిన్న సంఖ్యగా కనిపించినా ఇది పెద్ద ఎచీవ్మెంట్.
- అభివృద్ధి, సర్వ వర్గ ప్రాతినిధ్యం, శాంతిభద్రతల వంటి రంగాల్లోనూ మహిళా నేతలు తమకుతామే సాటి అని నిరూపించుకొంటున్నారు. సమస్యను ఎదుర్కోవడానికి చురుగ్గా రంగంలో దిగడం, సాటివారితో, దిగువ శ్రేణి నాయకులు, సిబ్బందితో సమన్వయంగా కార్యాచరణ చేపట్టడం మహిళా నేతల విజయ రహస్యాలు.
- ఒక్క రాజకీయాలనే కాదు, సైన్స్, సామాజిక ఉద్యమాలు, మరి ఇతర రంగాల్లోనూ గణనీయ విజయాలు సాధించిన వనితలు ఎందరో ఉన్నారు.

వీరిలో ముఖ్య నేతల గురించి క్లుప్తంగా ఈ చాప్టర్‌లో వివరిస్తాను...

### 1. జసిండా ఆర్డెర్న్, న్యూజిలాండ్ ప్రధానమంత్రి



2020 పార్లమెంటరీ ఎన్నికల్లో జసిండా నాయకత్వంలోని లేబర్ పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన తరవాత, ఆమె న్యూజిలాండ్ చరిత్రలోనే మొట్టమొదటిసారి అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం ఉన్న మంత్రివర్గాన్ని కూర్పుచేశారు. 20మంది సభ్యుల మంత్రివర్గంలో 8 మంది మహిళలే. మిగిలినవారిలో అయిదుగురు ఆదివాసులైన మవోరీ తెగకు చెందినవారు కాగా, ముగ్గురు పసిఫిక్ దీవులవాసులు. జెండర్ పరంగా సమానత్వం జాతి సమైక్యతకు దారితీస్తుందనడానికి ఇదే నిదర్శనం.

### 2. ఏంజెలా మెర్కెల్, జర్మనీ ఛాన్స్ లర్



అన్ని వర్గాల ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకొనే లక్షణం మహిళా నేతలకు స్వతస్సిద్ధంగా అబ్బుతుంది. నిరుడు గ్రీకు ద్వీపం లెస్బోస్ లో ఒక శరణార్థి శిబిరం అగ్ని ప్రమాదానికి లోనై వేలాదిమంది నిరాశ్రయులైనప్పుడు, వారిలో 2,750 మందికి ఆశ్రయం ఇస్తానని మెర్కెల్ ప్రకటించారు.

దీంతో ఐరోపా సమాఖ్య (ఈయూ) లోని ఇతర సభ్య దేశాలూ మెర్కెల్ చూపిన బాటలో శరణార్థులకు ద్వారాలు తెరవవలసి వచ్చింది. సిరియా, అఫ్ఘానిస్థాన్ వంటి యుద్ధ సంక్షుభిత దేశాల నుంచి తరలివస్తున్న శరణార్థులకు ఆశ్రయమివ్వడం ద్వారా మెర్కెల్ 2015లోనే తల్లిమనసు చాటుకున్నారు. దీనికి ఆమె ఎన్నికల్లో కొంతవరకు



ప్రజాదరణ కోల్పోవలసి వచ్చినా తాను ఎంచుకున్న పంథా వీడలేదు.

### 3. సానా మారిన్, ఫిన్లాండ్ ప్రధానమంత్రి



ప్రగతిశీల, లింగసమానత్వ సమాజానికి నిదర్శనంగా గణుతికెక్కిన ఫిన్లాండ్, ట్రాన్స్ జెండర్ల విషయంలో మాత్రం వివక్ష ప్రదర్శిస్తూ వచ్చింది. వీరు చట్టపరంగా లింగ అస్తిత్వం సంపాదించాలంటే మానసిక ఆరోగ్యం బాగుందని వైద్య పరీక్షల్లో నిర్ధారణ కావాలనీ, గర్భనిరోధ చికిత్సల చేయించుకోవాలని ఆదేశిస్తూ ఫిన్లాండ్ ట్రాన్స్ చట్టం చేసింది. దీన్ని మార్చాలని మహిళా ప్రధాని సానా మారిన్ సంకల్పిస్తున్నారు. ప్రతి ఒక్కరికీ తన అస్తిత్వం, వ్యక్తిత్వాలను నిర్ణయించుకునే హక్కు ఉందని ఆమె భావిస్తున్నారు. ఆమె నాయకత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో అయిదు భాగస్వామ్య పక్షాలు ఉండగా, ఆ పార్టీలన్నింటికీ మహిళలే నాయకులు. కాలంచెల్లిన లింగ భావనలకు, ప్రమాణాలకు మంగళం పాడాలని ఈ మహిళా నేతలు కృత నిశ్చయం ప్రదర్శిస్తున్నారు.

### 4. కమలా హ్యారిస్, అమెరికా ఉపాధ్యక్షురాలు



అమెరికా ఉపాధ్యక్ష పదవికి ఎన్నికైన మొదటి మహిళగా, మొదటి నల్లజాతి వనితగా, మొదటి భారత సంతతి అమెరికన్ గా కమలా హ్యారిస్ చరిత్రలో నిలిచిపోతారు. శాన్ ఫ్రాన్సిస్కో జిల్లా అటార్నీగా ఎన్నికైన మొదటి మహిళ కూడా ఆవిడే. అమెరికా సెనెట్‌కు ఎన్నికైన తొలి భారతీయ అమెరికన్ గా కూడా ఖ్యాతికెక్కారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో

> “
> **వేధింపులను మీరు భరిస్తున్నారు అనుమతిస్తున్నారు అంటే దాని అర్థం ఏమిటి? మీకు ప్రథమ శత్రువు వేధిస్తున్న వాడా? లేక మీకు మీరేనా? ఆలోచించండి...!**
> ”

ఎన్నో అడ్డంకులను, అడ్డుగోడలను ఛేదించి పైకి ఎదిగిన కమలా హ్యారిస్ సాటి మహిళలకు స్ఫూర్తినిస్తున్నారు.

**5. కెర్ స్టీ కాల్యులైడ్, ఎస్తోనియా అధ్యక్షురాలు.**



ఎస్తోనియాకు మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలైన కాల్యులైడ్ దేశంలో డిజిటల్ విప్లవం తీసుకొస్తున్నారు. ఆన్ లైన్ లో పన్నులు కట్టడానికీ, ఓట్లు వేయడానికి అవకాశమివ్వడం ఈ విప్లవంలో తొలి అడుగు. 13 లక్షల జనాభా గల ఎస్తోనియాలో కొత్త పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నారు. ఇతర దేశాల పౌరులు ఏడాదిపాటు ఎస్తోనియాలో పనిచేయడానికి వీలుగా డిజిటల్ నోమాడ్ వీసాలు మంజూరు చేస్తున్నారు.

**6. మోనికా లెనన్ (స్కాటిష్ పార్లమెంటు సభ్యురాలు), నికోలా స్టర్జన్ (స్కాట్లండ్ మంత్రి)**

ప్రపంచంలో సగం జనాభాకు రుతుస్రావం సహజ శారీరక ధర్మం. వారికి శానిటరీ ప్యాడ్లు, ఇతర శానిటరీ ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలన్న స్పృహ ఏ సమాజంలోనూ లేకపోయింది. వీటిని మహిళలకు ఉచితంగా అందించాలని ప్రపంచంలో మొట్టమొదటిసారి నిర్ణయించిన దేశం- యునైటెడ్ కింగ్ డమ్ (యు.కె)లో అంతర్భాగమైన స్కాట్లండ్. దీనికి మోనికా, నికోలాల కృషి మూల కారణం.




**7. శారా గిల్బర్ట్, కరోనా వ్యాక్సిన్ రూపకర్త, ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయం**

ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న కరోనా మహమ్మారి నుంచి రక్షణ కల్పించే టీకాను రూపొందించిన ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞుల బృందానికి శారా గిల్బర్ట్ నాయకత్వం వహించారు. ఆక్స్ ఫర్డ్-ఆస్ట్రాజెనెకా టీకాగా అందుబాటులోకి వచ్చిన ఆ టీకాను భారత్ లో కోవిషీల్డ్ గా వ్యవహరిస్తున్నారు. ఫ్లూ, ఎబోలా, మెర్స్



వ్యాధులకు టీకాలు రూపొందించే కృషిలో 25 ఏళ్ల నుంచి నిమగ్నమైన గిల్బర్ట్, కొవిడ్ విరుచుకుపడగానే దానికి సులువుగా వ్యాక్సిన్ అందించగలిగారు.

> **జెండర్ పరంగా జరిగే హింసను కేవలం స్త్రీల సమస్యగా చూడటం అంటే దాని అర్థం ఏమిటి? మగవారంతా ఈ విషయం గురించి ఆలోచించాల్సిన వారిలో మార్పు రావాల్సిన అవసరం లేదనే కదా?**

### పూల వెనుక ముళ్లు

లింగ సమానత్వంపై వెలువడే వివిధ అంతర్జాతీయ సూచీలలో మొదటి 10 స్థానాలను ఉత్తర ఐరోపా దేశాలే ఆక్రమిస్తుంటాయి. వీటిలో అగ్ర తాంబూలం నార్డిక్ దేశాలకే దక్కుతుంది. ఈ దేశాలు ఆధునిక యుగంలో ప్రవేశించే సమయంలోనే మహిళలకు ఆస్తి హక్కులిచ్చాయి. పురుషులతో సమానంగా స్త్రీలకు ఓటు హక్కులిచ్చాయి. ఏ వృత్తిలోనైనా స్త్రీలు ప్రవేశించడానికి వీలుగా చట్టాలు చేశాయి.

- అయితే, నార్డిక్ దేశాల మహిళలు ప్రధానమంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై పాలనా రంగంలో రాణిస్తున్నా, ప్రైవేటు రంగంలో మాత్రం అదే స్థాయి ప్రాధాన్యం సాధించలేకపోతున్నారు. కార్మిక మార్కెట్ లో వారు ద్వితీయ శ్రేణి ఉద్యోగాలకే పరిమితమవుతున్నారు. మేనేజ్ మెంట్ పదవుల్లో, సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణిత (స్టెమ్) కోర్సులలో ఇప్పటికీ పురుషాధిక్యతే కొనసాగుతోంది. లింగసమానత్వంలో నార్డిక్ దేశాలకన్నా దిగువ మెట్టు మీదున్న అమెరికా, రష్యాలలోనే ఎక్కువమంది మహిళలు మేనేజ్ మెంట్ పదవులను అలంకరిస్తున్నారు. నార్డిక్ దేశాల మహిళలు ఎక్కువగా విద్య, ఆరోగ్యం, వృద్ధుల సంరక్షణ రంగాలకు పరిమితం కావడం వారు ప్రైవేటు లంగంలోని పారిశ్రామిక, సాంకేతిక ఉద్యోగాలలో రాణించడానికి అడ్డువస్తోంది. కాబట్టి సర్వతోముఖ అభివృద్ధితోనే మహిళలకు సమాన హక్కులు సంప్రాప్తిస్తాయని అవగతమవుతోంది. లింగ సమానత్వంతో బహుళ ప్రయోజనాలుఅన్ని రంగాల్లో లింగ సమానత్వం యావత్ సమాజానికి మేలు చేస్తుంది.

- పురుషాధిక్యతను ఆమోదించే పాతకాలపు సంప్రదాయాలు, ఛాందస భావాలు మహిళలు, బాలికలపై లైంగిక హింసకు కారణభూతమవుతాయి. మహిళలపై హింసను సహిస్తాయి. నేరస్థులను శిక్షించకుండా వదిలేస్తాయి. అన్ని రకాల నిర్ణయాలను పురుషులే తీసుకోవడం మహిళల స్వేచ్ఛకు అవరోధమవుతుంది. లింగ సమానత్వం ఆర్థికాభివృద్ధికీ, అక్షరాస్యత, శాంతిభద్రతలకు తోడ్పడుతుందని పలు అధ్యయనాలు రూఢి చేశాయి.
- ఇన్ స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్స్ అండ్ పీస్ (ఐఈపీ) సంస్థ ఏటా ప్రచురించే అంతర్జాతీయ శాంతి సూచికల గురించి (జీపీఐ) ఇక్కడ చెప్పాలి.




- 2021 జీపీఐలోనూ ఐస్ ల్యాండ్, న్యూజిలాండ్, డెన్మార్క్, ఫిన్లాండ్, నార్వే లు అగ్ర స్థానాలను ఆక్రమించడం మహిళా నాయకత్వ పటిమను మరొక్కసారి రూఢి చేస్తోంది. శాంతిభద్రతలు భగ్నమైన చోట విద్యా సంస్థలు పనిచేయలేక అక్షరాస్యత రేటు పడిపోతుంది. ఆర్థిక కార్యకలాపాలు కుంటుపడి అభివృద్ధి మందగిస్తుంది. వివిధ దేశాల్లో యుద్ధాలు, హింసాకాండ వల్ల యావత్ ప్రపంచ జీడీపీ 12.6 శాతం కోసుకుపోయినట్లు 2017 నాటి జీపీఐ లెక్కగట్టింది.
- హింసాయుత వాతావరణం జెండర్ సమానత్వానికి గొడ్డలిపెట్టు. మహిళలకు సాధికారత ఉన్నచోట ఆరోగ్యం, భద్రత వెల్లివిరుస్తాయి.మహిళలకు సాధికారత, సమాన హక్కులు లభిస్తే 2025కల్లా ప్రపంచ జీడీపీకి 12 లక్షల కోట్ల డాలర్ల అదనపు విలువ సమకూరుతుందని మెకిన్సే గ్లోబల్ ఇన్ స్టిట్యూట్ లెక్కగట్టింది. ఇది సాధ్యపడాలంటే, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో మూడోవంతుకు పైగా అధికార స్థానాలు మహిళలకు దక్కాలి. 30 శాతానికిపైగా మేనేజ్ మెంట్ పదవులను స్త్రీలకు ఇచ్చే వ్యాపార సంస్థల లాభాలు 15 శాతం పెరుగుతాయని నిరూపితమైంది. లింగ సమానత్వ సాధనకు ప్రపంచ దేశాలు రాజకీయ దృఢ సంకల్పం ప్రదర్శించాల్సిన సమయం వచ్చేసింది.

# 17

# మహిళా సాధికారతలో మహోన్నత ఘట్టం!

## ఏపీలో విద్యా-సామాజిక ఆర్థిక-రాజకీయ విప్లవం

ఒక నాయకుడి సంకల్పం ఒక దేశ చరిత్రను మారుస్తుందని చెప్పటానికి ఉదాహరణ బాబా సాహెబ్ అంబేద్కర్. భారత సామాజిక, రాజకీయ, ఆర్థిక చరిత్రలమీద ఆయన మరణించిన 66 ఏళ్ల తరవాత కూడా గొప్పవైన ఆ భావాల ముద్రలు అలాగే ఉన్నాయి. సంస్కరణలకు మూలాలు బలమైనవి, ప్రజలకు కావాల్సినవి అయితే, ఆ భావాలు కొన్ని తరాలను బలంగా ప్రభావితం చేస్తాయి. వ్యవసాయం, విద్య, వైద్య-ఆరోగ్య రంగం వంటివాటిలో మహానేత వైయస్సార్‌కు ఆరోజుల్లో రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్నవారు కూడా, ఆయన మరణానంతరం ముఖ్యమంత్రులై, ఆయన ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తు, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, 104 ఆరోగ్యశ్రీ వంటి పథకాలను  కొనసాగించటం చూస్తున్నాం.

సమాజం నడకను, నడతను, ఆలోచన విధానాన్ని మార్చే క్రమంలో స్త్రీకి మద్దతుగా నిలబడిన వ్యక్తులు, సంఘాలు అనేకం. వీరేశలింగం, గురజాడ, చలం మొదలు నేటి సునీతా కృష్ణన్, ఓల్గా వరకు వందలూ వేల సంఖ్యలో మహిళాభ్యుదయ ప్రవక్తలు ఆంధ్రదేశంలో మన సమాజం మీద చూపిన ప్రభావం ఎనలేనిది. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, పార్లమెంటు చేసిన చట్టాలు, జాతీయ స్థాయి ఉద్యమాలు, పోరాటాల తరవాత... ఈ రోజు చదువుకునే ఆడపిల్లల సంఖ్యలో ఎన్నదగిన పెరుగుదల కనిపిస్తోంది. ఉద్యోగాలు చేసే మహిళల సంఖ్యలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. అన్నింటికంటే మించి, రాష్ట్రం సరిహద్దులే కాక, దేశం సరిహద్దులు దాటి వెళ్ళి చదువుకుంటున్న, ఒంటరిగా వెళ్ళి ఉద్యోగాలు చేస్తున్న బాలికలు, మహిళల సంఖ్య బాగా పెరుగుతోంది. జెండర్ డిస్పారిటీలమీద, వేధింపులమీద, అన్యాయాలమీద గొంతెత్తి న్యాయం, ధర్మం మాట్లాడేవారికి గతంలో కంటే ఎక్కువగా మద్దతు లభిస్తోంది. మార్పులు  వస్తున్నాయి. కానీ రావాల్సినంత గొప్ప మార్పులు ఇంకా రాలేదని, జరగాల్సింది ఇంకా చాలా ఉందని క్రైం రికార్డుల్ని చూసినప్పుడు; ఆడవారి ఆత్మాభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న



సంఘటనలు కనిపిస్తున్నప్పుడు అందరికీ అర్థమవుతోంది.

మహిళా సాధికారత అనే పదం కొన్ని దశాబ్దాలుగా అందరికీ బాగా పరిచయం అయింది. ఒక భావంగా, ఒక ఆలోచనగా, ఆచరణలో పూర్తిగా సాకారం కాని ఒక డిమాండ్‌గా ఉన్న ఈ సాధికారతను ఆచరణలోకి తీసుకురావటానికి 'పొలిటికల్ విల్' కావాలి అని అందరూ అంగీకరించి తీర్మానాలు చేయటాన్ని కూడా దశాబ్దాలుగా చూస్తున్నాం. అదే కళ్ళతో... 33 శాతం పొలిటికల్ రిజర్వేషన్లు కేంద్రంలోని ఉభయ సభల్లో, రాష్ట్రాల్లోని శాసన సభ, శాసన మండలిలో ఇవ్వాలన్న బిల్లును సాక్షాత్తు భారత పార్లమెంటులో ప్రవేశపెడుతున్న దశలోనే కాగితాలు లాక్కుని మరీ చింపేయటాన్ని కూడా మనమే చూశాం. దేశంలోని జాతీయ పార్టీలకు పార్లమెంటు ఉభయ సభల్లో ఒంటరిగా, లేదా కూటమిగా సంఖ్యాబలం ఉన్న రోజుల్లో కూడా చట్ట సభల్లో మహిళలకు 33 శాతం స్థానాలు రిజర్వ్ చేయాలన్న చిత్త శుద్ధి లేదు. ఈ విషయంలో అర్ధ మనస్కంగా, అన్య మనస్కంగా ఆ బిల్లులమీద భారీ ఉపన్యాసాలు చేయటం, ఆచరణ శూన్యంగా వాటిని అటకెక్కించేయటం గడచిన మూడు దశాబ్దాలుగా చూస్తున్నాం. వారికే చిత్తశుద్ధి ఉంటే, 33 శాతం మాత్రమే ఎందుకు... చట్టసభల్లో 50 శాతం సీట్లను నిర్ణీత కాలానికి రిజర్వ్ చేసే బిల్లును వెంటనే ప్రవేశపెట్టి ఉభయ సభల ఆమోదం పొందవచ్చు. అలాగే, పంచాయతీరాజ్ వ్యవస్థలో ఇప్పటికే ఉన్న 33 శాతం మహిళా రిజర్వేషన్లను కూడా 50 శాతానికి పెంచవచ్చు.

> **ఈ ప్రపంచంలో నువ్వంటే అత్యంత ఇష్టపడే వ్యక్తి ఎవరో తెలుసుకోవాలనుకుంటే... అద్దం ముందు నిలబడు. నీకు నువ్వు ఇచ్చుకోవాల్సిన ప్రాధాన్యం అర్థమవుతుంది.**
>
> ***- బైరన్ కేటీ***

21వ శతాబ్దంలో అబ్బురపరచే సాంకేతికత ప్రపంచంలోని ప్రతి ఇంటికీ స్మార్ట్ ఫోన్, ఇంటర్‌నెట్, డిజిటల్ టెలివిజన్, ఇతర గ్యాడ్జెట్స్ రూపంలో వచ్చిందేగానీ, మధ్య యుగాలనాటి పురుషాహంకారాన్ని, పురుషాధిక్యాన్ని తుడిచివేసే టెక్నాలజీ ఇంకా రాలేదు. ప్రపంచ జనాభాలో, అంటే మానవాళిలో సగం ఉన్న మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం ఇటు ఇంటిలోనూ, అటు పని చేసే ప్రదేశాల్లోనూ, సమాజంలోనూ అందనప్పుడు... మా దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అని ఏ దేశంలో వారైనా అంటే, అటువంటి స్వాతంత్ర్యానికి అర్థం ఉండదు. పరిపాలనలో సమభాగం ఇవ్వలేని సమాజాల్లో

స్త్రీల సాధికారిత గురించి, స్త్రీల ఆత్మాభిమానం గురించి, స్త్రీకి దక్కుతున్న గౌరవం గురించి నిజ జీవితంలో ఏనాడూ పాటించనివారు కూడా, అది మహిళలు కూడా కావచ్చు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు నటిస్తూ ఉపన్యాసాలు ఇవ్వటం వల్ల ఏ ప్రయోజనమూ ఉండదు. ఇటువంటి హిపోక్రసీల్ని, వంకర ధోరణుల్ని బద్దలు కొడుతూ... మహిళా చరిత్రలో ఒక మహాధ్యాయం ఆంధ్రప్రదేశ్‌లో నిశ్శబ్ద విప్లవంగా అవతరిస్తోంది.

గర్భస్థ శిశువు నుంచి శత సంవత్సరాల వృద్ధురాలి వరకు అందరినీ దృష్టిలో ఉంచుకుని వారి రక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం జరుగుతున్న కృషి చేతల్లో కనిపిస్తోంది.

మన సమాజంలో మహిళల ఆశలు, ఆవేదనలు, ఆకాంక్షలను తన పాదయాత్రలో ప్రత్యక్షంగా చూసి, తన అంతర్మథనంతో, తన ఆలోచనలతో, ఒక ఆచరణాత్మక మేనిఫెస్టోను, ఆ తరవాత ప్రభుత్వ విధానాన్ని ప్రకటించి... అమలు పరచిన మహిళా పక్షపాత మహానేతగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ గుర్తుండిపోతారు. కేవలం ఒకటో రెండో పథకాల ద్వారా కాకుండా... అనేక అంశాల్లో ఏక కాలంలో రాష్ట్రం నాలుదిక్కులా, గ్రామగ్రామానా, ఇంటింటా తక్కువ కాలంలోనే ఆంధ్రప్రదేశ్‌లో మహిళా సాధికారత, మొలక దశ నుంచి మొగ్గ దశకు చేరుకుంది.

## జగనన్న పాలనలో మహిళా సాధికారితలు

**1. ఆర్థికంగా, విద్యాపరంగా మహిళల్ని పరిపుష్టం చేయటం – అంటే ఎకనామిక్ అండ్ ఎడ్యుకేషనల్ ఎంపవర్‌మెంట్.**

ఆర్థిక, విద్యా సాధికారతకు బాటలు వేస్తున్న పథకాల్లో మొదటిది జగనన్న అమ్మ ఒడి. దీని ద్వారా లబ్ధిదార్లు 44.5 లక్షల మంది తల్లులు. ఒక్కొక్కరికీ లబ్ధి ఏటా రూ. 15,000. ఏటా వీరికి ప్రభుత్వం ఇస్తున్నది దాదాపు రూ.6,500 కోట్లు. మరో పథకం వైయస్సార్ ఆసరా. డ్వాక్రా మహిళలకు 2019 మార్చి చివరి వరకు ఉన్న అప్పు రూ. 25,516 కోట్లను నాలుగు దఫాలుగా ఉచితంగా ఇస్తున్నారు. ఇప్పటికే రెండు దఫాల్లో 80 లక్షల డ్వాక్రా మహిళలకు ఇచ్చినది రూ.12,758 కోట్లు.



**ఎదురుదెబ్బలు తిని తనను తాను మళ్లీ గట్టి పునాదులతో నిర్మించుకున్న మహిళ కన్నా ఈ ప్రపంచంలో పటిష్టమైన శక్తి మరేదీ లేదు.**

***- హన్నాన్ గాడ్స్‌బై***

ఇంకో ముఖ్య పథకం మధ్య వయసున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు నాలుగేళ్ళలో ఒక్కొక్కరికీ రూ. 75 వేలు ఇచ్చే వైయస్సార్ చేయూత పథకం. రెండేళ్లలో ఇప్పటికే వీరికి నేరుగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అందించినది రూ. 9,180 కోట్లు. మరో పథకం– వైయస్సార్ జగనన్న ఇళ్ళ నిర్మాణం. ఈ పథకంలో ఇప్పటికే 31 లక్షల ఇళ్ల పట్టాలను మహిళల పేరుమీద రిజిస్టర్ చేయటమే కాకుండా దాదాపు సగం ఇళ్ళ నిర్మాణం కూడా జరుగుతోంది. 31 లక్షల మందికి ఇళ్ళు అంటే దాదాపు 1.28 కోట్ల మందికి లబ్ధి. ఇలా మొత్తంగా మహిళలకు ఈ 34 నెలల కాలంలో డీబీటీ అంటే నేరుగా బ్యాంకుల ద్వారా లేదా డబ్బు రూపంలో అందిన లబ్ధి రూ. 83,509 కోట్లకు పైనే. పరోక్ష లబ్ధి మరో రూ.34,841 కోట్లు. మొత్తం మహిళలకు మాత్రమే అందిన లబ్ధి రూ.1.18 లక్షల కోట్లకు పైనే. ఇవి కాక, వైయస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక, వైయస్సార్ స్వేచ్ఛ, ఇంగ్లీష్ మీడియం, పాఠశాలల్లో నాడు–నేడు పథకాలు బాలికలను పెద్ద చదువులు చదివించే క్రమంలో ఒక నిశ్శబ్ద విప్లవానికి అంటుకడుతున్నాయి.

> నువ్వు నడుస్తున్న దారి
> నీకు నచ్చకపోతే
> అందులోనే నడవటం
> ఎందుకు?
> వేరే మార్గాన్ని
> నిర్మించుకునే
> ప్రయత్నం చేయి!
> - డాలీ పార్టన్

**2. సామాజికంగా, రక్షణ పరంగా వారికి ఎదురవుతున్న సవాళ్లను తొలగించి సమానత్వం దిశగా బాటలు వేయటం– అంటే సోషల్ ఎంపవర్‌మెంట్ విత్ గవర్నమెంట్ ప్రొటెక్షన్.**

మహిళలు, చిన్నారుల రక్షణ, భద్రత కోసం జగన్‌గారి ప్రభుత్వం దిశ బిల్లుకు రూపకల్పన చేసి దాన్ని ఉభయ సభల్లో ఆమోదించింది. ఈ చట్టం లక్ష్యం ఒక్కటే. నేరం వేగం తగ్గాలంటే, శిక్షల వేగం పెరగాలన్నది ఆయన లక్ష్యం. కన్‌క్లూజివ్ ఎవిడెన్స్ అంటే పక్కా సాక్ష్యాధారాలు ఉన్న కేసులలో 7 రోజుల్లో దర్యాప్తు, 14 పనిదినాల్లో విచారణ, 21 రోజుల్లో జడ్జిమెంట్ ఇచ్చేలా ఈ బిల్లు తయారు చేశారు. సోషల్, డిజిటల్ మాధ్యమాల్లో వేధిస్తే మొదటి తప్పుకు 2 ఏళ్ల జైలుశిక్ష, రెండో తప్పుకు 4 ఏళ్ల జైలు శిక్ష విధించేలా బిల్లులో నిబంధనలు మార్చారు. చిన్నారులపై దారుణాలకు తెగబడితే జీవిత ఖైదు, ఉరిశిక్ష విధించేలా ఐపీసీ,

సీఆర్పీసీల్లో సవరణలు ప్రతిపాదించారు. కేంద్ర ఆమోదంతో ముడిపడినందువల్ల, అందు కోసం ప్రయత్నాలు చేస్తూనే... అందులో పొందుపరిచిన ఉద్దేశాల అమలు దిశగా అడుగులు వేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 18 దిశ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుతోపాటు, ప్రత్యేక కోర్టుల ఏర్పాటుకూ చర్యలు చేపట్టారు. ఇప్పటికే స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకాలు పూర్తయ్యాయి.

- ఇక నేరుగా బాలికలు, మహిళల రక్షణకు ఉపయోగపడేలా దిశ యాప్‌ను... దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఏపీలో తీసుకువచ్చారు. ఆపదలో ఉన్న బాలిక, లేదా స్త్రీకి వెంటనే రక్షణ లభించేలా ఈ యాప్ తీసుకువచ్చారు. దిశకు అర్థం... నేరం వేగం కంటే శిక్ష వేగం పెంచటం.
- ఇప్పటివరకు దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న బాలికలు, మహిళలు...దాదాపు 1 కోటీ 16 లక్షల మంది. దిశ యాప్ అంటే అర్థం తోడుగా ఉండే రక్షణ కవచం. ఈ యాప్ ద్వారా ఇప్పటివరకు 900 మంది ఆపదలో ఉన్న మహిళల్ని రక్షించటం జరిగింది. ఇది దేశంలోనే మహిళల రక్షణ విషయంలో ఒక విప్లవం.
- ఈ యాప్ ద్వారా కానివ్వండి, డయల్ 100, 112 ద్వారా వచ్చే కాల్స్‌కు రెస్పాన్స్‌గా కానివ్వండి... రక్షించండి అన్న వెంటనే జీపీఎస్, జీఐఎస్ ట్రాకింగ్ సిస్టమ్స్ ద్వారా వెంటనే బాధితులను చేరుకోవటం జరుగుతుంది. పట్టణాల్లో అయితే 5 నిమిషాల్లో, పల్లెల్లో అయితే 20 నిమిషాల్లోగా బాధితుల్ని చేరుకునే వ్యవస్థను దిశ యాప్ ద్వారా ఏర్పాటు చేసుకోవటం జరిగింది.
- ఇక్కడే మరి కొన్ని విషయాలు చెప్పాలి....
- కేవలం కాల్స్‌ను అటెండ్ చేయటంలో మాత్రమే కాకుండా... నేరానికి సంబంధించిన దర్యాప్తు, చార్జిషీట్ వంటి అంశాల్లో కూడా వేగం పెరిగింది. ఏపీలో ఒక కేసు దర్యాప్తునకు 2017లో సగటున 169 రోజులు సమయం పడితే... ఇప్పుడు 2021లో జగన్‌గారి ప్రభుత్వంలో... ఒక కేసు దర్యాప్తునకు పట్టే సగటు సమయం 61 రోజులకు తగ్గింది. ఇది కచ్చితంగా చాలా పెద్ద ఎచీవ్‌మెంట్.
- కేవలం 7 రోజుల్లోనే దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేసిన కేసులు మొత్తంగా 1132. దేశంలోనే మహిళలమీద



**మహిళల్ని హింసించడం ఆగాలంటే, హింసించిన వారికి శిక్షలు పడాలి.**

**- ముక్తార్ మాయి**

నేరాలకు సంబంధించి ఇంత వేగంగా చార్జిషీట్ దాఖలు చేయటం మరి ఏ ఇతర రాష్ట్రంలోనూ లేదు.

- మహిళల మీద నేరాలకు పాల్పడినవారిమీద, మహిళలమీద సైబర్ నేరాలకు పాల్పడిన వారిమీద హిస్టరీ షీట్లు, సైబర్ బుల్లీయింగ్ షీట్లు తెరవటం జరుగుతోంది. ఇలా ఇప్పటివరకు 2,134 హిస్టరీ షీట్లు; 1,531 సైబర్ బుల్లీయింగ్ షీట్లు ఇప్పటివరకు ఓపెన్ చేయటం జరిగింది.
- అంతే కాకుండ, సెక్సువల్ అఫెండర్స్‌కు సంబంధించిన క్రైమ్ డేటా ఆధారంగా 2 లక్షలకు పైగా అటువంటి వ్యక్తుల్ని జియోట్యాగింగ్ కూడా చేయటం జరిగింది.
- దిశ ఫోరెన్సిక్ ల్యాబ్స్ ఏర్పాటు కూడా దేశంలోనే అతి పెద్ద ముందడుగు. ఇందుకోసం ఏకంగా రూ.87 కోట్లు కేటాయించి, అన్ని జిల్లాల్లోనూ ఈ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని కూడా నియమిస్తున్నారు.
- అన్నింటికీ మించి, ప్రతి గ్రామ సచివాలయంలోనూ... అంటే ప్రతి 2000 మంది జనాభాకూ ఒక మహిళా పోలీస్‌ను నియమించటం జరిగింది.

> **విజయం సాధించటానికి నేను ఎప్పుడూ కలలు కనలేదు. దాని కోసం నేను అహర్నిశలూ కష్టపడ్డాను.**
> **- ఎస్టీ లాడర్**

### 3. రాజకీయ స్వాతంత్ర్యాన్ని వారి చేతుల్లో ఉంచటం– అంటే పొలిటికల్ ఎంపవర్‌మెంట్.

మహిళా పక్షపాత ప్రభుత్వంగా జగన్‌మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం రాజకీయ–నామినేటెడ్ పదవుల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించింది. అంతే కాకుండా, ఇక్కడ ఎలాంటి మహిళా ఉద్యమాలూ రాకపోయినా, వారు నోరు తెరిచి అడగకపోయినా జగన్‌గారి ప్రభుత్వం రాజకీయంగా కూడా అక్కచెల్లెమ్మలకు ఎంతగా అండగా నిలబడిందో క్లుప్తంగా వివరిస్తాను.

- ఇదే సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లో జగనన్నగారి ప్రభుత్వంలో ఏం జరుగుతోందో కూడా మిగతా ప్రపంచానికి తెలియాలి...
- శాసనమండలి తొలి మహిళా వైస్ చైర్మన్‌గా శ్రీమతి జకియా ఖానమ్;
- రాష్ట్ర తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి;

- రాష్ట్ర తొలి దళిత హోం మంత్రిగా శ్రీమతి మేకతోటి సుచరిత;
- రాష్ట్ర ప్రభుత్వ తొలి మహిళా చీఫ్ సెక్రెటరీగా... శ్రీమతి నీలం సాహ్నీ;
- రాష్ట్ర తొలి మహిళా ఎన్నికల అధికారిగా... శ్రీమతి నీలం సాహ్నీ... వీరంతా జగన్‌గారి మహిళాభ్యుదయ భావజాలానికి ప్రతినిధులు.
- నామినేటెడ్ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లలో చట్టం చేసి మహిళలకు 51 శాతం పదవులు ఇచ్చిన తొలి ప్రభుత్వం ఇప్పటి ఏపీ ప్రభుత్వం.
- మొత్తంగా 1154 డైరెక్టర్ పదవులు ఇస్తే, అందులో అక్కచెల్లెమ్మలకు 586. 202 వ్యవసాయమార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవుల్లో 101 మహిళలకే.

  అంటే మొత్తం 1356 రాజకీయ నియామక పదవుల్లో 688, అంటే 51 శాతం మహిళలకు.
- మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీ ఛైర్మన్లు, మేయర్లలో కూడా సగ భాగానికి పైగా అక్కచెల్లెమ్మలకే దక్కాయి. చట్ట ప్రకారం ఇవ్వాల్సినది కేవలం 42 అయితే, మన ప్రభుత్వం ఇచ్చినది 52. అంటే మొత్తం 60.47 శాతం.
- జిల్లా పరిషత్ ఛైర్మన్ల ఎన్నికల్లో... రాష్ట్ర చరిత్రలోనే ఒక విప్లవంగా... 13 జిల్లా పరిషత్ అధ్యక్షుల్లో 7 గురు మహిళలు. వైస్ ఛైర్ పర్సన్లలో 26కు 15 మంది మహిళలు ఉండేలా ఎన్నిక చేయించిన ఘనత అన్న జగన్‌గారిది.
- మహిళల రక్షణ కోసం దేశంలో ఏ ఇతర రాష్ట్రం కంటే అన్నింటికన్నా మిన్నగా ముందున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.
- గొప్పవాళ్ళ జీవిత చరిత్రలు మాత్రమే గొప్పవి కావు... ప్రతి అక్క, ప్రతి చెల్లెమ్మ జీవిత చరిత్ర గొప్పదే అన్నది జగనన్న అభిప్రాయం. మహిళల పట్ల ఇంత గొప్ప మనసుతో, ఆలోచనతో, దార్శనికతతో జరుగుతున్న పరిపాలన ఫలాలు రాగల దశాబ్దాల్లో ఇంటింటా కనిపిస్తాయి.



**ఒక మగవాణ్ణి చదివిస్తే అతడికి మాత్రమే చదువు వస్తుంది. అదే ఒక ఆడపిల్లను చదివిస్తే మొత్తం ఒక తరానికి చదువొస్తుంది.**

***- బ్రిగామ్ యంగ్***

# 18

# హెల్ప్ లైన్ నంబర్లు, ఉపయోగపడే వెబ్ లింక్‌లు

**ఈ నెంబర్లకు కాల్ చెయ్యండి.. ఖర్చు లేకుండా సేవలు పొందండి...... సెల్‌ఫోన్‌లో బ్యాలెన్స్ లేదనో.. సంబంధిత విభాగానికి ఫోన్‌చేస్తే డబ్బులు అయిపోతాయామోనని భయపడాల్సిన పనిలేదు..**

- **155361:** ప్రభుత్వ కార్యాలయాలకు మీరు వెళ్ళినపుడు అక్కడ మిమ్మల్ని ఇబ్బందులు పెడుతున్నారా?

- **100:** ఎక్కడైనా ఏదైనా కొట్లాట జరుగుతున్నదా.. శాంతిభద్రతలను కాపాడాలి అంటే.. ఇలా పలు నెంబర్లు అందుబాటులో ఉన్నాయి. వాటిని సద్వినియోగపరచుకుంటే ఎంతో ఉపయోగం.

- **101:** ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే సంబందిత స్థలం, వంటి వివరాలతో ఫోన్ చేయాల్సిన నెంబరు.

- **104:** గ్రామీణ ప్రాంతాలలో వైద్యసేవలను అందించేందుకు మొబైల్ వైద్య సర్వీసులను పిలిచేందుకు.

- **108:** ఎక్కడైనా ఎవరైనా ఆకస్మికంగా ఆరోగ్య పరంగా ఇబ్బంది పడుతుంటే వారిని అత్యవసరంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించాంటే వైద్యసేవలకోసం.

- **1090:** శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులు సరిగా పని చేయడంలేదా, దరఖాస్తులు ఇచ్చినా తీసుకోవడం లేదా అయితే పోలీసులపై ఫిర్యాదు చేయాలంటే ఎవరికి చేయాలో తెలియదా, అయితే ఫిర్యాదు కోసం.

- **1091:** మీకు ఎక్కడైనా ఈవ్ టీజింగ్ దృశ్యాలు కనిపించాయా? వరకట్నం కారణంగా ఇబ్బందులు పడుతున్నారా? ఇటువంటి వాటితో పాటు అత్తమామల హింసలను, అకతాయిల అగడాలను గురించి సమాచారం కోసం.

- **1098:** 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలపై వేధింపులు జరుగుతున్నాయా? ఎక్కడైనా తప్పి పోయారా వంటి వాటిపై సమాచారం ఇచ్చేందుకు.

- **1100:** మీ సేవా కేంద్రాలు సరిగా పనిచేయడం లేదా? దరఖాస్తు చేసుకున్న ధృవ పత్రాలను నిర్ణీత సమయంలోగా ఇవ్వడం వంటి తదితర అంశాలపై ఫిర్యాదు కోసం.

- **1500:** బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ ఫోన్లకు సంబంధించిన సమాచారం కోసం.

- **133355:** విద్యుత్ సమస్యలకు సంబంధించి సమాచారం కోసం

- **155321:** ఉపాధి హామీ పథకంలో కూలీలకు అన్యాయం జరుగుతోందా? కూలీ డబ్బులు ఇవ్వడం లేదా అయితే..

- **155361:** ప్రభుత్వ కార్యాలయాలకు మీరు వెళ్ళినపుడు అక్కడ మిమ్మల్ని ఇబ్బందులు పెడుతున్నారా?



**నేను గొంతెత్తి మాట్లాడటానికి**
**నా జీవితంలో**
**చాలా కాలమే పట్టింది.**
**కానీ ఇప్పుడు**
**నేను మాట్లాడగలను.**
**కాబట్టి ఇక మౌనంగా ఉండే**
**ప్రసక్తే లేదు!**

***- మేడలీన్ ఆల్‌బ్రైట్!***